ఖమ్మం - భద్రాద్రి కొత్తగూడెం
వార్త
శనివారం 09, మార్చి 2024 16 పేజీలు



# హరహర మహాదేవ.. శంభో శంకర



- జిల్లా అంతటా మహా శివరాత్రి సందడి
- త్రినేత్రుడికి పాలాభిషేకాలు...
- వైభవంగా కల్యాణం
- భక్తులతో పోటెత్తిన శివాలయాలు
- అభిషేకాలు, లింగపూజ, ఉపవాసలు, జాగరణ
- గుంటుమల్లేశ్వరస్వామి ఆలయంలో అభిషేకాలు
- ప్రత్యేక పూజలు చేసిన డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి తుమ్మల

## శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు

ఖమ్మం కల్చరల్/కొత్తగూడెం, మార్చి8 ప్రభాతవార్త : శైవక్షేత్రంలో హరహర మహాదేవ.. శంభో శంకర.. ఓం నమ: శివాయ అనే నామస్మరణం మారుమోగింది. ఓం నమ: శివాయ అంటూ అఖిలాండ బ్రహ్మండ నాయకుడు శంకరుడిని భక్తిప్రపత్తులతో పూజించారు. ఓం నమో శివా రుద్రాయ.. ఓం నమో స్థితి కంఠాయ.. ఓం నమో హరరాగభరణాయ.. ప్రణవాయా.. డమడమ ఢమరుకనందాయా.. అనే పిలుపుతో భక్తకోటి పులకించింది. శివనామస్మరణం సకాల పాపాలకు హరణం అని భక్తులు నమ్మకం ఉండడంతో ఎటు చూసినా శివనామ స్మరణమే వినిపించింది. మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా ఉమ్మడి ఖమ్మం జిల్లాలో శివరాత్రి వేడుకలు కన్నుల పండువగా, వైభవంగా భక్తి శ్రద్ధలతో కొనసాగాయి. అర్ధరాత్రి నుంచే శివాలయానికి భక్తులు చేరుకోవడంతో తెల్లవారు జాము నుండే శివలింగాలను దర్శించుకొని భక్తులు అభిషేకాలు చేస్తూ మహా శివరాత్రి సందర్భంగా జిల్లాలోని శైవ పుణ్యక్షేత్రాలన్నీ కిటకిటలాడాయి.

2వ పేజీలో...

# సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

- ఎక్కడా ఎలాంటి లోపాలకు తావు లేకుండా చూడాలి
- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రియాంక అల

16 లో..

# డామిట్.. కథ అడ్డం తిరిగింది





-అనుకున్నదొక్కటి ... అయిందొక్కటి
-డా.తెల్లం వైఖరితో బీఆర్ఎస్ అధిష్టానం బేజార్
-గెలిచిన ఆనందం పార్టీలో కరువు
-ఇంచార్జ్ పదవి రేసులో ఆ ఇద్దరు



ప్రభాతవార్త, భద్రాచలం : అనుకున్నదొక్కటి ... అయ్యిందొక్కటి ...! కొండనాలుకకు మందు వేస్తే ఉన్న నాలుకనే ఊడిందన్న చందంగా ఉంది ప్రస్తుత బీఆర్ఎస్ పరిస్థితి ...! ఉభయ ఖమ్మం జిల్లాలో ఈ సారి భద్రాచలం ఒకే ఒక్క సీటు బీఆర్ఎస్ పరమైంది. అసలు ఈ టిక్కెట్ గెలుస్తుందని ఆ పార్టీ అధిష్టానమే ఊహించలేదట...! చావు తప్పి కన్నులొట్టబోయిన చందంగా ఉన్న బీఆర్ఎస్‌కు తాజాగా భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు వైఖరితో మింగుడు పడని విధంగా మారింది...! పార్టీ గెలిచిన ఆనందమే లేకుండా పోయింది ...! తెల్లం దాదాపు కాంగ్రెస్‌లోకి వెళ్ళడం ఖాయమన్న సంకేతాలు వెలువడిన నేపథ్యంలో భద్రాచలంలో ఆ పార్టీ దిద్దుబాటు చర్యలకు ఉపక్రమించినట్లు తెలుస్తోంది ...! తెల్లం స్థానంలో మరో నేత కోసం బీఆర్ఎస్ వెతుకులాట ఆరంభించింది ...! ఇందుకు సంబంధించి ప్రభాతవార్త అందిస్తున్న ప్రత్యేక కథనం ..

2వ పేజీలో...

# భద్రాద్రి ప్రజా దీవెనకు వేదికగా మణుగూరు



- ఈ నెల 11న మణుగూరుకు సీఎం రేవంత్‌రెడ్డి
- ముఖ్యమంత్రి బహిరంగ సభకు భారీ ఏర్పాట్లు
- తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా రేవంత్‌రెడ్డి భద్రాద్రి జిల్లా తొలి పర్యటన
- సభా స్థలి ఏర్పాట్లను పర్యవేక్షించిన ఎమ్మెల్యే పాయం

మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 8 :
తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి హోదాలో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో రేవంత్‌రెడ్డి ఈ నెల 11న ఖరారు కావడంతో పర్యటనలో భాగంగా జిల్లా స్థాయి బహిరంగ సభ వేదిక నిన్న మొన్నటి వరకు

వివరాలు 2 లో..

# హరహర మహాదేవ.. శంభో శంకర..

(మొదటి పేజీ తరువాయి..)

జిల్లాలోని కూసుమంచి గణపేశ్వరాలయం, ఖమ్మం రూరల్ మండలం తీర్థాల , కారేపల్లి మండలం కోటిలింగాల, పెనుబల్లి మండలం నీలాద్రీశ్వరాలయం, మధిర లోని మృత్యుంజ స్వామి, తల్లాడ మండలం రామలింగేశ్వర దేవాలయం, సత్తుపల్లి కాకర్లపల్లి శివాలయం, బేతుపల్లి శివాలయం, నగరంలోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయం, బ్రాహ్మణ బజార్‌లోని శివాలయాలు అందంగా ముస్తాబు చేశారు. మూడు రోజుల పాటు జరుగనున్న జాతరకు భక్తులు వివిధ ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున తరలిరానున్నారు. నగరంలోని గుంటు మల్లేశ్వరస్వామి ఆలయం, సుగ్గలవారి తోట అన్నపూర్ణ సమేత కాశీవిశ్వేశ్వరస్వామి దేవాలయం, బ్రాహ్మణ బజార్‌లోని రామలింగేశ్వరస్వామి, రజక వీధిలోని అరుణాచలేశ్వరాలయం, నిజాంపేట శివాలయం, పిఎస్ఆర్ రోడ్ శివాలయం, ధ్వంస్లపురం శివాలయాలలో భక్తులతో పోటెత్తింది. భ్రమరాంబ రామలింగేశ్వరస్వామి ఆలయంలో పట్టణానికి చెందిన భక్తులు పెద్ద సంఖ్యలో స్వామిని దర్శించుకొని ఉపవాస దీక్షలను చేపట్టారు. శివాలయాలల్లో భజనలు, కీర్తనలతో భక్తులు మహా శివరాత్రి జాగరణ చేసేందుకు అన్ని ఏర్పాట్లు చేశారు. మహా శివరాత్రి పురస్కరించుకొని ఆలయాల్లో బ్రహ్మోత్సవాలు అంబరాన్నంటేలా జరిగాయి. మహా శివరాత్రి సందర్భంగా గుంటు మల్లేశ్వరస్వామి, భ్రమరాంబ రామలింగేశ్వరస్వామి ఆలయాల్లో శుక్రవారం ఉదయం 2:30గంటల నుంచి భక్తులచే అభిషేకాలు, నిత్య పూజా హోమాలు, రుద్ర హోమాలు, సాయంత్రం నిత్యపూజా హోమాలు, బలిహరణలు, రాత్రి మహాన్యాసం, లింగోద్భవ కాలంలో ఏకాదశ రుద్రాభిషేకాలు నిర్వహించారు. బారులు తీరిన భక్తులు శివుణ్ణి దర్శించుకొని పూజలు జరిపారు. ఈ కార్యక్రమంలో గుంటుమల్లేశ్వరస్వామి దేవస్థానం ధర్మకర్త మండలి, ఛైర్మన్ ఆకుల సతీస్, సభ్యులు ఆత్మకూరి వెంకటరామారావు, గన్న వరపు శ్రీనివాసరావు, అర్చకులు దాములూరి వీరభద్రరావు, దాములూరి కృష్ణశర్మ , చుండూరి రామకోటేశ్వర్‌రరావు, భక్త బృందం అధ్యక్షులు కొత్తా వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

### శివనామస్మరణతో మార్మోగిన శైవక్షేత్రాలు

ఓం... నమఃశివాయ... శంభో హరహర శంకర... అంటూ శివభక్తులు శైవక్షేత్రాల వద్ద శివనామస్మరణ చేశారు. రాత్రి నుంచే శివాలయాలకు విద్యుత్ కాంతులతో అలంకరించబడ్డాయి. తెల్లవారు జాము నుంచే భక్తులు శివాలయాలకు చేరుకొని దేవుని దర్శనం చేసుకున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో శివాలయాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. జిల్లా కేంద్రంలోని గొల్లగూడెం, ప్రగతినగర్, పాతకొత్తగూడెం, గణేష్ టెంపుల్, చుంచుపల్లి, లక్ష్మీదేవిపల్లి, సుజాతనగర్, పాల్వంచ మండలాల్లో భక్తులు ఆలయాల వద్ద పోటెత్తారు. ఉదయం నుంచి మద్యాహ్నం వరకు శివుడికి అభిషేకాలు చేశారు. సుజాతనగర్ పాత శివాలయం వద్ద భక్తులు పెద్ద సంఖ్యలో హాజరయ్యారు. జిల్లాలో ఇల్లెందు, మణుగూరు, భద్రాచలం, అశ్వారావుపేట నియోజకవర్గాల్లోని శైవక్షేత్రాలు భక్తులతో నిండిపోయాయి. శివుడికి ఇష్టమైన జాగరణ రోజు కాబట్టి మహిళా భక్తులు జాగరణ చేస్తున్నారు. ఉదయం ఇంటి పూజ గదిలోనే జాగరణ దీపాన్ని వెలిగించి జాదరణ దీక్ష పాటించారు. పాత ఆలయాలకు భక్తులు తాకిడి ఎక్కువగా ఉన్నందున అక్కడక్కడ పోలీసు బందోబస్తు కూడా ఏర్పాటు చేశారు. ప్రజాప్రతినిధులు, ఉద్యోగులు, స్థానికులు శివుడికి అభిషేకాలు చేశారు. అన్నపురెడ్డిపల్లి మండలంలో ఉన్న శివాలయాలో భకునతలు పెద్ద సంఖ్యలో శివుని దర్శనం చేసుకున్నారు. బూర్గంపాడు మండలం మోతె గ్రామంలో ఉన్న శివాలయానికి కూడా భక్తులు పోటెత్తారు. చర్ల మండలం తేగడ శివాలయం వద్ద భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు.

మహాశివరాత్రి వేడుకలను జిల్లా వ్యాప్తంగా శుక్రవారం భక్తిశ్రద్ధలతో నిర్వహించారు. పరమశివుని దర్శించుకొని ఆనంద పరవశులయ్యారు. తెల్లవారు జామున నుంచే శివాలయాలు భక్తులతో పోటెత్తాయి. అభిషేకాలు, కుంకుమార్చనలు, దీపారాధనలు జరిపారు. ఆలయ అర్చకులు, వేద పండితులు సమక్షంలో పవిత్ర పూజలు నిర్వహించారు. ఉపవాసాలు, జాగరణలు చేసి భక్తిని చాటుకున్నారు. తెల్లవారు జామునే ఆలయాలకు చేరుకోవడంతో ఆలయాలన్నీ శివనామస్మరణతో మారుమోగాయి. ఆలయాల్లో స్వామివారికి మహన్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, ఏకవార రుద్రాభిషేకాలు చేశారు.

# డామిట్ కథ అడ్డం తిరిగింది

(మొదటి పేజీ తరువాయి..)

### -అనుకున్నదొక్కటి ... అయిందొక్కటి

తెలంగాణ రాష్ట్రం ఏర్పడ్డాక భద్రాచలం అసెంబ్లీ నియోజకవర్గంలో రెండు సార్లు ప్రయత్నించినప్పటికి బీఆర్ఎస్ బోల్తా పడింది. కానీ మూడవ సారి మాత్రం బీఆర్ఎస్ పార్టీ అభ్యర్థి డా.తెల్లం వెంకట్రావు విజయం సాధించారు. ఆఖరి వరకు కాంగ్రెస్ అభ్యర్థి పొదెం వీరయ్య గెలుస్తారని ఊహాగానాలు వ్యక్తం అయినప్పటికి అనూహ్య రీతిలో తెల్లంనే విజయం వరించింది. ఎన్నికల సమయంలో బీఆర్ఎస్ పార్టీని వీడి తన రాజకీయ గురువు పొంగులేటితో కలిసి తెల్లం తొలుత కాంగ్రెస్‌కు వచ్చారు. ఆఖరి క్షణంలో తెల్లం కాంగ్రెస్‌ను వీడి బీఆర్ఎస్ తరుపున బరిలో నిలిచారు. ఆ సమయంలో భద్రాచలం అసెంబ్లీ టిక్కెట్‌ను తెల్లంకు కేటాయించడానికి అనేక అంశాలు వెలుగు చూసాయి. పొంగులేటి అనుచరులను పార్టీలోకి తీసుకొస్తున్నామన్న సంకేతాలు బయటకు పంపించాలనే ప్రధాన ఉద్దేశ్యంతోనే తెల్లంను బీఆర్ఎస్ తరుపున బరిలో నిలిపారు. అక్కడ వరకు బాగానే ఉంది. ఎట్టకేలకు బీఆర్ఎస్ తొలిసారిగా భద్రాచలంలో పాగా మోపింది. వెంకట్రావు విజయం సాధించారు. వాస్తవానికి ఆ పార్టీ అధిష్టానమే ఇక్కడ బీఆర్ఎస్ గెలవడం కష్టమన్న అభిప్రాయానికి వచ్చినట్లు ప్రచారంలో ఉంది. ఇక్కడ వరకు బాగానే ఉన్నా ఇటీవల కాలంలో భద్రాచలం నియోజకవర్గంలో జరుగుతున్న పరిణామాలు బీఆర్ఎస్ అధిష్టానానికి తలబొప్పిగా మారింది. ఇటీవల కేసిఆర్ నిర్వహించిన పార్లమెంటరీ స్థాయి సమావేశానికి తెల్లం డుమ్మా కొట్టడం, మేడిగడ్డ టూర్‌కు కూడా హాజరుకాకపోవడం, నాటకీయ పరిణామంలో తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి సమక్షంలో పొంగులేటితో పాటు ప్రత్యక్షం కావడం బీఆర్ఎస్‌ను ఆలోచనలో పడేసింది. ఇక తెల్లం కాంగ్రెస్ గూటికి చేరడం లాంఛనమే అని బీఆర్ఎస్ భావిస్తున్నట్లు తెలుస్తుంది. ఉభయ ఖమ్మం జిల్లాలో ఒకే ఒక్క సీటు బీఆర్ఎస్ భద్రాచలంలో గెలవడం ఆ ఎమ్మెల్యే సైతం కాంగ్రెస్‌లోకి వెళుతున్నారన్న ప్రచారంతో బీఆర్ఎస్ బేజారవుతోంది. తెల్లంను ఎంతగానో నమ్మి ఎమ్మెల్యే టిక్కెట్ ఇస్తే జరుగుతున్న పరిణామాలతో బీఆర్ఎస్ కంగు తిని దిద్దుబాటు చర్యలకు ఉపక్రమిస్తున్నట్లు తెలుస్తోంది.

### -ఇంచార్జ్ పదవి రేసులో ఆ ఇద్దరు

డా.తెల్లం బీఆర్ఎస్‌ను వీడడం దాదాపు ఖాయం కావడంతో ఇక భద్రాచలం అసెంబ్లీలో పార్టీని ముందుకు తీసుకు వెళ్ళే చక్కని మేత కోసం ఆ పార్టీ అధిష్టానం సమాలోచనలు చేస్తున్నట్లు వినికిడి. ఇటీవల హైద్రాబాద్‌లో జరిగిన పార్టీ సమావేశంలో అనూహ్యంగా భద్రాచలం నియోజకవర్గ టీఆర్ఎస్ మాజీ ఇంచార్జ మానె రామకృష్ణ ప్రత్యక్షం కావడం అందరిని ఆశ్చర్యపరిచింది. ఆ సమావేశానికి రావాలంటూ సాక్షాత్తు టీఆర్ఎస్ అధిష్టానం హరీష్‌రావు మానెకు ఫోన్ చేసి పిలిపించినట్లు సమాచారం. మానె రామకృష్ణ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావం అనంతరం జరిగిన తొలి ఎన్నికల్లో టీఆర్ఎస్ తరుపున భద్రాచలం అసెంబ్లీ నియోకజవర్గంలో పోటీ చేసి ఓడిపోయారు. బీఆర్ఎస్ నియోజకవర్గ ఇంచార్జ్‌గా పనిచేసిన అనుభవం ఉంది. వీఆర్వో ఉద్యోగానికి రాజీనామా చేసి మానె టీఆర్ఎస్ పార్టీలోకి వచ్చారు. అనంతరం జరిగిన పరిణామాలతో మానె ఒంటరిగానే మిగిలిపోవాల్సి వచ్చింది. గత ఎన్నికల్లో కూడా బీఆర్ఎస్ తరుపున మానె టిక్కెట్‌ను ఆశించారు. ఇదిలా ఉండగా ఎన్నికల సమయంలో సీపీఐ పార్టీ నుంచి కాంగ్రెస్‌లోకి వచ్చిన ప్రముఖ కమ్యూనిస్టు నేత పేరు కూడా బీఆర్ఎస్ అధిష్టానం పరిశీలనలో ఉన్నట్లు వినికిడి. మాజీ మంత్రి అండదండలు ఆ నేతకు ఉన్నట్లు ప్రచారంలో ఉంది. వీరి ఇరువురితో పాటు వాజేడు మండలానికి చెందిన బీఆర్ఎస్ నేత కూడా ఈ పదవిని ఆశిస్తున్నట్లు తెలుస్తోంది. డా.తెల్లం బీఆర్ఎస్ పార్టీని వీడితే ఆయనతో పాటు చాలా మంది ఆ పార్టీకి చెందిన నేతలు కాంగ్రెస్‌లోకి వెళ్ళనున్నట్లు జోరు ప్రచారం సాగుతోంది. ఏజెన్సీలో బీఆర్ఎస్ పూర్తిగా కనుమరుగయ్యే అవకాశం ఉందని పెద్ద ఎత్తున చర్చలు జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో పార్టీని బతికించడానికి సమర్ధుల కోసం ఆ పార్టీ అధిష్టానం విస్తృతంగా సమాలోచనలు చేస్తున్నట్లు తెలుస్తోంది. మరో రెండు, మూడు రోజుల్లో ఇందుకు సంబంధించిన నిర్ణయాలు వెలువడే అవకాశాలు ఉన్నాయని సమాచారం.

# భద్రాద్రి ప్రజా దీవెనకు వేదికగా మణుగూరు

(మొదటి పేజీ తరువాయి..)

బూర్గంపాడులో నిర్వహిస్తారని భావించినప్పటికీ శుక్రవారం సభా వేదిక మార్చుతూ ముఖ్యమంత్రి క్యాంపు కార్యాలయం నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తన తొలి పర్యటన భద్రాద్రి రాముడి దర్శనంతో ప్రారంభించి పినపాక నియోజకవర్గం మణుగూరు వేదికగా ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలో పాల్గొననున్నారు. ముఖ్యమంత్రి బహిరంగ సభకు పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు జిల్లా అధికారులు, స్థానిక యంత్రాంగం భారీ ఏర్పాట్లకు సిద్దమైంది. బహిరంగ సభ నిర్వహించేందుకు వేదికగా స్థానిక ఐటీఐ ప్రాంగణాన్ని ముస్తాబు చేసేందుకు అధికారులు సమాయత్తమయ్యారు. ఈ ఏర్పాట్లను శుక్రవారం ఉదయం పాయం వెంకటేశ్వర్లు దగ్గరు ఉండి పర్యవేక్షించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన 6 గ్యారంటీల అమలులో భాగంగా ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని భద్రాద్రి జిల్లా పర్యటనలో ప్రారంభించనుండటంతో ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పర్యటన అత్యంత ప్రాధాన్యత సంతరించుకుంది. బహిరంగ సభ విజయవంతం కోసం కాంగ్రెస్ శ్రేణులు జన సమీకరణ దిశగా అడుగులు వేస్తున్నారు. సభా స్థలి ఏర్పాటుతోపాటు ముఖ్యమంత్రి, మంత్రుల కోసం రెండు హెలిఫ్యాడ్‌లు, విఐపీ పార్కింగ్ తదితర అంశాలపై అధికారులు కసరత్తు చేస్తున్నారు. ఈ బహిరంగ సభకు సుమారు 50 వేల మంది హాజరయ్యే అవకాశం ఉన్నందున ఆ మేరకు సభకు హాజరయ్యే ప్రజలకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా మౌళిక వసతులతోపాటు మంచినీటి సరఫరా తదితర అంశాలపై అధికారులు ఇప్పటికే సమాలోచన చేశారు. ఈ ఏర్పాట్లన్నింటిపై నిరంతరం ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అధికారులతో సమీక్ష నిర్వహిస్తూ ఏర్పాట్లుపై ప్రత్యేక శ్రద్ధ కనబరుస్తున్నారు. ముఖ్యమంత్రితోపాటు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, ఉమ్మడి ఖమ్మం జిల్లా మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావుతోపాటు జిల్లా ఇంచార్జి మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తదితర మంత్రులు ఉన్నత శ్రేణి అధికారులు హాజరుకానున్నారు. సభా స్థలి ఏర్పాట్ల పర్యవేక్షణలో మణుగూరు డిఎస్పీ వి.రవీందర్‌రెడ్డి, ఆర్అండ్‌బీ ఈఈలు వెంకటవేణు, వెంకటేశ్వర్లు, డీఈ హరిలాల్, నాగేశ్వరరావు, ట్రాన్స్‌కో ఏడీఈ జీవన్‌కుమార్, డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు సామా శ్రీనివాసరెడ్డి, కరివేద వెంకటేశ్వరరావు, పుచ్చకాయల శంకర్, దొబ్బల వెంకటప్పయ్య, జీవీ, తరుణ్‌రెడ్డి, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సుబ్బారెడ్డి, తిరుమలేష్, బల్లెం సురేష్, కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రంలోనే చరిత్ర సృష్టించిన కబడ్డి పోటీలు

## నేరడలో రెండు రాష్ట్రాల స్థాయి కబడ్డి పోటీలు ప్రారంభం

## శివాలయంలో భట్టీ దంపతుల ప్రత్యేక పూజలు



**చింతకాని, మార్చి 08, ప్రభాతవార్త**

మండల పరిధిలోని నేరడ గ్రామంలో రెండు రాష్ట్రస్థాయి కబడ్డి పోటీలు శుక్రవారం డిప్యూటీ సిఎం మల్లు భట్టి ప్రారంభించారు. మహాశివరాత్రి సందర్భంగా రాష్ట్ర డిప్యూటీ సిఎం మల్లు భట్టి విక్రమార్క దంపతుల కుటుంబ సమేతంగా నేరేడ శివాలయంలో పూజలు నిర్వహించారు. అనంతరం నేతాజీ యువజన సంఘం ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన క్రీడా పోటీలు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో భట్టి విక్రమార్క మాట్లాడుతూ గత 42 సంవత్సరాలుగా మహాశివరాత్రి పురస్కరించుకుని ఈ క్రీడలు ప్రారంభించడం చాలా గొప్ప విషయంగా భావిస్తున్నామన్నారు. ఇలాంటి క్రీడలను ప్రోత్సహించే నేతాజీ యువజన సంఘానికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అంతేకాకుండా చాలా ఖర్చుతో కూడుకున్న ఈ క్రీడలు 42 సంవత్సరాలు పూర్తి చేసుకుని 43వ సంవత్సరంలోకి అడుగు పెట్టడం గర్వించ దగిన విషయమన్నారు. శివరాత్రి అంటే వచ్చిన భక్తులు పూజా కార్యక్రమాలు నిర్వహించుకుని తీర్ధ ప్రసాదాలు ముగించుకుని వెళ్లిపోవడమే కాకుండా మూడు రోజుల జాతర జరిగేలా ఈ కబడ్డి పోటీలు నిర్వహించి ప్రజలల్లో ఒక నూతన ఉత్సాహం కలిగించడం సంతోషకరమన్నారు. ఈ గ్రామం పేరు రాష్ట్రస్థాయిల ఉంచడం అంటే ఇక్కడ ఉండే వ్యక్తులు వలన సహకరించే కమిటీల వలన దీనిని విజయవంతం చేస్తున్నారనేది అర్ధమవుతుందన్నారు. ఇలాంటి కార్యక్రమాలు చేయాలంటే గ్రామ ప్రజలంతా నేతాజి యువజన సంఘం వారికి సహకరించి ఐక్యమత్యంగా ఉండాలని కోరారు. ఇలాంటి జాతరలు మరెన్నో జరుపుకోవాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా సిపి సునీల్ దత్, నేతాజి యువజన సంఘం వ్యవస్థాపకులు శ్రీరాములు, సంఘం అధ్యక్షులు నేతాజి, మాజీ ఉపసర్పంచ్ దూసరి గోపాలరావు, కాంగ్రెస్ పార్టీ జిల్లా అధ్యక్షులు దుర్గా ప్రసాద్, ఖమ్మం ఏఎంసి మాజీ వైస్ చైర్మన్ మదుపల్లి భాస్కర్‌గౌడ్, నాయకులు కొప్పుల గోవిందరావు, ఇనుకుల్లా ఈశ్వర్ రెడ్డి, వంకాయలపాటి మాధవరావు, ఆలస్యం నర్సయ్య, మంకెన నాగేశ్వరరావు పాల్గొన్నారు.

# ముస్లింలకు రంజాన్ కిట్స్‌పంపిణీ

**ఖమ్మం కల్చరల్, మార్చి8, ప్రభాతవార్త:-**

ఖమ్మం ఎన్ఎస్పీ కాలనీలో గల మక్కా మసీద్‌లో మర్కజుల్ దావత్ ఇర్షాద్ ప్లేశ్ గ్రోవ్ డాట్ లండన్, ఆవామె వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ సౌజన్యంతో సుమారు నాలుగు వేల రూపాయల ఖరీదు చేసి రంజాన్ కిట్స్‌ను శుక్రవారం పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా హాజరైన డాక్టర్ రాజశేఖర్ గౌడ్ మాట్లాడుతూ తన జీవితంలో తొలిసారిగా ఇటువంటి కార్యక్రమంలో పాల్గొనడం తనకెంతో ఆనందాన్ని కలిగించిందన్నారు. ఈ కార్యక్రమ నిర్వహకులు హాఫీజ్ జవ్వాద్ అహ్మద్ తనను ఈ కార్యక్రమానికి ఆహ్వానించటం తన అదృష్టంగా భావిస్తున్నానన్నారు. వచ్చే రంజాన్ సమయానికి తాను స్వయంగా తన ఖర్చులతో రంజాన్ కిట్స్ ను పంపిణీ చేస్తానని పేర్కొన్నారు. ఓవైపు మహిళా దినోత్సవం ఇంకోవైపు మహాశివరా త్రితో పాటు శుక్రవారం రోజున ఈ కార్యక్రమంలో పాల్గొనడం పూర్వజన్మ సుకృతంగా ఉందన్నారు. అవామే హింద్ వెల్ఫేర్ అండ్ చారిటబుల్ ఫౌండేషన్ బాద్యులు హాఫీజ్ జవ్వాద్ మాట్లాడుతూ ప్రతి సంవత్సరం ఇదే విధంగా పేదలకు కూడా రంజాన్ ఆచరించేటట్లు అందజేస్తున్నామని తెలిపారు. ఈ కార్యక్రమంలో మసీద్ కమిటి అధ్యక్షుడు అలీఖాన్, మక్కా మజ్జిద్ ఇమామే ఖతిబ్ హాఫీజ్ సలీం, డాక్టర్ వంశీ, సీనియర్ పాత్రికేయులు మహమ్మద్ షఫీ, టియుడబ్ల్యూజె టిజెఎఫ్ ఎల క్ట్రానిక్ మీడియా ఖమ్మం జిల్లా అసిస్టెంట్ జనరల్ సెక్రటరీ జానీపాషా, కృష్ణ, వాసు, కె.నరసింహారావు, ఎమ్.శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# సోమేశ్వరస్వామి ఆలయాన్ని దర్శించిన ట్రైనీ ఐపీఎస్

కొత్తగూడెం, మార్చి 8 - (ప్రభాతవార్త):



సుజాతనగర్ మండలంలోని శ్రీ సోమలింగేశ్వర స్వామి దేవాలయాన్ని శివరాత్రి సందర్భంగా శుక్రవారం రాత్రి ట్రైనీ ఐపీఎస్ విక్రం కుమార్ సింగ్ సందర్శించి పూజలు చేశారు. కొత్తగూడెం డీఎస్పీ అబ్దుల్ రెహమాన్‌తో కలిసి ఆలయ పరిసరాలను పరిశీలించి బందోబస్తును పర్యవేక్షించారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనంగా స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో చుంచుపల్లి సీఐ రాయల వెంకటేశ్వర్లు, చుంచుపల్లి ఎస్సై ప్రవీణ్‌కుమార్, లక్ష్మీదేవిపల్లి ఎస్సై రమణారెడ్డి, సుజాతనగర్ ఎస్సై జుబేదా పాల్గొన్నారు.

## ఆత్మలింగేశ్వరస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు





పాల్వంచ, మార్చి 8 - (ప్రభాతవార్త):

పాత పాల్వంచలోని చింతలచెరువు కట్టపై ఉన్న ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని పూజలు చేశారు. కాకతీయుల





కాలం నాటి పురాతన ప్రసిద్ధిగాంచిన శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయంలోని శివలింగంపై ఉదయం 6 గంటలకు నేరుగా సూర్యకిరణాలు పడతాయి. ఇంతటి విశిష్టత కలిగిన దేవాలయానికి భక్తులు భారీ సంఖ్యలో తరలివచ్చి స్వామివారిని దర్శించుకున్నారు. రాత్రి స్వామివారి కళ్యాణాన్ని జరిపించారు.

# సృష్టికి ప్రతి రూపం మహిళ

## మహిళా దినోత్సవ వేడుకల్లో ఎమ్మెల్యే డా. రాఘమయి



సత్తుపల్లి, మార్చి 8, (ప్రభాతవార్త):

ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకల సందర్భంగా నియోజకవర్గ కేంద్రమైన సత్తుపల్లిలో మహిళా శ్రీ శక్తిభవనం, మున్సిపల్ కార్యాలయం, ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాల తదితర ప్రాంతాల్లో శుక్రవారం ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు జరిగాయి. ఈ మహిళా దినోత్సవ వేడుకలు ప్రభుత్వ జూనియర్ బాలికల కళాశాలలో ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మి మరియు అధ్యాపకులు రజియా సుల్తాన, కల్పన, కృష్ణవేణిల ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించగా, విద్యార్థిణులు ఆట పాటలతో అత్యంత ఘనంగా జరుపుకున్నారు. ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్ పాల్గొని మహిళలు వంటింటికే పరిమితం కాకుండా అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా జీవించాలని ఆమె సూచించారు. మహిళ సమాజానికి సృష్టి కర్త అని, మహిళలు లేనిదే సమాజం లేదని, అలాంటి మహిళలను సమాజంలో గౌరవించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందని ఆమె ఈ సందర్భంగా సూచించారు. ఒక మహిళతా తాను ఈ స్థాయికి వచ్చానంటే మా అమ్మా, మా అత్తయ్యల సహకారంతో పాటు నా భర్త డా. దయానంద్ ఆశీస్సులతో ఈ ఉన్నతమైన టువంటి ఎమ్మెల్యే పదవి పొందానని ఒక మహిళగా ఎంతో గర్వపడుతున్నానన్నారు. మీరు పట్టుదల, కృషి ఉంటే సాధించలేనిదంటూ ఏమీ లేదని అన్నారు. అనంతరం స్త్రీ శక్తి భవన్‌లో డ్వాక్రా గ్రూప్ ఈవో రత్న కుమారి మరియు గ్రామీ దీపికలు, ప్రభుత్వ బాలికల కళాశాలల్లో ప్రిన్సిపల్ భాగ్యలక్ష్మీ, అధ్యాపకులు, మున్సిపల్ కార్యాలయంలో వైస్ చైర్మన్ తోట సుజాలారాణి, కౌన్సిలర్లు మందపాటి పద్మజ్యోతి, మల్లూరి పద్మావతి, సీఆర్పీ సుజాత, మున్సిపల్ సిబ్బంది స్వప్న ఎమ్మెల్యే డా. రాఘమయిని సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఐకెపి సిబ్బంది, మున్సిపల్ సిబ్బంది, ప్రభుత్వ కళాశాలల అధ్యాపకులు పాల్గొన్నారు.

# అర్ధరాత్రి అక్రమ ఇసుక తోలకాలపై పోలీసులు దృష్టి

## - 8 ట్రాక్టర్లు పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలింపు



జూలూరుపాడు, మార్చి 8 - (ప్రభాతవార్త):

మండలంలో గత కొంతకాలంగా అక్రమంగా జరుగుతున్న మట్టి, ఇసుక తోలకాలపై పోలీసులు దృష్టిసారించారు. గురువారం అర్ధరాత్రి కరివారిగూడెం వాగు నుంచి అక్రమంగా ఇసుక తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను బేతాళపాడు నుంచి అక్రమంగా తరలిస్తున్న మట్టి ట్రాక్టర్‌ను జూలూరుపాడులో ప్రభుత్వ స్థలం నుంచి అక్రమంగా తోలకాలు జరుపుతున్న ఐదు ట్రాక్టర్లను పోలీసులు పట్టుకున్నారు. మొత్తం ఎనిమిది ట్రాక్టర్లను పోలీస్ స్టేషన్‌కు తరలించారు. ఈ విషయంపై ఎస్సై తిరుపతిరావును వివరణ కోరగా... శివరాత్రి సందర్భంగా రాత్రి పెట్రోలింగ్‌లో అక్రమంగా తరలిస్తున్నన్న మట్టి, ఇసుక ట్రాక్టర్లు తారస పడటంతో పట్టుకొని పోలీస్ స్టేషన్‌కు తరలించామన్నారు. తదుపరి చర్యలకై తహసీల్దార్‌కు అప్పగించనున్నట్లు ఆయన తెలిపారు. పెట్రోలింగ్ హెడ్ కానిస్టేబుల్ దయానంద్, సిబ్బంది పాల్గొన్నారు.

## మండలంలో ఘనంగా మహాశివరాత్రి పర్వదినం





జూలూరుపాడు, మార్చి 8 - (ప్రభాతవార్త):

మహాశివరాత్రి పర్వదినం వేడుకలను శుక్రవారం మండలంలో ఘనంగా జరుపుకున్నారు. పాపకొల్లులో వేంచేసి ఉన్న కాకతీయుల కాలం నాటి ఉమా సోమలింగేశ్వర స్వామి ఆలయం, కాకర్ల పాలగుట్టపై ఉన్న సంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. పాపకొల్లు శివాలయంలో తెల్లవారు జామున నాలుగు గంటల నుంచి ప్రత్యేక పూజలు, అభిషేకాలు ప్రారంభమయ్యాయి. పూజా కార్యక్రమంలో వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఎమ్మెల్యేకు ఆలయ పూజారి మధుకుమార్ శర్మ, చైర్మన్ కొదుమూరి కోటేశ్వరరావులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అనంతరం శాలువతో సత్కరించారు. కాకర్ల సంతాన వేణుగోపాల స్వామి ఆలయంలో భక్తులు పెద్ద ఎత్తున అభిషేక కార్యక్రమంలో పాల్గొని పూజలు చేశారు. అనంతరం స్వామివారికి కల్యాణం జరిపించారు. పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

చుంచుపల్లి, మార్చి 8 - (ప్రభాతవార్త):

చుంచుపల్లి మండలంలో సబ్ స్టేషన్ మరమ్మతుల కారణంగా శనివారం విద్యుత్‌సరఫరా నిలిపివేస్తున్నట్లు అధికారులు తెలిపారు. విద్యానగర్ కాలనీ, బాబూక్యాంప్, ఎన్.కే.నగర్, బదావత్‌తండా, చుంచుపల్లి తండా, నందాతండా, హౌసింగ్‌బోర్డు పరిసర ప్రాంతాల్లో ఉదయం 9గంటల నుంచి మధ్యాహ్నం 12 గంటల వరకు విద్యుత్‌కు అంతరాయం ఉంటుందని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

# స్వయం సేవక సంఘాల మహిళా సదస్సుకు పెద్ద ఎత్తున తరలాలి

## - జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల

కొత్తగూడెం కలెక్టరేట్, (ప్రభాతవార్త):



రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 12వతేదీన తెలంగాణ రాష్ట్ర మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న రాష్ట్రస్థాయి స్వయం సేవక సంఘాల మహిళా సదస్సుకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి సికింద్రాబాద్‌పరేడ్ గ్రౌండ్‌కు పంపాలని కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. శుక్రవారం సాయంత్రం జిల్లా అధికారులతో టెలికాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతీ మండలం నుంచి, నాలుగు మున్సిపాలిటీల నుంచి 50 మంది మహిళలకు అవగాహన కల్పించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని విధాల కృషి చేయాలని ఆదేశించారు. మహిళా సంక్షేమ కార్యక్రమానికి పాల్గొనే మహిళలకు ఐడీ కార్డులు, ఉదయం బ్రేక్ ఫాస్ట్, ప్రత్యేకంగా రెండు లీటర్ల మంచినీటి బాటిళ్లు, మధ్యాహ్నం భోజనం ఏర్పాట్లు, రాత్రి భోజనం ఏర్పాట్లు, ప్రతీ బస్సులో ఒక లైజనింగ్ ఆఫీసర్, ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉండాలని అన్నారు. హైదరాబాద్ వెళ్లే బస్సులకు బ్యానర్లు రాయించాలని, ఉదయం 6 గంటలకు భద్రాచలం, కొత్తగూడెం నుంచి బస్సులు బయల్దేరే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని డీఆర్‌డీవో విద్యాచందన, జెడ్పీ సీఈవో ప్రసన్నరాణి ప్రణాళికా బద్ధంగా పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి గన్యా, మున్సిపల్ కమీషనర్ శేషు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

# కలిసి మద్యం తాగారు... ఆపై ఘర్షణ

## - హత్యకు దారితీసిన గొడవ

## - మిత్రులే హంతకులు

పాల్వంచ రూరల్, మార్చి 8 - (ప్రభాతవార్త):



ముగ్గురు మిత్రులు ఫుల్‌గా మందు తాగారు... మద్యం సేవించిన అనంతరం వాగ్వివాదం చోటు చేసుకొని ఘర్షణకు దారితీసింది. కర్రతో తలపై కొట్టడంతో ఓ వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. ఘటన మండల పరిధిలోని ఉల్వనూరు బంజర్ కుంజా వెంకయ్య గుంపులో గురువారం రాత్రి చోటు చేసుకుంది. రూరల్ పోలీసుల కథనం ప్రకారం వివరాలిలా ఉన్నాయి... ఉల్వనూరు బంజర్ కుంజా వెంకయ్యగుంపుకు చెందిన కల్తీ మల్లయ్య (47), జోగా రాము, పూనెం శివ గురువారం రాత్రి కలిసి మద్యం సేవించారు. వీరి మధ్య వాగ్వివాదం చోటు చేసుకుంది. జోగా రాము కర్రతో మల్లయ్య తలపై కొట్టాడు. తీవ్ర రక్తస్రావమై అక్కడికక్కడే మృతి చెందాడు. మృతదేహాన్ని రాము, శివ బైక్‌పై తీసుకెళ్తూ మద్యం మత్తులో శుక్రవారం తెల్లవారు జామున ప్రమాదశాత్తు జరిగిన ప్రమాదంలో మల్లయ్య మృతి చెందినట్లు గ్రామస్తులను నమ్మించారు. అనంతరం రాత్రికి రాత్రి మృతదేహాన్ని పూడ్చిపెట్టారు. మల్లయ్య మృతి అనుమానాస్పదంగా ఉండటంతో స్థానికులు పోలీసులకు సమాచారం ఇచ్చారు. ఎస్సై శ్రీనివాస్ పూర్తిస్థాయి కూపీ లాగడంతో హత్య ఉదంతం వెలుగు చూసింది. నిందితులను అదుపులోకి తీసుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## గౌతంపూర్ శివాలయంలో ప్రత్యేక పూజలు



చుంచుపల్లి, మార్చి 8 - (ప్రభాతవార్త):

మహాశివరాత్రి సందర్భంగా గౌతంపూర్ రామాలయంలోని శివాలయంలో ప్రత్యేక పూజలు జరిగాయి. భక్తులు ఉదయం నుంచి ఆలయానికి చేరుకొని స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అభిషేక పూజల్లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షుడు రవీందర్, బిక్షపతి, వెంకటరమణ, శ్యాంబాబు పాల్గొన్నారు.

# నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

లక్ష్మీదేవిపల్లి, మార్చి 8 - (ప్రభాతవార్త):

లక్ష్మీదేవిపల్లి సబ్ స్టేషన్‌లో మరమ్మతులు చేస్తున్నందున శనివారం ఉదయం 9 గంటల నుంచి 11 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయడం జరుగుతుందని అధికారులు తెలిపారు. లక్ష్మీదేవిపల్లి, ప్రశాంతినగర్, సంజయ్‌నగర్, లోతువాగు, చాతకొండ, హమాలీకాలనీ పంచాయతీల్లో విద్యుత్ ఉండదని, వినియోగదారులు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పాల్వంచ క్రైం, మార్చి 8 - (ప్రభాతవార్త):



బైక్‌ను కారు ఢీకొట్టిన సంఘటనలో బైక్‌పై వెళ్తున్న వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందాడు. పాల్వంచ కేఎస్ఎం పెట్రోల్ బంక్ వద్ద ఈ ఘటన శుక్రవారం జరిగింది. మృతి చెందిన వ్యక్తి ములకలపల్లి మండలానికి చెందిన కంభంపాటి నాగరాజుగా గుర్తించారు. స్థానికులు ఇచ్చిన సమాచారంతో పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు. దీనిపై పూర్తి వివరాలు తెలియాల్సి ఉంది.




# శివనామస్మరణతో మారుమోగిన శైవక్షేత్రాలు

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :

మహాశివరాత్రి సందర్భంగా మంగళవారం మండలంలోని శివక్షేత్రాలు భక్తులతో పోటెత్తాయి. శివరాత్రి పర్వదినంను పురస్కరించుకుని శివాలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. మోతె పట్టీనగర్‌లోని మోతెగడ్డ ఆలయానికి తెల్లవారుజాము నుండే భక్తులు క్యూ కట్టారు. నాగినేనిప్రోలు శివాలయం, బూర్గంపహాడ్, శివాలయాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. రాత్రి జరిగే స్వామి కళ్యాణానికి అధికారులు భారీగా ఏర్పాట్లు చేశారు. మోతె పట్టీనగర్‌లో వేసవి తాపాన్ని భక్తులు అస్వస్థతకు గురైతే వెంటనే చికిత్స అందేలా ప్రథమ చికిత్స కేంద్రాలను సైతం ఆలయ ప్రాంగణం, పుష్కర్‌ఘాట్‌ల వద్ద ఏర్పాటు చేశారు.

**-పెదరావిగూడెంకు తరలిన మండల వాసులు**

ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లోని బూర్గంపహాడ్ మండలంలో ఉన్న పెద్దరావిగూడెం కేదారేశ్వర స్వామి తెలంగాణ వచ్చిన తరువాత ఆంధ్రలో కలిసిన కేదారేశ్వర స్వామి ఆలయానికి మండలం నుండి భారీగా భక్తులు తరలి వెళ్ళారు. ప్రతి ఏటా స్వామిని దర్శించుకోవడానికి నాగినేనిప్రోలు రెడ్డిపాలెం, బూర్గంపహాడ్ మొరంపల్లిబంజార,



లక్ష్మీపురం, సారపాక తదితర గ్రామాల నుండి భక్తులు అధిక సంఖ్యలో స్వామిని దర్శించుకున్నారు.

**-బూర్గంపహాడ్ శివాలయంకు పోటెత్తిన భక్తజనం**

బూర్గంపహాడ్ శివాలయంలో శివరాత్రి పర్వదినంన తెల్లవారుజామున నాలుగు గంటల నుండి పంచామృతాభిషేకం, రుద్రాభిషేకం, ప్రత్యేక పూజలు జరిగాయి. రాత్రి 9 గంటలకు శివపార్వతుల కళ్యాణం రంగ రంగ వైభవంగా మేళతాళాలతో కోలాటాల నడుమ కనులవిందుగా జరిగింది. ఈ కార్యక్రమంలో సందర్భంగా మధ్యా హ్నం అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు.

**-నాగినేనిప్రోలురెడ్డిపాలెం శివాలయంలో భక్తుల కిటకిట**

బూర్గంపహాడ్ మండల పరిధిలోని నాగినేనిప్రోలు, రెడ్డిగూడెం గ్రామంలో వేంచేసి ఉన్న శివాలయంలో మహాశివరాత్రి సందర్భంగా ఈ నెల 7వ తేదీ నుండి ఉత్సవాలు ప్రారంభం అయ్యాయి. మొదటి రోజు కళ్యాణ ఉత్సవ మూర్లును మంగళవాయిద్యాలతో పవిత్రమైన గోదావరి నది తీరంన జలాభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6.30 నుండి మ్యాజిక్‌షో చిన్నారులచే సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు భఖ్తులను ఎంతగానో ఆకట్టుకున్నాయి. మహాశివరాత్రి పర్వదినాన శుక్రవారం ఉదయం 4.30 గంటల నుండి అభిషేక కార్యక్రమం, 9 గంటలకు రుద్రహోమం జరిపించారు. భక్తులతో ఆలయ పరిసరాలు కిటకిటలాడాయి. సాయంత్రం 6 గంటల నుండి కోలాట నృత్యాల అనంతరం 7 గంటలకు అన్నప్రసాద కార్యక్రమం, రాత్రి 9 గంటల నుండి ఎదుర్కోలు కార్యక్రమం, తదుపరి స్వామి వారి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. నేటి ఉదయం వసంతోత్సవ సాయంత్రం 4 గంటల నుంచి కళ్యాణోత్సవమూర్తులను మంగళవాయిద్యాల నడుమ కోలాట నృత్యాలతో గ్రామపురవీధుల నందు ఊరేగింపు నిర్వహించారు.

## సమ్మక్క సారక్క భవన నిర్వహణ బాధ్యతలకై టెండర్‌ల ఆహ్వానం

భద్రాచలం, ప్రభాతవార్త :

సమీకృత గిరిజనాభివృద్ధి సంస్థ భద్రాచలంనకు సంబంధించిన గిరిజన భవనం, సమ్మక్క సారక్క భవనం యొక్క పూర్తి నిర్వహణ బాధ్యతను అప్పగించుటకు కొరకు నిర్ణయించడం జరిగిందని, ఈ నిర్వహణ బాధ్యతకై అర్హులైన గిరిజన అభ్యర్థుల నుండి ధరఖాస్తులు కోరుతున్నట్లు ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి ప్రతీక్‌జైన్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ రెండు భవనాలు నిర్వహణ బాధ్యతలను తీసుకొను అభ్యర్థులు ధరఖాస్తు ఫారం ఒక్కంటికి రూ.1000 చెల్లించి భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం నందు అన్ని పని దినాలలో ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 5 గంటల లోపు ఈ నెల 13వ తేదీ వరకు ధరఖాస్తులు పొందాలని ఆయన అన్నారు. ధరావతు సొమ్ము రూ.10వేలు డీడీ రూపంలో ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ భద్రాచలం పేరున తీసుకుని ధరఖాస్తు ఫారంనకు జతపరిచి ఈ నెల 14వ తేదీ మధ్యాహ్నాం 1 గంట లోపు సమర్పించాలని ఆయన అన్నారు. ప్రాజెక్టు అధికారి ఐటిడిఏ భద్రాచలం వారిచే నియమించబడిన కమిటీచే ఈ నెల 14వ తేదీ సాయంత్రం 3 గంటలకు అర్హులైన అభ్యర్థిని ఎంపిక చేయబడునని నిర్వహణ బాధ్యతలు అనుభవం కలిగిన అభ్యర్థులను ప్రాధాన్యత ఇవ్వబడునని ఆయన అన్నారు. కావున ఆసక్తి కలిగిన గిరిజన అభ్యర్థులు ప్రకటించిన తేదీలోపు దరఖాస్తులను సమర్పించి సకాలంలో పాల్గొనాలని, తేదీని, నియమ నిబంధలను మార్చులకు లేదా రద్దు చేసే అధికారం ప్రాజెక్టు అధికారికు కలదని వెల్లడించారు. మిగతా వివరాలు, నిబంధనల గురించి 6302748692,9948025774లను సంప్రదించాల్సిందిగా సూచించారు.

## టీఎస్ యూటీఎఫ్ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :



కేజీబీవీ పాఠశాల నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళా అవగాహన సదస్సు మండల ఉపాధ్యక్షురాలు ఎస్.ఆశలత అధ్యక్షతన ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దేశాభివృద్ధిలో మహిళల పాత్ర అనే అంశంపై జడ్పీహెచ్ఎస్ బాలికల పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు తోటమళ్ళ రమ ప్రసంగించారు. అనంతరం విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమం చేపట్టారు. ఈ కార్యక్రమంలో శ్రామిక మహిళా జిల్లా నాయకురాలు మర్లపాటి రేణుక, మండల మహిళా కార్యదర్శి ఎం.వి.ఎల్.ప్రసన్న, మహిళా కార్యదర్శులు పుష్పలత, పూర్ణ సీనియర్ మహిళా నాయకులు పీ.భాగ్యలక్ష్మి, మహిళా ఉపాధ్యాయులు బీ.మమత కేజీబీవీ ఉపాధ్యాయులు పార్వతి ,స్వరూప, భద్రాచలం మండల ప్రధాన కార్యదర్శి, జిల్లా కార్యదర్శి ఎస్.విజయ్‌కుమార్, యూటీఎఫ్ సీనియర్ నాయకులు ఎస్ఎన్‌వీఆర్ శ్రీనివాస్, కళ్యాణి తదితరులు పాల్గొన్నారు.

## వీరభద్రుడిని దర్శించుకున్న జడ్పీటీసీ కామిరెడ్డి

బూర్గంపహాడ్, ప్రభాతవార్త :



మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించి శ్రీవీరభద్ర స్వామి వారి దేవస్థానంలో బూర్గంపహాడ్ జడ్పీటీసీ కామిరెడ్డి శ్రీలత కుటుంబస మేతంగా దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా జడ్పీటీసీ శ్రీలత మాట్లాడుతూ .. మండల ప్రజలు జీవితాలలో వెలుగులు నిండాలని, ప్రతి ఒక్కరూ మహాశివరాత్రి వేడుకలను భక్తి శ్రద్ధలతో జరుపుకోవాలని ఆకాంక్షించారు. భక్తి భావంతోనే మానసిక ప్రశాంతత కలుగుతుందని పేర్కొన్నారు. మండల ప్రజలు సురక్షితంగా సుఖసంతోషాలతో ఉండాలని శివయ్యను వేడుకున్నట్లు వెల్లడించారు. ఈ కార్యక్రమంలో ఇరవెండి మాజీ ఎంపీటీసీ వల్లూరి పల్లి వంశీకృష్ణ, తాళ్ళూరి శ్రీహరిబాబు, వారి కుటుంబసభ్యులు, ఆలయ కమిటీ నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## శివనామస్మరణతో మారుమ్రోగిన దేవాలయాలు

**-చిన్నఅరుణాచలంలో పోటెత్తిన భక్తజనం**

దుమ్ముగూడెం, ప్రభాతవార్త :



మహాశివరాత్రి మహోత్సవాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలంలో పలు శివాలయాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి. ఉదయాన్నే మహిళలు ,భక్తులు పుణ్యస్నానాలు ఆచరించి దుమ్ముగూడెం మండల పరిధిలోని నర్సాపురం గ్రామంలో ఉన్న ద్వాదశ జ్యోతిర్లింగక్షేత్రం చిన్నఅరుణాచలక్షేత్రంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయం వద్ద ఉన్న లింగాలకు పాలాభిషేకాలు నిర్వహించారు. ఆలయ వ్యవస్థాపకుడు శివనాగస్వామి ఆధ్వర్యంలో స్వామి వారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో చిన్న అరుణాచలక్షేత్రాన్ని దర్శించుకున్నారు. అదేవిధంగా మండలంలోని పర్ణశాలలో ఉన్న శివాలయం, సీతారాంపురం గ్రామంలో ఉన్న శివాలయం, లక్ష్మీనగరం గ్రామంలో వెలసి ఉన్న దాసాంజనేయస్వామి వారి ఆలయ ప్రాంగణంలోని అమ్మవారి దేవాలయంలో అధిక సంఖ్యలో భక్తులు పాల్గొని పూజలు నిర్వహించారు. దుమ్ముగూడెం గ్రామంలో ఉన్న గోదావరి సమీపంలోని నందులరేవు వద్ద భక్తులు పూజలు నిర్వహించారు. గోదావరి నది తీరంలోని సున్నంబట్టి గ్రామం వద్ద ఉన్న దేవాలయంలో భక్తులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. పలు దేవాలయాల్లో శుక్రవారం రాత్రి పార్వతీ, పరమేశ్వరుల కళ్యాణం అంగరంగవైభవంగా జరిగింది.



## కొత్తపేట, విరాట్ లెవెన్, చందు లెవెన్, చిరంజీవి లెవెన్ జట్ల విజయం

భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:



భద్రాచలం జూనియర్ కళాశాల క్రీడామైదానంలో జరుగుతున్న రాజీవ్ గాంధీ మూడవ అంతర్‌రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీల్లో భాగంగా శుక్రవారం నాలుగు జట్లు గెలుపొందాయి. ఉదయం జరిగిన మ్యాచ్‌లో మిషన్ లెవెన్ జట్టుపై కొత్తపేట జట్టు 49 పరుగుల తేడాతో గెలుపొందింది. కొత్తపేట జట్టులోని కిరణ్‌కు మేన్ ఆఫ్ మ్యాచ్ అవార్డుని భద్రాచలం పట్టణ ఎస్సిసెల్ అధ్యక్షులు రాసమల్ల రాము అందజేశారు. రెండవ మ్యాచ్‌లో బట్టా బ్రదర్స్ లెవెన్ జట్టుపై విరాట్ లెవెన్ జట్టు 14 పరుగుల తేడాతో గెలిచింది. విరాట్ లెవెన్ జట్టులోని శేఖర్‌కు మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డుని పట్టణంలోని ప్రముఖ కిమ్స్ హాస్పిటల్ యాజమాన్యం వెంకట్, ధనరాజ్‌లు అందజేశారు. మధ్యాహ్నాం జరిగిన మూడో మ్యాచ్‌లో ముందుగా బ్యాటింగ్ చేసిన చందు లెవెన్ జట్టు 10 ఓవర్లలో 5 వికెట్ల నష్టానికి 91 పరుగులు చేశారు. ప్రతిగా యంగ్ స్టార్స్ కొత్తగూడెం జట్టు 52 పరుగులు మాత్రమే చేసి 39 పరుగుల తేడాతో ఓటమి పాలయ్యారు. మంచి ప్రతిభ కనబరిచిన మనోజ్‌కు మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును ఛత్తీస్‌ఘఢ్ స్టార్ కెప్టెన్ సుభాని అందించారు. సాయంత్రం జరిగిన నాలుగవ మ్యాచ్‌లో దుమ్ముగూడెం జట్టుపై చిరంజీవి లెవెన్ జట్టు 44 పరుగుల తేడాతో గెలిచింది. చిరంజీవి లెవెన్ జెట్‌లోని షారుక్‌కు మేన్ ఆఫ్ ది మ్యాచ్ అవార్డును పినపాక మహిళ కాంగ్రెస్ బి బ్లాక్ అధ్యక్షురాలు బర్ల నాగమణి, భద్రాద్రికొత్తగూడెం జిల్లా మహిళా కాంగ్రెస్ బి బ్లాక్ కార్యదర్శి పందాల సరిత అందజేశారు. ఈ కార్యక్రమంలో టోర్నమెంట్ వ్యవస్థాపకులు పొలమూరి బసవరాజు, కాపుల శ్రీను(ఏసు), తెల్లం నరేష్, షేక్ అలీమ్, మణికంత, పొడుతూరి ప్రేమ సాయి తదితరులు పాల్గొన్నారు.



# శ్రీమృత్యుంజయస్వామి ఆలయంలో డిప్యూటీ సీఎం భట్టి దంపతుల పూజలు

(మధిరరూరల్-ప్రభాతవార్త): మధిరతోపాటు మండలంలోని అన్ని గ్రామాల్లో శుక్రవారం మహాశివరాత్రి పర్వదిన వేడుకలను వైభవంగా నిర్వహించారు. మధిరలోని ప్రముఖ పుణ్యక్షేత్రమైన శ్రీమృత్యుంజయస్వామి ఆలయంలో గురువారం రాత్రి నుంచే మహాశివరాత్రి ఉత్సవాలు ఘనంగా



ప్రారంభమయ్యాయి. మధిరతోపాటు ఏపీలోని పలు మండలాలకు చెందిన భక్తులు లక్షలాదిగా తరలివచ్చిన స్వామివారికి ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం తెల్లవారుజాము నుంచే ఆలయ ప్రాంగణం భక్తులతో కిక్కిరిసిపోయింది. భక్తుల కోసం క్యూలైన్లు ఏర్పాటుచేశారు. డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, నందిని దంపతులతోపాటు వారి కుమారుడు సూర్యవిక్రమాదిత్యలకు ఆలయ ఈవో జగన్మోహన్‌రావు, అర్చకుడు రాయప్రోలు సత్యనారాయణ, నిర్వహణ కమిటీ సభ్యులు పూర్ణకుంభంతో ఘనస్వాగతం పలికారు. అనంతరం ఆలయంలోని శివలింగానికి భట్టి



విక్రమార్క దంపతులు అభిషేకాలు నిర్వహించారు. మధిర సీఐ డి.మధు, టౌన్ ఎస్ఐ సంధ్యల ఆధ్వర్యంలో భారీ పోలీసు బందోబస్తు ఏర్పాటుచేశారు. అలాగే కిసాన్‌మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి



శ్రీధర్‌రెడ్డి దంపతులు, మాజీ ఎమ్మెల్యే కొండబాల కోటేశ్వరరావు స్వామివారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

వలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో అన్నదానాలు, మజ్జిగ, మంచినీరు పంపిణీ

మధిర స్వీమ్మర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భక్తులకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. అలాగే ది బులియన్ మర్చంట్స్ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన మజ్జిగ పంపిణీ కార్యక్రమాన్ని మండల కాంగ్రెస్ అధ్యక్షుడు సూరంశెట్టి కిషోర్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో కోనా ధనికుమార్, పాటిబండ్ల సత్యంబాబు, అద్దంకి రవికుమార్, దుంపా వెంకటేశ్వర్‌రెడ్డి,



నిడమానూరి వంశీకృష్ణ, కర్నాటి రామారావు, తలుపుల వెంకటేశ్వర్లు, మునుగోటి వెంకటేశ్వరరావు, చల్లా శ్రీనివాసరెడ్డి, మధిర సేవాసమితి అధ్యక్షుడు వల్లబోతు ప్రసాదరావు, నంబూరు మురళీ, సిద్ధంశెట్టి సందీప్ పాల్గొన్నారు. అలాగే గాయత్రీ బ్రాహ్మణ పరిషత్ ఆధ్వర్యంలో ఉచితంగా మజ్జిగను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రేట్ ఇండియన్ యూత్ ఆధ్వర్యంలో తాగునీటిని అందించారు. అలాగే జాతరలో జయింట్‌వీల్‌ను మధిర టౌన్ ఎస్ఐ సంధ్య, కౌన్సిలర్ కోనా ధనికుమార్ ప్రారంభించారు. అదేవిధంగా శివరాత్రి భక్తుల కోసం వర్తకసంఘం శ్రీకల్యాణ వెంకటేశ్వర్వస్వామి దేవాలయం, వినాయకుడి గుడి సమీపంలో అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

# ఇల్లెందులో మహాశివరాత్రి జాగారం వేడుకలు

**-ఆకట్టుకున్న శాస్త్రీయ సంగీతం**

**-వినోదభరితంగా జబర్దస్త్, ఢీషో**

ఇల్లెందు, ప్రభాతవార్త: మహా శివరాత్రిని పురస్కరించుకుని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన జాగారం వేడుకలు ఎంతగానో అలరించాయి. స్థానిక జేకే సింగరేణి ఉన్నతపాఠశాల క్రీడామైదానంలో ఏర్పాటు చేసిన వేడుకలకు భక్తులు అధిక సంఖ్యలో హాజరయ్యారు. ఈ సందర్భంగా వేడుకలను ప్రారంభించి ఎమ్మెల్యే కోరం కనకయ్య మాట్లాడారు. మహా శివరాత్రి పర్వదినంను పురస్కరించుకుని భక్తులు శుభాకాంక్షలను తెలియజేశారు. మహాశివుడి ఆశీర్వాదాలు ఇల్లెందు నియోజకవర్గ ప్రజలందరికీ కలగాలని అన్నారు. ఇల్లెందులో గతంలో ఎన్నడూ లేని విధంగా మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని వేడుకలను నిర్వహించడం ఎంతో సంతోషంగా ఉందన్నారు. పరమశివుడి అనుగ్రహం, ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో విరాజిల్లాలని ఆ భగవంతున్ని వేడుకున్నట్లు తెలిపారు. మహాశివుడి అనుగ్రహం కోసం జాగారం ఉండే భక్త జనం కోసం ఈ వేడుకలను నిర్వహిస్తున్నట్లు



పేర్కొన్నారు. అనంతరం శాస్త్రీయ సంగీతంలో బాగాంగా మహా శివుడిని కీర్తిస్తూ ఆలపించిన పాటలు భక్తులను భక్తిపారవశ్యంతో పరవశింప చేశాయి. అనంతరం జబర్దస్త్ షేం సద్దాం బృందం కామెడీ షో ఎంతో వినోద భరితంగా కొనసాగింది. ఢీషో కళాకారుల డ్యాన్సులు ఎంతగానో అలరింపచేశాయి. ళాకారులచే నిర్వహించిన కార్యక్రమాలు ఎంతగానో ఆకట్టుకున్నాయి. వేకువజాము వరకు ఈ జాగారం వేడుకలను నిర్వహించనున్నట్లు తెలిపారు. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా అన్ని ఏర్పాట్లను చేశారు. అదే విధంగా జాగారం ఉండే భక్తులకు పాలు, పండ్లను సైతం అందించారు. మొదటి సారిగి ఇల్లెందులో మహాశివరాత్రి పర్వదినంను పురస్కరించుకుని వేడుకలను ఏర్పాటు చేయడం ఎంతో సంతోషంగా ఉందని భక్తులు పేర్కొన్నారు. ఈ వేడుకల్లో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్ రావు, పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియేల్, మడుగు సాంబమూర్తి, బోళ్ల సూర్యం, చిట్టి బాబు, పెద్దినేని హరినాథ్‌బాబు, జె.వెంకటేశ్వర్లు, బంకు శ్రీను, సుదర్శన్‌కోరి, ఈశ్వర్ గౌడ్, పింగళి నరేశ్, కౌన్సిలర్లు రవి, నవీన్ పాల్గొన్నారు

-మహిళా దినోత్సవం సందర్భంగా సన్మాన కార్యక్రం

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహాశివరాత్రి సందర్భంగా ఏర్పాటు చేసిన వేడుకల్లో వివిధ రంగాల్లో విశిష్ట సేవలను అందించిన మహిళలను ఎమ్మెల్యే కోరం కనకయ్య ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మహిళలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఎమ్మెల్యే సతీమణి లక్ష్మీ, తదతరులు పాల్గొన్నారు.


## రంజాన్ మాస క్యాలెండర్ల ఆవిష్కరణ



మధిరరూరల్, మార్చి 8, ప్రభాతవార్త: మండలంలోని దెందుకూరు గ్రామంలో మసీద్ నందు ముస్లిం ఐక్యసంఘం సమావేశం శుక్రవారం జరిగింది. మధిర, ఎర్రుపాలెం, బోనకల్, ముదిగొండ మండలాలకు చెందిన బాధ్యులు పాల్గొన్నారు. రంజాన్ మాసం యొక్క పఠకిచ ఇఫ్తార్ సమయపాలన క్యాలెండర్లను ఆవిష్కరించారు. ఇప్పటివరకు జరిగిన కార్యక్రమాలపై సమీక్షించారు. ఈ సమావేశంలో సెంట్రల్ కమిటీ జనరల్ సెక్రటరీ షేక్.అబ్దుల్ మజీద్, జాయింట్ సెక్రటరీ, సయ్యద్ కరీం, ట్రెజరర్ షేక్.మొహమ్మద్, గౌసుద్దీన్, షేక్. గానిపాషా, షేక్.బాసిత్‌అలీ, మహబూబ్‌పాష, అబ్దుల్ పాల్గొన్నారు.

## కామేపల్లి ఏవో తారాదేవికి సన్మానం

కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త: కామేపల్లి మండల వ్యవసాయ శాఖ అధికారి బి.తారాదేవి కి శాలువా కప్పి ఘనంగా సన్మానించి ఆమె సేవలను కొనియాడారు.అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గోవింద్రాల ప్రభుత్వ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల నేతలు,మహిళా ఉపాధ్యాయులు,మహిళలు తారాదేవి ని ఘనంగా సన్మానించి ఆమె సేవలను ప్రశంసించారు.ఈ సందర్భంగా మహిళలు అన్ని రంగాల్లో రాణించి పురుషులకు ధీటుగా ఎదగాలని మండల ఉపాధ్యాయ సంఘాల నాయకులు గుడిపూడి శ్రీనివాసరావు,ఎం.నర్సింహారావు, మున్వర్, రమేష్‌లు పిలుపునిచ్చారు.మండలంలోని ఉపాధ్యాయులకు ఆటలు, పాటలు, సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించారు.పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులను ప్రధానం చేశారు.ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ సంఘాల ఉమ్మడి నాయకులు గుడిపూడి శ్రీనివాసరావు, పి.రాములు, మురళీధర్‌రెడ్డి, ఎం.నర్సింహారావు, వెంకటేశ్వర్లస్వామి, జి.విద్యాసాగర్, పాల్గొన్నారు.




## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



మధిరరూరల్, (ఎర్రుపాలెం,) మార్చి 8, ప్రభాతవార్త: అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కాంగ్రెస్ మహిళా నాయకురాళ్లను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ అధ్యక్షుడు వేమిరెడ్డి సుధాకర్‌రెడ్డి మాట్లాడుతూ రాష్ట్రంలోని మహిళలందరిని మహాలక్ష్మిగా చూస్తూ మహిళా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ మహిళా సాధికారతే ధ్యేయంగా ప్రజాప్రభుత్వంలో మహిళలంతా సంతోషంగా ఉండాలని కోరుకుంటున్నామన్నారు. అనంతరం స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ దేవరకొండ శిరీష, కాంగ్రెస్ నాయకులు బండారు నర్సింహారావు, గాంధీ, తల్లపురెడ్డి నాగిరెడ్డి, అనుమోలు కృష్ణారావు, పలువురు నాయకులు పాల్గొన్నారు.

## ఉద్యోగం సాధించిన ప్రవీణ్‌కు అభినందన




మధిరరూరల్, మార్చి 8, ప్రభాతవార్త: మధిరలోని లడకబజార్‌కు చెందిన సరిమళ్ల ప్రవీణ్ ఉతనతమ ప్రతిభ కనపర్చి గురుకులాల్లో సోషల్ ఉపాధ్యాయుడిగా ఎంపిక కావడం పట్ల కాంగ్రెస్ జిల్లా నాయకుడు డాక్టర్ కోట రాంబాబు అభినందించారు. శుక్రవారం ప్రవీణ్‌కు స్వీట్లు తినిపించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు కోట జయరాజు, ప్రవీణ్ కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## కొందరికే జీరో బిల్లులు

## ఆందోళనలో విద్యుత్ వినియోగదారులు

మధిరరూరల్, మార్చి 8, ప్రభాతవార్త:



200యూనిట్లలోపు విద్యుత్ వినియోగించే వారందరికి మార్చినెల నుంచే జీరో బిల్లు వస్తుందని ప్రభుత్వం ప్రకటించినా చాలామందికి పాత పద్ధతిలోనే బిల్లు వస్తుందని వాపోతున్నారు. గత రెండురోజుల నుంచి మధిరలోని పలు ఏరియాల్లో విద్యుత్ సిబ్బంది కరెంట్ బిల్లులు ఇస్తున్నారు. వీరిలో కొందరికే జీరో బిల్లులు వస్తుండగా మరికొంత మందికి రాకపోవడంతో విద్యుత్‌శాఖ సిబ్బందిని ప్రశ్నిస్తుండటంతో రేషన్‌కార్డు, ఆధార్‌నెంబర్ ఎన్‌రోల్ కాలేదని, అందుకే పాత పద్ధతిలోనే బిల్లు వస్తుందని చెపుతున్నారని వినియోగదారులు తెలుపుతున్నారు. మునిసిపల్ కార్యాలయంలో మళ్లీ ప్రజాపాలన దరఖాస్తునత చేసుకోవాలని చెప్పడంతో కార్యాలయానికి వెళ్లి దరఖాస్తు చేసుకున్నామని, ప్రజాపాలన సభలో దరఖాస్తుతోపాటు రేషన్‌కార్డు, ఆధార్‌కార్డులు సమర్పించామని వాటిని ఏంచేశారని సిబ్బందితో కొందరు వాగ్వాదానికి దిగారు. ప్రజాపాలనలో దరఖాస్తు చేసుకున్న తమకు జీరో బిల్లులు ఇవ్వాలని విద్యుత్ వినియోగదారులు కోరుతున్నారు.

## అరణ్యంలో మార్మోగిన హరిహర నామం



చంద్రుగొండ, మార్చి 8 - ప్రభాతవార్త:
మండలంలోని బెండాలపాడు గ్రామ శివారు అటవీ ప్రాంతంలోని కనకగిరి గుట్టలపై వేంచేసిన వీరభద్రుడి సన్నిధిలో మహాశివరాత్రిని పురస్కరించుకొని భక్తజనం కిటకిటలాడారు. అరణ్య ప్రాంతం భక్తుల హరిహరనామంతో మారుమోగింది. కాలినడకన గుట్టలపై భాగంలోకి చేరుకున్న భక్తులు స్వామివారి సన్నిధిలో పూజారి వీవీఆర్‌కే మూర్తి పూజలు చేశారు. పల్లేరు వీరభద్రం స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో భక్తులకు మహాన్నదానం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉత్సవ కమిటీ సభ్యులు బొర్రా సురేషన, నాగభూషణం, కారం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.

## మీ.. ఎమ్మెల్యే మీ ఇంటికి...

- మండలంలో విస్తృతంగా పర్యటించిన ఎమ్మెల్యే జారె
- కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ



చంద్రుగొండ, మార్చి 8 - ప్రభాతవార్త:
నియోజకవర్గంలో మీ ఎమ్మెల్యే మీ ఇంటికి కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన ఎమ్మెల్యే జారె ఆదినారాయణ శుక్రవారం విస్తృతంగా పర్యటించారు. లబ్ధిదారుల ఇంటికి వెళ్లి కల్యాణలక్ష్మీ, షాదీముబారక్ చెక్కులు పంపిణీ చేశారు. ఇమ్మడి రామయ్య బంజర్‌లో రచ్చబండ దిమ్మెకు ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సేవకే తన జీవితం అంకితం అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎన్నికల నేపద్యంలో ప్రజలకు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేసి చూపిస్తుందన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి సారధ్యంలో ప్రజాపాలన సాగుతుందన్నారు. పార్టీలు, రాజకీయాలకు అతీతంగా నియోజకవర్గ అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ పార్వతి, జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, భోజ్యా నాయక్, అంకిరెడ్డి కృష్ణారెడ్డి, సారేపల్లి శేఖర్, నల్లమోతు రమణ, సంకా శంకర్, దారం గోవిందరెడ్డి, కేశబోయిన నర్సింగహారావు, అంతటి రామకృష్ణ, రుక్మిణి తదితరులు పాల్గొన్నారు.

## మహిళశక్తితోనే సమాజాభివృద్ధి



- ఎమ్మెల్యే జారె ఆదినారాయణ

చంద్రుగొండ, మార్చి 8 - ప్రభాతవార్త:
మహిళాశక్తితోనే సమాజాభివృద్ధి సాధ్యమవుతుందని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. చంద్రుగొండలోని పంచాయతీ కార్యాలయంలో ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని ఐసీడీఎస్ ఆధ్వర్యంలో ఏర్పాటు శుక్రవారం ఏర్పాటు చేసిన మహిళా దినోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీపీ పార్వతితో పాటు పారిశుధ్య మహిళా కార్మికులను ఎమ్మెల్యే సన్మానించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ కొనకండ్ల వెంకటరెడ్డి, సీడీపీవో నిర్మలాజ్యోతి, ఎంపీడీవో అశోక్, భోజ్యానాయక్, కృష్ణారెడ్డిలు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులే నా కుటుంబ సభ్యులు

- మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ



కొత్తగూడెం, మార్చి 8 - ప్రభాతవార్త:
పారిశుధ్య కార్మికులే నా కుటుంబ సభ్యులని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని పారిశుధ్య కార్మిక మహిళలతో శుక్రవారం రామవరంలోని తన నివాసం వద్ద వేడుకలు నిర్వహించారు. వారితో కలిసి కేక్ కట్ చేసి అందరికీ స్వీట్లు తినిపించారు. పారిశుధ్య కార్మికులను గౌరవించుకోవడం మన అందరి బాధ్యత అని, వారి సేవలను వెలకట్టలేమని అన్నారు. పారిశుధ్య కార్మికులకు ప్రభుత్వం నుంచి అందాల్సిన ప్రతిఫలాలు అన్ని సకాలంలో అందే విధంగా కృషి చేస్తానని అన్నారు. ఈ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికులు, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

## గ్రంథాలయంలో మహిళా దినోత్సవం



కొత్తగూడెం ఎడ్యుకేషన్, మార్చి 8- ప్రభాతవార్త:
జిల్లా గ్రంథాలయ సంస్థలోగ్రంథపాలకులుగా పనిచేస్తున్న వరలక్ష్మీదేవి, మణిమృదులను మహిళా దినోత్సవం సందర్భంగా పాఠకులు ఘనంగా సన్మానించారు. శాలువ కప్పి సేత్కరించి వారి సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని, అందుకు గ్రంథాలయాలు మహిళల కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నాయని, వీటిని సద్వినియోగం చేసుకొని భవిష్యత్తులో మరింత ముందుగా సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రంథాలయ సిబ్బంది, పాఠకులు పాల్గొన్నారు.

## జాతరకు ప్రత్యేక బస్సు సర్వీసులు

చంద్రుగొండ, మార్చి 8 - ప్రభాతవార్త:



మహాశివరాత్రి పండుగ సందర్భంగా మండలంలోని బెండాలపాడు గ్రామ పంచాయతీని ఆనుకొని ఉన్న కనిగిరి గుట్టల మీద వేచి ఉన్న వీరభద్రుడి ఆలయంలో జరిగే కల్యాణ మహోత్సవానికి వచ్చే భక్తులకు చంద్రుగొండ నుంచి బెండాలపాడు గుట్ట శివారు హస్తాల వీరరన్న గుడి వరకు బస్సు సర్వీస్‌ను ఏర్పాట్లు చేసినట్లు ఉమ్మడి జిల్లా ఆర్టీసీ డిప్యూటీ ఆర్ఎం భవానీప్రసాద్ తెలిపారు. అదే విధంగా చంద్రుగొండ నుంచి అన్నపురెడ్డిపల్లి మండలంలో అదే గ్రామంలో వేంచేసి ఉన్న శివాలయం,చంద్రుగొండ నుంచి నీలాద్రి వరకు ఆర్టీసీ సర్వీసులు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఈ సర్వీసులు గాను రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న మహాలక్ష్మీ ఉచిత బస్సు సౌకర్యం అందిస్తున్నామన్నారు. ఆర్టీసీ సిబ్బంది బస్సు ఎక్కేందుకు వస్తున్న భక్తులకు ఏర్పాటు చేసిన వసతులు, సేవల గాను అభినందనలు తెలిపారు.డిప్యూటీ ఆర్ఎం భవానీ ప్రసాద్ మాట్లాడుతూ... చంద్రుగొండ మండలం బెండాలపాడు గ్రామ శివారు కనిగిరి గుట్టలపై వెలిసియున్న వీరభద్రుడి ఆలయం ఆ గుడి ధర్మకరనత, కుటుంబ వారసునిగా నా మండలంతో పాటు అన్నపురెడ్డిపల్లి మండలం వీఎం బంజర్ మండలంలో జరుగు ఈ కల్యాణం మహోత్సవానికి వస్తున్న భక్తుల కోసం బస్సు సర్వీస్‌ను గత మూడు సంవత్సరాల నుంచి ఏర్పాటు చేయడం ఆనందం ఇస్తుందన్నారు. డిప్యూటీ ఆర్ఎంగా ఎంతో గర్విస్తున్న అన్నారు. ఈ సందర్భంగా శివరాత్రి పండుగ , మహిళా దినోత్సవం సందర్భంగా మహిళా మణులకు శుభాకాంఓలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం ఆర్టీసీ డిపో మేనేజర్ బాణాల వెంకటేశ్వరరావు, సిబ్బంది బత్తుల నాగేశ్వరరావు, జీఆర్ బాబు, పీఎన్




## 20న వెంకటేశ్వరస్వామి కల్యాణం



కొత్తగూడెం, మార్చి 8 - ప్రభాతవార్త:
సింగరేణి కొత్తగూడెం ఏరియాలోని వీకే 7 ఇంక్లైన్ గుట్టపై వెలిసిన శ్రీ వెంకటేశ్వర స్వామికలానయణాన్ని ఈ నెల 20వ తేదీన నిర్వహించడం జరుగుతుందని వీకే 7 గని మేనేజర్ అరుణ్‌కుమార్ తెలిపారు. ఆలయ ఆవరణలో కల్యాణ మహోత్సవానికి సంబంధించిన వాల్ పోస్టర్లను ఆవిష్కరించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని, కల్యాణ వేడుకల్లో పాల్గొని తిలకించి స్వామివారి కృపకు పాత్రులు కావాలని కోరారు. ఈ కార్యక్రరమంలో సెక్యూరిటీ ఆఫీసర్ శంకర్, ఏఐటీయూసీ ఏరియా ఉపాధ్యక్షుడు రాములు, ఐఎన్‌టీయూసీ ఉపాధ్యక్షుడు ఎండీ రజాక్, పిట్ ఇంజనీర్ గోదావరి శ్రీనివాస్, ఏఐటీయూసీ పిట్ సెక్రటరీ కుమార్‌రావు, ఐఎన్‌టీయూసీ పిట్ సెక్రటరీ కోటేశ్వరరావు, పిట్ సర్వే ఆఫీసర్ ఓం ప్రకాశరావు, సూపర్‌వైజర్లు పాల్గొన్నారు.

## సీఎంవో ధైర్యం, చొరవ నేటి మహిళలకు స్పూర్తిదాయకం...



కొత్తగూడెం, మార్చి 8 - ప్రభాతవార్త:
సింగరేణి చీఫ్ మెడికల్ ఆఫీసర్ (సీఎంవో) డాక్టర్ సుజాత ధైర్యం, చొరవ నేటి మహిళలకు స్పూర్తిదాయకం అని ప్రముఖ సామాజిక సేవకురాలు షేక్ షహనాజ్ ప్రశంసించారు. అశ్వాపురం ఆరీఫా అండ్ రోష్నీ వృద్ధాశ్రమం నిర్వాహకుల ఆధ్వర్యంలో జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో భాగంగా సింగరేణి ప్రధాన ఆస్పత్రి చీఫ్ మెడికల్ ఆఫీసర్‌ను మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించారు. శాలువతో సత్కరించారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. అన్నిచోట్ల తమదే పైచేయి కావాలని అనుకునే పితృస్వామిక సమాజంలో అందుకు భిన్నంగా వైద్యమో నారాయణో హరి ప్రత్యక్షదేవుళ్లుగా ప్రజలు భావించే వైద్య వృత్తిని చేపట్టి సింగరరేణి ఆస్పత్రుల్లో అనస్తీషియాగా సమర్ధవంతంగా విధులు నిర్వహించి నేడు సీఎంవోగా బాధ్యతలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. ఈ కార్యక్రరమంలో సయ్యద్ జమేలా బేగం, మచర్ఛ కల్యాణి, కాటబోయిన మానస పాల్గొన్నారు.

## మంత్రి పొంగులేటిని కలిసిన మోదుగు

కొత్తగూడెం, మార్చి 8 - ప్రభాతవార్త:



సచివాలయంలో రాష్ట్ర కాంగ్రెస్ నాయకులు, ఎస్సీ కార్పోరేషన్ చైర్మన్ డాక్టర్ పిడమర్తి రవి ఆధ్వర్యంలో రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార శాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డిని జేఏసీ రాష్ట్ర జనరల్ సెక్రటరీ మోదుగు జోగారావు మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్చాన్ని అందించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధికార ప్రతినిధి చిలకా సంతోష్, నరేష్, చందు, నగేష్, నాగేశ్వరరావులు పాల్గొన్నారు.

## మదీనా మస్జీద్‌లో మహిళా దినోత్సవం



కొత్తగూడెం, మార్చి 8 - (ప్రభాతవార్త):
మున్సిపాలిటీ పరిధిలోని రామవరం 14వ నంబర్ ఏరియాలో ఉన్న మదీనా మస్జీద్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మిని ఘనంగా సన్మానించారు. చైర్‌పర్సన్ హయాంలో రామవరంలో పలు అభివృద్ధి కార్యక్రమాలను నిర్వహించిన వారిలో చైర్‌పర్సన్ సీతాలక్ష్మీ పేరు ప్రథమంగా వస్తుందని అన్నారు. రామవరం ఈద్గా, ఖబ్రస్తాన్‌లను ప్రభుత్వం నుంచి నిధులు మంజూరు చేయించిన ఘనత ఆమెకే దక్కుతుందని మసీద్ సదర్ ఉస్మాన్ పాషా అన్నారు. ఈ కార్యక్రమంలో అసద్, అంకుష్, యాకూబ్ పాషా, అలీమ్, హుస్సేన్ గౌస్, మహ్మద్ ఇక్బాల్, సర్వర్, అహ్మద్ పాషా, మహమూద్ అలీ, ఖాజా, మక్బూల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రతీరోజు మహిళలను గౌరవించాలి



కొత్తగూడెం, మార్చి 8 - (ప్రభాతవార్త):
కేవలం మహిళా దినోత్సవం నాడు ఒక్కరోజే కాకుండా ప్రతీరోజు మహిళలను గౌరవించాలని కొత్తగూడెం మున్సిపల్ చైర్‌పర్సన్ కాపు సీతాలక్ష్మీ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు 30వ వార్డు కౌన్సిలర్ నేరెళ్ల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా జరిగాయి. ముఖ్య అతిథిగా పాల్గొన్న ఆమె కేక్ కట్ చేశారు. చెల్లిగా, అక్కగా, తల్లిగా, భార్యగా, తనయగా జీవితంలో ఎన్నో పాత్రలు పోషించేది ఒక మహిళ మాత్రమేనని అన్నారు. అటువంటి మహిళను ప్రతీ ఒక్కరూ గౌరవించాల్సిన అవసరం ఉందని చెప్పారు. ఈ సందర్భంగా ఆశా వర్కర్లను, అంగన్‌వాడీలను, ఆర్‌పీలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు రూప, భవాని, ఆర్‌పీ శారద, ఆశావర్కర్ భాగ్య, వార్డు ఏఎన్ఎం, మున్సిపాలిటీ శానిటేషన్ వర్కర్లు నర్సమ్మ, కుమారమ్మ, వార్డు మహిళలు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవం

కొత్తగూడెం, మార్చి 8 - (ప్రభాతవార్త):



కొత్తగూడెంలోని అమృత ఆస్పత్రి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఉత్తమ ప్రతిభ కనబర్చిన ఉద్యోగులను సన్మానించారు. షీటీం ఎస్సై రమాదేవి ముఖ్య అతిథిగా పాల్గొని కేక్ కట్ చేశారు. డెంటల్ సర్జన్ డాక్టర్ కవిత, డాక్టర్ జయ సేవలను కొనియాడారు. వారిని సన్మానించారు. ఈకార్యక్రమంలో డాక్టర్ బాబురావు, సిబ్బంది సాయి, వెంకటేష్, గోపీ పాల్గొన్నారు.

## పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవం

లక్ష్మీదేవిపల్లి, మార్చి 8 - (ప్రభాతవార్త):



లక్ష్మీదేవిపల్లి పోలీస్ స్టేషన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ట్రైనీ ఐపీఎస్ విక్రాంత్‌కుమార్ సింగ్ పాల్గొని మహిళా సిబ్బంది కే.రాణి, వి.రమణి, జి.స్వాతిలను సన్మానించారు. మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ ఆర్.వెంకటేశ్వర్లు, ఎస్సై రమణారెడ్డిలు పాల్గొన్నారు.

## పెద్దమ్మతల్లి ఆలయంలో పూజల్లో పాల్గొన్న కొత్వాల



పాల్వంచ అర్బన్, మార్చి 8 - (ప్రభాతవార్త):
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పెద్దమ్మతల్లి దేవాలయంలో డీసీఎంఎస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకుడు కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. జగన్నాథపురంలోని అమ్మవారి దేవాలయంలో, లక్ష్మీదేవిపల్లిలోని బ్రహ్మంగారి దేవాలయంలో కొత్వాలతో పాటు పలువురు ప్రజా ప్రతినిధులు పూజలు చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ బరపటి వాసుదేవరావు, పెద్దమ్మతల్లి ఆలయ ఈవో రజనీకుమారి, దేవస్థానం అధ్యక్షుడు మహిపతి రామలింగం, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, చింత నాగరాజు, సందుపట్ల శ్రీనివాసరెడ్డి, మాలోత్ సువాలి, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, మంతపురి రాజుగౌడ్, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, బ్రహ్మచారి, కామాచారీలు పాల్గొన్నారు.

## పెద్దమ్మగుడిలో రుద్రహోమం



పాల్వంచ, మార్చి 8 - (ప్రభాతవార్త):
మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని పాల్వంచ మండలంలోని జగన్నాథపురం - కేశవాపురం గ్రామాల మధ్యన ఉన్న



పెద్దమ్మగుడిలో రుద్రహోమం జరిగింది. ఆలయ ఆవరణలోని యాగశాలలో మేళతాళాలతో, వేద మంత్రాలతో అమ్మవారి, స్వామివారి ఉత్సవమూర్తులను దేవాలయం నుంచి యాగశాలకు తీసుకొచ్చారు. మంటపారాధన, గణపతి పూజలు చేశారు. ఈ హోమంలో ఆరుగురు దంపతులుగా పాల్గొని పూజలు చేశారు. ఆలయ ఈవో రజినికుమారి, ఆలయ ధర్మకర్తల మండలి సభ్యులు పాల్గొన్నారు.

## చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవం



చుంచుపల్లి, మార్చి 8 - (ప్రభాతవార్త):
చుంచుపల్లి పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. ఎస్సై ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో మహిళా కానిస్టేబుల్ స్వాతిని సన్మానించారు. శుభాకాంక్షలు తెలిపారు. ప్రతీ మహిళ ఆర్థికంగా బలపడాలని, సమాజంలో గౌరవంగా బ్రతకాలని, మహిళలందరి ముఖంలో చిరునవ్వు ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.




## రానున్న కాలంలో మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటుంది



పాల్వంచ, మార్చి 8 - (ప్రభాతవార్త):
రానున్న కాలంలో మహిళలకు కాంగ్రెస్ ప్రభుత్వంలో ప్రాధాన్యత ఉంటుందని, చట్టసభల్లో మహిళలకు 33 శాతం రిజర్వేషన్లు కల్పిస్తారని



పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు నూకల రంగారావు అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా పాల్వంచ ప్రభుత్వ ఆస్పత్రిలో, పట్టణ పోలీస్ స్టేషన్‌లో మహిళా దినోత్సవాన్ని నిర్వహించారు. మహిళా పోలీస్ సిబ్బంది, వైద్యులు, సిబ్బందిని సన్మానించారు. డాక్టర్ నిశిత, నర్సింగ్ సూపరింటెండెంట్ లక్ష్మీ, దేవి, శారద, స్వర్ణ, దుర్గ, సిస్టర్స్, శానిటేషన్ మహిళా సిబ్బందికి పుష్పగుచ్ఛాలు అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సోమరాజుదొర, కాంగ్రెస్ నాయకులు మనోహర్, బద్ది కిషోర్, కొమ్రరాజు విజయ్, బీఎన్ చారి, రాముునాయక్, పేటేటి నరేష్, పైడిపల్లి దుర్గ, మహేష్, సాంబయ్య, హుస్సన్ నాయక్, లింగ్యా నాయక్, సేవాలాల్ తదితరులు పాల్గొన్నారు.

## పలు ఆలయాల్లో పూజలు చేసిన కొత్వాల



పాల్వంచ, మార్చి 8 - (ప్రభాతవార్త):
మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా పాల్వంచలోని పలు దేవాలయాల్లో ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు ప్రత్యేక పూజలు చేశారు. శుక్రవారం పాల్వంచ పట్టణం పరిధిలోని చింతలచెర్వు కట్ట వద్దన శ్రీ ఆత్మలింగేశ్వర స్వామి దేవాలయంలో, గట్టాయిగూడెంలోని అభయాంజనేయస్వామి దేవాలయం, శివాలయంలో, శ్రీనివాసకాలనీ గుట్టమీద ఉన్న శివాలయంలో, అయ్యప్పస్వామి ఆలయ ప్రాంగణంలోని శివాలయంలో కొత్వాల పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆయా దేవాలయాల నిర్వాహకులు కొత్వాలను సన్మానించారు. ఈ కార్యక్రమంలో పాల్వంచ జెడ్పీటీసీ బరపాటి వాసుదేవరావు, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొండం వెంకన్న, పట్టణ బీఆర్ఎస్ అధ్యక్షుడు మంతపురి రాజుగౌడ్, ఎస్‌వీఆర్‌కే ఆచార్యులు, కందుకూరి రాము, పులి సత్యనారాయణ, తౌడోజు బ్రహ్మచారి, దొంతోజు కామాచారీలు పాల్గొన్నారు.

# ఈశ్వరా.. పరమేశ్వరా..

**తీర్థాల సంగమేశ్వరుడు, కూసుమంచి గణపేశ్వరాలయాలను సందర్శించిన దయాకర్ రెడ్డి దంపతులు**

**నియోజకవర్గ ప్రజలందరిని చల్లగా చూడాలని ప్రత్యేక పూజలు**

**ఖమ్మం రూరల్, మార్చి 08, ప్రభాతవార్త**

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని పాలేరు నియోజకవర్గంలోని పలు శైవ క్షేత్రాలను తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంపు కార్యాలయ ఇన్‌ఛార్జి తుంబూరు దయాకర్ రెడ్డి దంపతులు శుక్రవారం దర్శించుకున్నారు. ఖమ్మం రూరల్ మండలంలోని తీర్థాలోని సంగమేశ్వరుని ఆలయం, కూసుమంచిలోని గణపేశ్వరాలయం, జక్కేపల్లిలోని బాల కోటేశ్వరస్వామి ఆలయాలను సందర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. వేద పండితుల ఆశీర్వచనాలు అందుకున్నారు. కూసుమంచిలో శివలింగానికి పాలాభిషేకం చేసి భక్తుల కోసం ఏర్పాటు చేసిన మజ్జిగ పంపిణీ కేంద్రాన్ని ప్రారంభించారు. ఆ తర్వాత నియోజకవర్గంలోని పలు శివాలయాలను సందర్శించి నియోజకవర్గ ప్రజలంతా సుఖ సంతోషాలతో ఉండాలని ఆ పరమేశ్వరుని మొక్కుకున్నారు. మంత్రి పొంగులేటి ప్రత్యేక శ్రద్ధతో అన్ని ఆలయాల వద్ద విస్తృత ఏర్పాట్లు చేయించారని దయాకర్ రెడ్డి తెలిపారు. భక్తులు పుణ్య స్నానాలు ఆచరించేలా నీటి కొరత లేకుండా చర్యలు చేపట్టారని అన్నారు. జాతరలో లోటుపాట్లు తలెత్తకుండా సంబంధిత అధికారులతో సమీక్షిస్తున్నారని వివరించారు. భక్తులంతా సంతోషంగా స్వామివారిని దర్శించుకుని సురక్షితంగా ఇళ్లకు చేరుకోవాలని సూచించారు. దయాకర్ రెడ్డి వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు పాల్గొన్నారు.





## భట్టివిక్రమార్క, నందిని దంపతులు ప్రత్యేక పూజలు

**జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం ఉండకూడదు**

**అధికారులకు భట్టి ఆదేశం**

**తల్లాడ(వైరారూరల్), మార్చి08, ప్రభాతవార్త**

వైరా మండల స్నానాల లక్ష్మీపురం గ్రామంలో శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా డిప్యూటీ సిఎం మల్లు భట్టీవిక్రమార్క, నందిని దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు. విక్రమార్క దంపతులకు అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. పట్టు వస్త్రాలు సమర్పించారు. అనంతరం మహాశివరాత్రి సందర్భంగా జరిగే జాతర ఉత్సవాలను పుణ్యస్నానాలు జరిగే ప్రాంతాన్ని భట్టీవిక్రమార్క సందర్శించారు. జాతరలో భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా చూడాలని అధికారులు ఆదేశించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రజలకు ప్రపంచవ్యాప్తి తెలుగు ప్రజలకు మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ రాష్ట్రం శివుని అనుగ్రహంతో ఎంత అభివృద్ధి జరగాలని ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని, ప్రతిఒక్కరూ భక్తిభావంతో పూజించి అభివృద్ధి చెందాలని కోరారు. మహాశివరాత్రి రోజున శివుని పూజించడం అభిషేకాలు నిర్వహించడం ఎంతో శుభప్రదం అని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో డిసిసి అధ్యక్షులు పువ్వాడ దుర్గాప్రసాద్, నూతి సత్యనారాయణ, రామలింగేశ్వరస్వామి దేవాలయం చైర్మన్ చింతనిప్పు రాంబాబు, మల్లు రామకృష్ణ, నూతి వెంకటేశ్వరరావు, మచ్చా బుజ్జి, శీలం వెంకటనర్సిరెడ్డి, ఏదునూరి సీతారాములు, దాసరి దానియేలు, దొడ్డా పుల్లయ్య, శ్రీరామనేని తిరుపతిరావు, బుద్దా కనకరత్నం, వెంపటి నాగేశ్వరరావు, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.



## ఘనంగా శివరాత్రి పర్వదినం

**అభిషేకాల్లో పాల్గొన్న మంత్రి తుమ్మల**

**దమ్మపేట, మార్చి 08 ప్రభాతవార్త**

మహాశివరాత్రిని పురస్కరించుకొని మండలంలో పలు శివాలయాలు భక్తులతో శుక్రవారం కిటకిటలాడాయి. మండల కేంద్రం దమ్మపేటలోని అన్నపూర్ణసమేత విశ్వేశ్వర స్వామి ఆలయంలో, వడ్లగూడెంలో స్వయంభుగా వెలసిన దుర్గామల్లేశ్వరస్వామి గట్టు ఆలయంలో, గుర్వాయిగూడెం గ్రామ సమీపంలో గల కాకతీయుల కాలంనాటి అతి పురాతనమైనటువంటి దుర్గేశ్వరస్వామి ఆలయం, దమ్మపేటలోని గాయత్రీ ఆశ్రమంలో గల అరుణాచలేశ్వరస్వామి వారి ఆలయంలో అనేక మంది భక్తులు తెల్లవారుఝామునుండే ఆలయాల సన్నిధికి చేరుకొన్నారు. దీంతో ఆలయాల వద్ద భక్తులతో కోలాహలం నెలకొంది. భక్తులు శివనామస్మరణతో ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. పలువురు భక్తులు ఉపవాసాలు ఆచరించి భోలాశంకరుడికి ప్రత్యేక పూజా కార్యక్రమాలు జరపడం జరిగింది. గుర్వాయిగూడెం ఆలయానికి పెద్ద సంఖ్యలో భక్తులు చుట్టుపక్కల గ్రామాల నుండి వచ్చి స్వామివారిని దర్శించుకొని పూజలు చేశారు. అనంతరం ఆలయాల్లో శివకల్యాణ మహోత్సవానికి ఏర్పాట్లు చేశారు.

**అభిషేకాలు నిర్వహించిన మంత్రి తుమ్మల:**

మండల పరిధిలోని ముష్టిబండ సమీప శ్రీ భువనసుందరి సమేత దుర్గామల్లేశ్వర స్వామి దేవాలయంలో తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు శుక్రవారం తెల్లవారుజామున ప్రత్యేక అభిషేకాలు జరిపారు. స్వామివారిని దర్శించుకున్న తుమ్మల ప్రత్యేక పూజలు చేశారు. ఆయనతో పాటు నియోజకవర్గ నాయకులు పలువురు పాల్గొన్నారు.

# సమన్వయ లోపం .. భక్తుల పాలిట శాపం

**-ప్రణాళిక లేని పనులతో భక్తులకు అవస్థలు**

**-భక్తుల ఆగ్రహానికి గురైన పోలీసు శాఖ**

**-మోతెగడ్డలో భక్తులకు సౌకర్యాల కల్పనలో యంత్రాంగం విఫలం**

**-కంటికి కానరాని కార్యనిర్వహణాధికారి**





-సమన్వయ లోపం .. భక్తుల పాలిట శాపం

**బూర్గంపహాడ్/భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

పవిత్ర గోదావరి నది మధ్యలో మోతెగడ్డ (బూర్గంపహాడ్) దివిలో వెలసిన శ్రీభద్రకాళి సమేత వీరభద్రస్వామి గిరిజనుల ఇలవేల్పుగా కొలుస్తుంటారు. గౌతమీ నదిలో వెలసిన వీరభద్రుని ఆలయానికి శివరాత్రి రోజున భక్తులు తెలంగాణ రాష్ట్రం నలుమూలలనుండే కాకుండా పక్కనే ఉన్న ఆంధ్ర, ఒడిస్సా, ఛత్తీస్‌ఘడ్, మహారాష్ట్ర రాష్ట్రాల తదితర ప్రాంతాల నుండి వస్తుంటారు. ఈ ద్వీపం చుట్టూ నీరు ఉన్నప్పటికి గౌతమీ నది ఎంత ఉధృతంగా ప్రవహిస్తున్నప్పటికి ఈ దీవంలోని ఆలయంలోకి చుక్కనీరు కూడా రాకపోవడం విశేషం. ఈ ద్వీపం గోదావరి పెరుగుతుంటే దానికి అనుగుణంగా ఎత్తు పెరుగుతుందని, ఇది వీరభద్రుని మహత్యమని భక్తుల విశ్వసిస్తారు. శివరాత్రి పర్వదినాన మాత్రమే వీరభద్రస్వామి స్వామివారి దర్శనభాగ్యం కలుగుతుంది. ఈ తరుణంలో అధిక సంఖ్యలో భక్తులు స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.

శివరాత్రి రోజున వివిధ ప్రదేశాల్లో నుండి భక్తులు అధిక సంఖ్యలో వస్తుంటారని ఆర్టీసీ డిపో అధికారులు సైతం మోతెగడ్డకు ప్రత్యేక బస్సులు కేటాయించి సర్వీసులు నడుపుతుంటారు. అటువంటి మోతెగడ్డ దేవాలయంలో భక్తులు సౌకర్యాల కల్పనలో అధికారులు పూర్తిగా విఫలం అయ్యారనే ఆరోపణలు వినిపిస్తున్నాయి.

దేవాదాయ అధికారులకు, పోలీసు శాఖ అధికారులకు సమన్వయం లేకపోవడంతోనే నానా అవస్థలు పడ్డామని భక్తులు పేర్కొంటున్నారు. ప్రతి యేడు స్వామి వారి దర్శనార్థం వచ్చే భక్తుల అంచనా మేరకు ఒక ప్రణాళిక బద్ధంగా అధికారులు ముందుకు పోవాల్సి ఉంది. భక్తులందరు సులువుగా దర్శనం చేసుకునేందుకు కొబ్బరికాయలు కొట్టే స్థలం వేరు చోట, స్వామి వారి సన్నిధానం చుట్టూ దర్శనానికి క్యూలైన్‌లలో వెళ్ళేందుకు రోప్ త్రాడుతో భక్తులను అదుపు చేయడం వంటి చర్యలేమి దేవస్థాన సమీపంలో కనపడ లేదు. ఒకటే క్యూలైన్‌లో భక్తులు తోసుకుంటూ వెళ్తున్నా కొబ్బరి కాయలు ధ్వజస్థంం ఎదురుగానే కొడుతుండడంతో దర్శనానికి వెళ్ళే వారు, కొబ్బరికాయలు కొట్టే వాళ్ళకు మధ్య తోపులాట జరిగి భక్తుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. కొందరు భక్తులు తోసుకుంటూ మరి వెళ్ళి ఉన్న ఒక్క క్యూలైన్‌లో మధ్యలో దూరడం వంటివి చేశారు. మరికొందరు భక్తులు దర్శన ప్రవేశం ద్వారం నుండి కాకుండా దర్శనం అనంతరం బయటకు వెళ్ళే దారి గుండా దర్శనానికి రావడంతో గర్భాలయం ముందు భక్తుల తోపులాటలు సైతం జరిగాయి. ఇటువంటి ఘటనల వలన చిన్నపిల్లలతో, వృద్ధులతో క్యూలైన్‌లలోనే ఉన్న భక్తులు గంటల తరబడి వేచి ఉండాల్సిన పరిస్థితులు నెలకొన్నాయి.

వేసవి తాపానికి గురై ఉక్కిరిబిక్కిరికి లోనయ్యారు. తోపులాట జరుగుతున్నప్పుడు స్పందించిన పోలీసులు అదుపు చేయాల్సింది పోయి భక్తులపై విరుచుకుపడడంతో భక్తులు సైతం పోలీసులపై మాటలయుద్దానికి దిగారు. మీరు సరిగ్గా విధులు నిర్వహించకపోవడం మూలంగానే క్యూలైన్‌లో గంటల తరబడి వేచి ఉన్నామని, మధ్యలో కొందరు క్యూలైన్ పద్దతిలో కాకుండా మధ్య దూరి వెళ్ళి దర్శనం చేసుకుంటుంటే ఏమీ చేస్తున్నారని పోలీసులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అధికారుల సమన్వయం లోపంతోనే ఇటువంటి సంఘటనలు నెలకొంటున్నాయని మండిపడ్డారు. ముందుగా భక్తుల రద్దీని అంచనాలు వేసి ఆ మేరకు ఏర్పాట్లు చేయాల్సి ఉండగా ప్రతి సంవత్సరం కొత్తగా విధులు నిర్వహిస్తున్నట్లు ఏదో ఉన్నతాధికారులు డ్యూటీలు కేటాయించారు ... ఇక్కడి వచ్చి విధులు నిర్వహిస్తున్నాం అన్న చందంగా ఎవరికి వారు పట్టీపట్టనట్లుగా విధులు నిర్వహిండంతో సామాన్య భక్తులు ఉక్కిరిబిక్కిరికి లోనయ్యారని దుయ్యబట్టారు. గంటల తరబడి సేపు వేసవితాపానికి తట్టుకోలేకపోతున్నామని, సుదూర ప్రాంతాల నుండి వచ్చామని, పిల్లలు సైతం తట్టుకోలేకపోతున్నారని, కొందరు మహిళలు ఉపవాస దీక్షలో ఉన్నారని త్వరగా దర్శనం భాగ్యం కల్పించాల్సిందిగా విధుల్లో అధికారులను వేడుకున్నారు. దర్శనానంతరం మంచినీటి ప్యాకెట్ల పంపిణీ, మరుగుదొడ్ల నిర్వహణ వంటి మౌళిక సౌకర్యాలు ఏపి ప్రదేశాల్లో నిర్వహిస్తున్నారో ప్రచారం చేయడంలో సైతం అధికారులు విఫలం అయ్యారని మండిపడ్డారు.

**-కంటికి కానరాని కార్యనిర్వహణాధికారి**

అధికారుల వ్యవహారాన్ని ఫిర్యాదు చేద్దాం .. భక్తుల రద్దీ దృష్ట్యా తమ వంతు సలహాలు, సూచనలు ఇద్దామని కార్యనిర్వహణాధికారి కోసం భక్తులు వెతకసాగారు. ఇంత పెద్ద మహోత్సవానికి, ఇన్ని వేల సంఖ్యలో వస్తున్న భక్తుల రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ సిబ్బందిని అప్రమత్తం చేసే కార్యనిర్వహణాధికారే కంటికి కానరావడం లేదని భక్తులు ముక్కున వేలేసుకున్నారు. ఈ విషయంపై తక్షణమే ఉన్నతాధికారులు దృష్టి సారించి విధులలో అలసత్వం వహించిన అధికారులపై చర్యలు తీసుకుని, ప్రతి యేడు వస్తున్న భక్తుల రద్దీని అంచనా వేసి మౌళిక సదుపాయాలు, సులువుగా దర్శనం జరిగేందుకు సౌకర్యాలు కల్పించాలని భక్తులు కోరుతున్నారు.

# వైభవంగా శివపార్వతుల కళ్యాణం

## కన్నులపండువగా ఎదుర్కోలు ఉత్సవం

**ఖమ్మం కల్చరల్,మార్చి8 ప్రభాతవార్త:**



మహాశివరాత్రి సందర్భంగా శివపార్వతుల కళ్యాణాన్ని శుక్రవారం రాత్రి అంగరంగ వైభవంగా నిర్వహించారు. కళ్యాణం కోసం ఉత్సవ విగ్రహాలను ప్రత్యేకంగా అలంకరించి పట్టు వస్త్రాలు సమర్పించారు. గుంటు మల్లేశ్వరస్వామి వారికి పట్టువస్త్రాలను భక్త బృందం ఉపాధ్యక్షులు పసుమర్తి రాంమోహన్‌రావు స్వగృహం నుండి ,ముత్యాల తలంబ్రాలను ధర్మకర్త మండలి సభ్యులు ఆత్మకూరి వెంకటరామారావు స్వగృహం నుంచి తలపై మోస్తు విద్యుత్ వెలుగుల మధ్య మంగళవాయిద్యాలతో ,భక్తుల కోలాటాలతో దేవాలయానికి తీసుకొచ్చారు. అత్యంత వైభవంగా ఆలయంలోని ప్రత్యేక వేదికపై ఎదుర్కోలు ఉత్సవం ఘనంగా నిర్వహించారు. అనంతరం అర్చకులు శ్రీభ్రమరాంబ సమేత గుంటు మల్లేశ్వరస్వామి కళ్యాణ మహోత్సవాన్ని కళ్యాణ వేదికపై వైభవంగా నిర్వహించారు. లోక కళ్యాణార్థం శివరాత్రి పర్వదినాన ఈ ఆది దంపతుల కళ్యాణాన్ని పలు ఆలయాల్లో కమనీయంగా నిర్వహించారు. అరుణాచలేశ్వర స్వామి దేవాలయం, అన్నపూర్ణ కాశీశ్వర దేవాలయంలో స్వామిశివాలయాలల్లో కళ్యాణం కన్నుల పండ ుగగా జరిగింది. బ్రాహ్మణ బజార్‌లోని రామ లింగేశ్వరస్వామి ఆలయంలో ,శ్రీరామ చంద్రుల శంకరమఠంలో శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిపారు. భక్తులు కళ్యాణ పీఠాలపై కూర్చోని కళ్యాణాన్ని జరిపించారు.

### రాత్రంతా జాగరణే..

మహా శివరాత్రి నాడు రాత్రంతా జాగరణ చేసి భక్తులు తమ శివభక్తిని చాటుకున్నారు. శైవక్షేత్రాల్లో శివుణ్ణి తలుచుకుంటూ జాగరణ చేశారు. నియమ నిష్టలతో ఉపవాసాలు ఉండి భక్తిశ్రద్ధలతో జాగరణలో పాల్గొన్నారు. దేవాలయాల్లో భజనలు,ఆధ్యాత్మిక నృత్య ప్రదర్శనలు అలరించాయి.

# అబ్జల్‌హసన్ బదిలీ నిలుపుదల

## రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ

**ఖమ్మం లీగల్,మార్చి8,ప్రభాతవార్త:**



ఖమ్మంలో సర్వే ల్యాండ్ రికార్డ్స్ ఏడి కార్యాలయంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న అబ్జల్ హసన్‌ను ఇటీవల ములుగుజిల్లాకు బదిలీ చేస్తూ ఆశాఖ డైరెక్టర్ నవీన్‌రెడ్డి ఉత్తర్వులు జారీ చేశారు. ఈ మేరకు ఆయన విధుల నుండి రిలివ్ చేస్తూ ఖమ్మం ఏడి నర్సింహమూర్తి ప్రొసిడింగ్స్ ఇచ్చారు.ఖమ్మానికి చెందిన కె.రాంమోహన్‌రావు వివిధ ఆరోపణల నేపథ్యంలో ఆశాఖ కమీషనర్‌కు ఫిర్యాదు చేయడంతో అబ్జల్‌హసన్‌పై బదిలీ వేటు పడింది. దీన్ని సవాల్ చేస్తూ హైకోర్టును ఆశ్రయించాం.ఈ మేరకు ప్రాథమిక విచారణ కూడా జరపకుండా అడ్రస్ లేని వ్యక్తి చేసిన ఆరోపణలపై కోర్టును ఆశ్రయించారు.కోర్టులో పిటిషనర్ తన న్యాయవాది ఎం.ప్రతిఖరెడ్డి ద్వారా రా జ్యాంగంలోని 226 ప్రకారం పిటిషన్‌ను దాఖలు చేశారు. అపడవిట్‌లో పేర్కొన్న పరిస్థితుల్లో సుప్రిం కోర్టులో రూల్స్‌కు వ్యతిరేకంగా చట్టవిరుద ్ధంగా ఏకపక్షంగా ఉందని ఫిర్యాదుల్లో పేర్కొన్నారు.రాజ్యాంగ విరుద్ధమైన సహజ నా ్యయం సూత్రాలను ఉల్లంఘిస్తూ గుర్తు తెలియని వ్యక్తులు ఇచ్చిన దరఖాస్తుపై బదిలీ నిలుపుదల జరిగింది. ఖమ్మంజిల్లా (టిఎన్‌జివో) అధ్యక్షులు షేక్ అబ్జల్‌హసన్ బదిలీని నిలుపుదల చేస్తూ రాష్ట్ర హైకోర్టు ఉత్తర్వులు జారీ చేసింది.దీంతో తనకు జరిగిన అన్యాయంపై కోర్టును ఆశ్రయించిన పిమ్మట జారీ చేసిన ఉత్తర్వులు ప్రతిని అబ్జల్‌హసన్ శుక్రవారం పత్రికలకు విడుదల చేశారు.

# అంగరంగ వైభవంగా శివపార్వతుల కళ్యాణం

**ఖమ్మంరూరల్, మార్చి8, ప్రభాతవార్త:-**



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస ్కరించుకొని శుక్ర వారం రాత్రి శివపార్వతుల కళ్యాణం అంగరంగ వైభవంగా అత్యంత భక్తి శ్రద్ధలతో నిర్వహించారు.ఖమ్మంరూరల్‌మండల పరిధిలోని టిఎన్ జివోస్ ఏదులాపురం కాలనీలో ఏంచేసి ఉన్నా శ్రీభ్రమరాంభిక సమేత అమరలింగేశ్వర స్వామి శ్రీసీతారామ చంద్రస్వామి శ్రీవిఘ్నేశ్వరజ్ఞా నసరస్వతి దేవి అమ్మవార్ల ఆలయ సముదాయ ప్రాంగణంలో కళ్యాణం ప్రొద్దున జరిపించారు. ఆలయ కమిటి చైర్మన్ ఏలూరి శ్రీనివాసరావు కన్వీనర్ కోలా రాంబాబు ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మహిళలు ఆలయ కమిటి నిర్వాహకులు పాల్గొన్నారు.అనంతరం అన్నదానం నిర్వహించి భక్తులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా నీటి సదుపాయం కల్పించారు.

# తెలంగాణ శ్రీ చైతన్య డైరెక్టర్‌కు అరుదైన గౌరవం

**విద్యావిభాగం, మార్చి8, ప్రభాతవార్త:-**



అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఎండి,సిఈవో మణిమేఖలచే ముంబాయిలో నిర్వహించిన వేడుకల్లో ప్రముఖ మహిళా ఎంటర్‌ప్రెన్యూర్ తెలంగాణ శ్రీ చైతన్య విద్యాసంస్థల డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్యకు సన్మానం జరిగింది. దేశ వ్యాప్తంగా వివిధ రంగాలలో ప్రసిద్ధిచెందిన కేవలం 34 మంది మహిళలలో శ్రీవిద్య ఒకరు కావడం అరుదైన గౌరవం. తెలంగాణ స్కూల్, కాలేజి విద్యా రంగంలో ఒక విప్లవాత్మకమైన మార్పును తీసుకొచ్చి ఎంతో మంది విద్యార్థులను ఉన్నత స్థాయి వ్యక్తులుగా నిలపడంతో తెలంగాణ శ్రీ చైతన్య డైరెక్టర్ మల్లెంపాటి శ్రీవిద్య పాత్ర ఎంతో ఉంది. ఖమ్మంలో ఒక బ్రాంచిగా ప్రారంభమైన శ్రీ చైతన్య నేటికి తెలంగాణ రాష్ట్రమంతటా 100కు పైగా విద్యార్థులతో 10వేల మందికి పైగా ఉద్యోగస్తులతో దినదిన ప్రవర్ధమానవుతున్నది. పట్టుదల, అంకితబావం, నిరంతర కృషితో ఆమె మహిళాశక్తికి ఒక ఉదాహరణగా,ప్రేరణగా నిలిచి తమ సంస్థతో తెలంగాణ ఖ్యాతిని జాతీయ స్థాయిలో నిలపడం వలన ఆమెకు ఈ అరుదైన గౌరవం లభించింది.ముంబై నారిమన్ పాయింట్లోని జంపెడ్ బాబా థియేటర్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.

# మాదిగలకు ఇచ్చిన హామీని అమలు చేయండి

## ఎన్నికలకు ముందే ఎస్సీ వర్గీకరణ చేపట్టాలి

## మాదిగహక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ

**ఖమ్మం,మార్చి8,ప్రభాతవార్త:**




దేశ ప్రధాని నరేంద్రమోడీ మాదిగలకు ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని, వచ్చే పార్లమెంట్ ఎన్నికలకు ముందే ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలని తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులు కొరిపల్లి శ్రీనివాస్ మాదిగ డిమాండ్ చేశారు. తెలంగాణ మాదిగ హక్కుల దండోరా వ్యవస్థాపక అధ్యక్షులు జన్ను కనకరాజు మాదిగ,జాతీయ అధ్యక్షులు వేముల బలరాం మాదిగ నన్ను గుర్తించి తెలంగాణ మాదిగ హక్కుల దండోరా రాష్ట్ర అధ్యక్షులుగా ఏకగ్రీవంగా ఎన్నుకున్నందుకు వారికి కృతజ్ఞతలు తెలిపారు.ఎస్సీల ఎ.బి.సి.డి వర్గీకరణ పార్లమెంటులో చట్టబద్ధత కల్పించడానికి నేషనల్ కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి తక్షణమే చర్య తీసుకోవాలని, రేవంత్‌రెడ్డి ఇచ్చిన హామీ ప్రకారంగా దళితులకు 12లక్షల డా.బి.ఆర్.అంబేద్కర్ అభయహస్తం పథకం ద్వారా ప్రతి దళిత కుటుంబానికి ఇవ్వాలని తెలంగాణ రాష్ట్రంలో అన్ని రాజకీయపార్టీలు మాదిగలకు 2పార్లమెంటు స్థానాలు కల్పించాలని, తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత మాల కులస్తులకు మూడు క్యాబినెట్ మంత్రి పదవులు కేటాయించి మాదిగలకు అన్యాయం చేశారని అన్నారు.ఈ కార్యక్రమంలో తెలంగాణ మాదిగ హక్కుల దండోరా,మహిళా సమైక్యరాష్ట్ర కన్వీనర్ బెల్లంకొండ శ్యామల మాదిగ, రాష్ట్ర ఉపాధ్యక్షులు పాడిశాల వెంకన్న మాదిగ, ఖమ్మంజిల్లా అధికార ప్రతినిధి కోటేశ్వరరావు, ప్రచారకార్యదర్శి వీరస్వామి,స్టూడెంట్ ఆర్గనైజేషన్ జిల్లా అధ్యక్షులు కొండపల్లి మధు మాదిగ, పాలేరు నియోజకవర్గకో-ఇంచార్జ్ కొర్ని వెంకటనారాయణ, మధిర నియోజకవర్గ ఇంచార్జ్ బొడ్డు వెంకయ్యబాబు, వైరా నియోజకవర్గ ఇంచార్జ్ సంద్రు వెంకన్న నాయకులు,ప్రకాష్‌బాబు మాదిగ,భద్రయ్య తదితరులు పాల్గొన్నారు.




# మాజీ ఎమ్మెల్సీ బాలసాని, నగర మేయర్ ప్రత్యేక పూజలు

**కార్పొరేషన్, మార్చి 8, ప్రభాతవార్త:-**



మహాశివరాత్రి సందర్భంగా తీర్థాల శ్రీసంగమేశ్వర స్వామి దేవాలయంలో మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మినారాయణ, ఖమ్మం నగర మేయర్ కుటుంబ సభ్యులతో కలిసి దర్శనం చేసుకున్నారు. అనంతరం ఆలయ కమిటి వారు మర్యాదపూర్వకంగా శాలువాతో సత్కరించి పూజలు చేశారు.ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ అకేరు,మున్నేరు,బుగ్గేరు ఈ మూడు నందుల సంగమం అని వారు తెలియజేశారు. ఇది చాలా పురాతనమైన దేవాలయం అని హిందువుల ముఖ్యమైన పండుగలలో శివరాత్రి ఒకటి అని వారు తెలియజేశారు.మహాశివరాత్రి పండుగ నాడు శివునికి కేవలం నీటితో అభిషేకం చేస్తే పరమానందం కలుగుతుందని మహాశివరాత్రి రోజున భక్తులందరు ఉపవాసం ఉంటారని వారు తెలిపారు.మహాశివరాత్రి రోజున ఉపవాసం ఉండి శివలింగానికి పూజలు చేస్తే శివుడు సంతోషిస్తాడని ప్రజలు నమ్ముతారు.మహాశివరాత్రి సందర్భంగా ఖమ్మంనగర ప్రజలందరికి మహాశివరాత్రి శుభాకాంక్షలు తెలిపారు.

# న్యూవిజన్‌లో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**విద్యావిభాగం, మార్చి8, ప్రభాతవార్త:-**



నగరంలోని న్యూవిజన్ పాఠశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించినట్లు పాఠశాల ప్రిన్సిపల్ శ్రీ అబాద్ అలీ తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాలలో పనిచేస్తున్న మహిళా ఉపాధ్యాయునులను ఇతర మహిళా సిబ్బందిని ఘనంగా సత్కరించారు.ఈ సందర్భంగా నిర్వహించిన కార్యక్రమంలో వారు మాట్లాడుతూ సృష్టికి మూలమైన స్త్రీ చేసే త్యాగాలు అమూల్యమైనవని తెలిపారు.ఈ కార్యక్రమంలో న్యూవిజన్ విద్యాసంస్థల డైరెక్టర్ సిహెచ్‌జి కె కార్తిక్ పాల్గొని ప్రసంగించారు.

# హరీష్‌రావు అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలి

## పిఆర్‌టియు ఆధ్వర్యంలో నల్లబ్యాడ్జీలతో నిరసన

**కార్పొరేషన్, మార్చి8,ప్రభాతవార్త:-**



పిఆర్‌టియు తెలంగాణ వ్యవస్థాపక అద్యక్షులు గాల్‌రెడ్డి హర్షవర్ధన్‌రెడ్డి ఆదేశానుసారం పిఆర్‌టియు ఉమ్మడి ఖమ్మంజిల్లా ఆధ్వర్యంలో శుక్రవారం ఎన్‌టిఆర్ సర్కిల్ వద్ద నల్లబ్యాడ్జీలతో మాజీమంత్రి హరీష్‌రావు అనుచిత వ్యాఖ్యలను వెంటనే ఉపసంహరించుకోవాలని కోరుతూ నిరసన కార్యక్రమాన్ని చేపట్టారు.ఈ సందర్భంగా పిఆర్‌టియు ఖమ్మంజిల్లా శాఖ అద్యక్షులు మట్టా శ్రీనివాసరావు మాట్లాడుతూ ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాలను చిన్నచూపు చూసి అబాసుపాలు అయిన సంఘటన మరవొద్దని, ఇలాంటి సంఘటనలు పునరావృత్తం అయితే భవిష్యత్తులో మీ పార్టీకి పుట్టగతులు ఉండవని హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో పిఆర్‌టియు ప్రధాన కార్యదర్శి కొమ్మినేని అనిల్‌కుమార్,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా శాఖ అధ్యక్షులు బొళ్ల సుధాకర్‌రెడ్డి, ప్రధాన కార్యదర్శి ఎండీ జావేద్‌మియా మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.




మణుగూరు
మణుగూరు క్రైం
పినపాక
అశ్వాపురం
కరకగూడెం

# శంభో శివ శంకర..

**-శ్రీ నీలకంఠేశ్వరుడి ఆలయంలో పోటెత్తిన భక్త జనం**

**-అత్యంత భక్త శ్రద్ధలతో పూజలు**



*పినపాక నియోజకవర్గం, ప్రభాతవార్త, మార్చి 8:*

మండలంలో మహాశివరాత్రి పండుగను ప్రజలు ఘనంగా జరుపుకున్నారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా అధిక సంఖ్యలో భక్తులు తరలి రావడంతో శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయాలు పోటెత్తాయి. ఆలయాలకు భారీ సంఖ్యలో తరలి వచ్చిన భక్తులు మహా శివుడిని దర్శించుకున్నారు. అత్యంత భక్తి శ్రద్ధలతో ప్రత్యేక పూజలు నిర్వహించారు. మణుగూరు పురాతన శ్రీ నీలకంఠేశ్వరుని ఆలయంలో, మణుగూరు ఏరియా పీవీ కాలనీ శ్రీ చంద్రమౌళీశ్వర ఆలయం, కొండాయిగూడెంలోని శ్రీ మహా శైవ క్షేత్రంలో మహా శివరాత్రి ఉత్సవాలు ఘనంగా నిర్వహించారు. శుక్రవారం తెల్లవారు జాము నుంచే భక్తులు పెద్ద ఎత్తున గోదావరికి తరలి వెళ్లి పుణ్య స్నానాలు ఆచరించి అక్కడి నుండి శివాలయాలకు వెళ్లి మహా శివుడిని దర్శించుకున్నారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలు, అర్చనలు, శివలింగ పూజలు నిర్వహించారు. పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మణుగూరు శ్రీనీలకంఠేశ్వరుని ఆలయాన్ని సందర్శించి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆయా ఆలయాల వద్ద ఆలయ కమిటీల నిర్వాహకులు భక్తులకు ఎలాంటి ఇబ్బందులు ఎదురవకుండా ప్రత్యేకంగా ఏర్పాట్లు చేసి అన్ని సౌకర్యాలు కల్పించారు. మణుగూరు పోలీసు శాఖ ఆధ్వర్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా మణుగూరు డిఎస్పీ వి.రవీందర్‌రెడ్డి పర్యవేక్షణలో సీఐ ఎస్.సతీష్‌కుమార్, ఎస్సై రాజేష్‌కుమార్ సిబ్బందితో బందోబస్తు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయాల కమిటీల నిర్వహకులు తదితరులు పాల్గొన్నారు.

## కొత్త పీకేఓసీ-2 సైట్ ఆఫీసులో సౌకర్యాలు కల్పించాలి

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 8 :*



సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీకేఓసీ-2 కొత్త సైట్ ఆఫీసులో ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అన్ని సౌకర్యాలు కల్పించాలని ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శుక్రవారం ఏరియా అధికారులతో కలిసి నూతన సైట్ ఆఫీసు సందర్శించి పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ బొగ్గు ఉత్పత్తిలో కీలకపాత్ర పోషిస్తున్న పీకేఓసీ-2 విస్తరణకు అనుగుణంగా ప్రణాళికలు సిద్ధం చేసుకుని అన్ని నిర్మాణాలు పూర్తి చేసుకోవడం శుభపరిణామం అన్నారు. ఖర్చుకు వెనుకాడకుండా ఉద్యోగులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా నూతన భవనాల సముదాయాలను ఏర్పాటు చేసుకోవడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు వి.కృష్ణయ్య, డి.వెంకటేశ్వర్లు, లక్ష్మీపతిగౌడ్, ఎస్.రమేష్, కె.వెంకట్రావ్, మదన్‌నాయక్, డి.శ్రీనివాస్, రాజేంద్రప్రసాద్, సీహెచ్ శ్రీనివాస్, ఏరియా కార్మిక సంఘాల నేతలు వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు తదితరులు పాల్గొన్నారు.

## మహిళలకు ఘన సన్మానం

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 8 :*




అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో శుక్రవారం స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం ప్రజా భవన్‌లో పలువురు మహిళా నాయకురాళ్లను ఘనంగా సన్మానించారు. తొలుత పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు మహిళలకు స్వీట్లు తినిపించి పుష్పగుచ్ఛం అందజేసి శాలువాతో ఘనంగా సన్మానించి మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## 15వ సామాజికతనిఖీ గ్రామసభ

*అశ్వాపురం,మార్చి08,ప్రభాతవార్త.*

మొండికుంట పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం ఎంపీటీసీ కమటం నరేష్ అధ్యక్షతన 15వ విడత సామాజిక తనిఖీ గ్రామసభ నిర్వహించారు.గ్రామసభకు ముఖ్య అతిథిగా ఎంపీపీ ముత్తినేని సుజాత హాజరయ్యారు.గ్రామసభలో ఉపాధి హామీ కూలీలకు కల్పించిన పని వివరాలు 2022.23సంవత్సరంలో చేసిన పనుల ఖర్చుల వివరాలపై చర్చించారు.మొండికుంటలో నిర్మించిన అమృత్‌సరోవర్ పనులలో లక్ష రూపాయలు కూలీలకు అధికంగా చెల్లించినట్లు గుర్తించగా,అమృతసరోవర్ పనులు జరిగి రెండు వర్షాకాలాలు పూర్తయ్యాయని ఇప్పుడు కొలతలు తీస్తే మట్టి పూడటంతో తేడాలు రావడం సహజమని ఈసీ విజయకుమారి వివరణ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ కో ఆప్షన్‌సభ్యులు షరీఫుద్దీన్ సామాజిక తనిఖీ బృందం సభ్యులు ఎస్ఆర్‌పీ జి రాజు డీఆర్‌పీ జి కృష్ణంరాజు పంచాయతీ కార్యదర్శి ప్రవీణ్ ఫీల్డ్ అసిస్టెంట్ పర్శిక భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహాశివరాత్రి మహోత్సవాలు

*అశ్వాపురం,మార్చి08,ప్రభాతవార్త.*



మహాశివరాత్రి ఉత్సవాలను శుక్రవారం చింతిర్యాలలోని దక్షణకాశీ త్రయోదశి జ్యోతిర్లింగక్షేత్రంలో అమ్మనాగనారాయణి ఆధ్వర్యంలో మల్లెలమడుగు మొండికుంట ఉమ్మడి పంచాయతీలలోని శ్రీభ్రమరాంభిక సమేత మల్లికార్జునస్వామి ఆలయంలో మల్లెలమడుగు పంచాయతీలోని శివాలయంలో ఘనంగా నిర్వహించారు.చింతిర్యాలలో ఏక ప్రాణ మఠంపై వెలసియున్న కాశీ విశ్వేశ్వరస్వామి శ్రీ రామభక్త ఆంజనేయస్వామి వారికి వేకువజామునుండే పంచామృతాభిషేకం పవిత్ర గోదావరినదిలో శివపార్వతులకు మంగళస్నానాలు ముత్తయిదువలతో గౌరీపూజ ఉదయం 10.08గంటలకు శివపార్వతుల కళ్యాణం ఘనంగా నిర్వహించారు .మల్లెలమడుగు మొండికుంటలోని ఆలయాలలో శుక్రవారం రాత్రి 8.00గంటలకు నెల్లిపాకబంజరలోని అభినవ శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయ పూజారి పరాంకుశం కృష్ణమాచార్యులు చేత శివపార్వతుల కళ్యాణం ఘనంగా జరిపించారు.ఈ సందర్భంగా ఆలయప్రదేశాలలో అన్నదాన సంతర్పణ నిర్వహించారు.మల్లెలమడుగు శివాలయంలో మొండి కుంటకు చెందిన మిట్టకంటి వెంకటరెడ్డి వసంత దంపతులు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.భక్తుల తాకిడితో ఆలయాలు కిటకిటలాడాయి.

## భక్తులతో కిక్కిరిసిన శివాలయాలు

*పినపాక, మార్చి 08, ప్రభాతవార్త*



మహా శివరాత్రి పర్వదినం సందర్భంగా మండల వ్యాప్తంగా శివాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. మహ శివరాత్రి వేడుకలను ఆలయ కమిటీ సభ్యులు ఘనంగా నిర్వహించారు. భక్తులు తెల్లవారు జామునుంచే గోదావరి నది స్నానాలు ఆచరించి కుటుంబ సభ్యులతో కలిసి శివాలయంలో ప్రత్యేక అభిషేకాలు నిర్వహించారు. మండల పరిధిలోని చింతల బయ్యారం గ్రామంలో కాకతీయులు నిర్మించిన శ్రీ ఉమా మహేశ్వర నీలకంఠ స్వామి దేవాలయానికి ప్రత్యేక విశిష్టత ఉండి గోదావరి నది ఆనుకుని నిర్మించడంతో దర్శనానికి భక్తులు పెద్ద ఎత్తున తరలి వచ్చారు. అదేవిధంగా దుగినేపల్లి, సీతంపేట శివాలయాల్లో భక్తులు తెల్లవారు జామున నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహాశివరాత్రి సందర్భంగా స్వామి వారి కళ్యాణ వేడుకలను నిర్వహించేందుకు ఆలయ కమిటీ సభ్యులు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. స్థానిక ఇ.బయ్యారం ఎస్ఐ వెంకటప్పయ్య ఆధ్వర్యంలో పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. గోదావరిలో స్నానాలు ఆచరించే క్రమంలో భక్తులకు ఎలాంటి సంఘటనలు ఎదురవకుండా ముందస్తు చర్యలు చేపట్టారు. ఆలయ కమిటీ సభ్యులు, పంచాయతీ అధికారులు, రెవెన్యూ అధికారులు సమన్వయంతో అన్ని ఏర్పాట్లు చేశారు.

## ముఖ్యమంత్రి సభ విజయవంతం చేయాలి

**-పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు**

*మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 8 :*



ఈ నెల 11న రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి మణుగూరులో ప్రజాదీవెన భారీ బహిరంగ సభలో పాల్గొంటారని పినపాక ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు అన్నారు. ఆయన శుక్రవారం స్థానిక హనుమాన్ ఫంక్షన్ హాల్ నందు ఏర్పాటు చేసిన పినపాక నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ముఖ్యకార్యకర్తల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. ఈ నెల 11న మధ్యాహ్నం మణుగూరులోని ప్రభుత్వ ఐటీఐ గ్రౌండ్ నందు నిర్వహించనున్న సీఎం రేవంత్‌రెడ్డి ప్రజాదీవెన బహిరంగ సభకు పినపాక నియోజకవర్గంలోని అన్ని మండలాల నుండి పెద్ద సంఖ్యలో ప్రజలను తరలి వచ్చి విజయవంతం చేయాలని అన్నారు. అన్ని మండలాల్లోని మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు ప్రజలను పెద్ద సంఖ్యలో ప్రజాదీవెన సభకు తరలించాలని అన్నారు. ఈ ప్రజాదీవెన సభకు ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డితోపాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టివిక్రమార్క, రాష్ట్ర మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, తుమ్మల నాగేశ్వరరావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలు హాజరవుతారని తెలిపారు. ఈ సమావేశంలో డీసీసీబీ డైరెక్టర్ తుళ్లూరి బ్రహ్మయ్య, అన్ని మండలాల కాంగ్రెస్ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## ఓర్పు నేర్పు స్త్రీకి మాత్రమే సాధ్యం

**-పట్టణ ఎస్ఐ విజయలక్ష్మి**

*భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:*

ఓర్పు నేర్పు స్త్రీకి మాత్రమే సాధ్యమని భద్రాచలం పట్టణ ఎస్సై విజయలక్ష్మి అభిప్రాయపడ్డారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా ఐద్వా భద్రాచలం పట్టణ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సుకి ఆమె ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మహిళలలో రోజురోజుకి చైతన్యం రెట్టింపు అవుతుందని, వెనకటి కాలంలాగా సమస్యను చూసి భయపడి పారిపోవడం లేదని సమస్యలకి ఎదురొంటి పోరాటం అలవరుచుకున్నారని ఆమె అన్నారు. మహిళలకు రక్షణ కోసం ప్రభుత్వాలు అనేక రకాల చట్టాలను చేస్తుందని, ఆ చట్టాలను ప్రతి ఒక్కరూ వినియోగించుకోవాలని ఆమె సందర్భంగా కోరారు. ఈ కార్యక్రమంలో ఐద్వా జిల్లా కార్యదర్శి మండలపు జ్యోతి, డి.అశ్విత, మహిళా సంఘం సీనియర్ నాయకురాలు నాదెళ్ల లీలావతి, పట్టణ కార్యదర్శి డి.సీతాలక్ష్మి, జిల్లా కమిటీ సభ్యురాలు జీవనజ్యోతి, మచ్చ రమాదేవి, సీనియర్ నాయకురాలు రూప్సీ, ఎం.సుబ్బలక్ష్మి, విజయలక్ష్మి, హేమలత తదితరులు పాల్గొన్నారు.




# శివనామస్మరణలతో మార్మోగిన శైవక్షేత్రాలు

**-కోటిలింగాలకు పోటెత్తిన భక్తజనం**

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: మహా శివరాత్రి పర్వదినంను పురస్కరించుకుని శైవక్షేత్రాలన్నీ శివనామ స్మరణలతో మార్మోగాయి. శుక్రవారం తెల్లవారు జామునుంచే ఆలయాలలో మహాశివుడికి



రుద్రాభిషేకాలు, అర్చనలు, ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ పూజల్లో పాల్గొనేందుకు వేకువజామునే భక్తులు శైవక్షేత్రాలకు చేరుకుని ఆ మహాశివుని అనుగ్రహంకై ఆలయాలకు చేరుకున్నారు. పట్టణంలోని మార్కెట్ శివాలయం, కళాశీబస్తీలోని పాతశివాలయం, హరిహర క్షేత్రంలోని శివాలయాలలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని



ఆలయాలను ప్రత్యేకంగా ముస్తాబు చేశారు. ఇక కోటిలింగాల శివాలయానికి ఇల్లెందు నుంచి భక్తులు అధిక సంఖ్యలో తరలివెళ్లారు. కోటిలింగాల శివాలయంలో ఇల్లెందు మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు కుటుంబ సమేతంగా స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజలను నిర్వహించారు. ఈ సందర్భంగా పట్టణ ప్రజలకు మహా శివరాత్రి సందర్భంగా శుభాకాంక్షలను తెలియజేస్తూ ఆ మహాశివుడి ఆశీస్సులతో ప్రజలందరూ సుఖసంతోషాలతో ఉండాలని కోరారు. మహా శివరాత్రిని పురస్కరించుకుని జాగారం ఉండే భక్తులకోసం ఆలయాలలో ప్రత్యేక ఏర్పాట్లను సైతం చేపట్టారు. రాత్రికి శివపార్వతుల కల్యాణ మహోత్సవాన్ని వైభవోపేతంగా నిర్వహించారు. శివపార్వతుల కళ్యాణాన్ని తిలకించి భక్తులు తన్మయత్వంలో మునిగిపోయారు. మహా శివరాత్రి రోజున జాజారం ఉండి భక్త శ్రద్ధలతో పూజిస్తే ఆ మహా శివుడి అనుగ్రహం తప్పకుండా ఉంటుందని భక్తులు పేర్కొంటున్నారు. ప్రతి సంవత్సరం మహా శివరాత్రి సందర్భంగా ఇళ్లలో ప్రత్యేక పూజలను నిర్వహించి భక్తులు



ఆలయాలకు వెళ్లి శివపార్వతుల కల్యాణంను తిలకిస్తూ జాగారాన్ని పూర్తి చేస్తారు. మార్కెట్ శివాలయంలో వేకువజామునే ఉమ్మడి జిల్లా మాజీ అధ్యక్షుడు దిండిగాల రాజేందర్ కుటుంబ సమేతంగా పూజల్లో పాల్గొన్నారు. భక్తులకు మహా శివరాత్రి సందర్భంగా శుభాకాంక్షలను తెలియజేశారు.

# సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర అనిర్వచనీయం

ఇల్లెందు టౌన్, ప్రభాతవార్త: సమాజాభివృద్ధిలో మహిళల పాత్ర అనిర్వచనీయమని మహిళలను గౌరవించుకోవడం అందరి బాధ్యతని ఇల్లెందు ఎమ్మెల్యే కోరం కనకయ్య అన్నారు. శుక్రవారం అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళలకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలను తెలియజేశారు. నేటి సమాజంలో మహిళలు పురుషులతో సమానంగా అన్ని రంగాలలో



రాణిస్తున్నారని అన్నారు. శాస్త్ర సాంకేతిక రంగాలలో మహిళలు సాధిస్తున్న విజయాలే ఇందుకు నిదర్శనమన్నారు. వృత్తి, వ్యాపార, స్వయం ఉపాధి, రాజకీయం రంగాలలో మహిళలు స్వశక్తితో ముందుకు దూసుకెళ్తున్నారని తెలిపారు. ప్రభుత్వాలు సైతం మహిళలను అన్ని రంగాలలో ప్రోత్సహించేందుకు ముందుకు వస్తున్నాయని అందులో భాగంగానే రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ప్రత్యేక పథకాలను రూపొందించి ప్రోత్సహిస్తుందని అన్నారు. కుటుంబాభివృద్ధిలో సైతం మహిళలు అందిస్తున్న సేవలు అనిర్వచనీయమన్నారు. చదువుల్లోనూ బాలికలే అగ్రగామిగా నిలుస్తూ ముందుకెళ్తున్నారని పేర్కొన్నారు. మహిళల్లో మరింత చైతన్యం కలిగేలా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందని మహిళలు అన్ని రంగాలలో అగ్రగామిగా నిలవాలని ఆకాంక్షించారు.

**-మహిళలకు ఘనంగా సన్మానం**

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని పట్టణంలోని వాసవి క్లబ్ ఆధ్వర్యంలో వివిధ రంగాలలో



ఉత్తమ సేవలను అందించిన మహిళలకు ఘనంగా సన్మానించారు. ఆమ్‌బజార్‌లో ఉమాగణపతి ఆలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ప్రభుత్వ వైద్యశాల వైద్యులు ఎమ్.సింధు, అయితా మాధురి, వసుమర్తి సాయి చర్విష్మా, ప్రయివేటు ఉపాధ్యాయురాలు రమాదేవి ఠాకూర్, అంగన్‌వాడీ సూపర్‌వైజర్ నన్నే రమణిలను శాలువాలు, జ్ఞాపికలను అందజేసి ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అధ్యక్షుడు పుల్లూరి సతీష్, క్లబ్ ఇంటర్నేషనల్ ప్రోగ్రాం సమన్వయకర్త వ్యామసాని జనార్దన్ రావు, క్లబ్ కార్యదర్శి ఏలుగూరి మధుబాబు, కోశాధికారి సైపా రాజశేఖర్, రీజియన్ ఛైర్మన్ ఆర్వపల్లి రాధాకృష్ణ, జిల్లా ప్రోగ్రాం ఆఫీసర్ రామిడి శంకర్, జజోన్ ఛైర్మన్ నాగమళ్ల జయశంకర్, చందా చక్రధర్, గందె సురేశ్, నరేంద్రుల అనుబాబు, కండె రమేష్; కొత్తగుండ్ల భాస్కర్‌రావు, ఐతా శ్రీను, పాల్గొన్నారు.

**-కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో..**

కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో స్థానిక ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని మహిళలను ఘనంగా సన్మానించారు. మహిళలను శాలువాలు, పుష్పగుచ్ఛాలు, జ్ఞాపికలతో సన్మానించి శుభాకాంక్షలను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఛైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వర్‌రావు, పార్టీ పట్టణ అధ్యక్షుడు దొడ్డ డానియేల్ పలువురు నాయకులు పాల్గొని మాట్లాడుతూ మహిళలు నిరంతర శ్రమజీవులన్ని వారి సేవలకు వెలకట్టలేమని అన్నారు. సమాజంలో మహిళలను గౌరవించి కోవడం అందరి బాధ్యతని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎండీ.జాఫర్, సుదర్శన్‌కోరి, గందె సదానందం, పెద్దినేని హరినాథ్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

**గాయత్రీపరివార్ ఆధ్వర్యంలో...**



గాయత్రీపరివార్ యుగ్‌నిర్మాణ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సరస్వతీ విద్యాలయంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గాయత్రీ పరివార్ యుగ్‌నిర్మాణ్ మిషన్ జిల్లా సమన్వయకర్త సతీష్ ఖండేల్‌వాల్ మహిళలను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా మహిళలకు ధైర్యం విదవకండి పుస్తకత గ్రంథాన్ని ప్రీ మమాతా శైష్టవి దుర్గాదేవి పురాతన నాణేములను బహుకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుత మహిళా ఉపాధ్యాయులు పాఠశాలల్లో విద్యార్థులకు విద్యాబుద్దులను నేర్పుతో ఎంతో మందిని కళాకారులు, వైద్యులు, న్యాయవాదులు, శాస్త్రవేత్తలు,క్రీడాకారులు, ఉపాధ్యాయులుగా ఇలా అనేక రంగాలలో స్థిరపడేలా కృషి చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం నామానాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం

గుండాల, ప్రభాతవార్త: గుండాల, ఆళ్లపల్లి మండలాలలో నేడు విద్యుత్తు సరఫరాకు అంతరాయం ఏర్పడనుందని విద్యుత్తు శాఖ అధికారులు శుక్రవారం ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈ మేరకు ఇల్లెందు నుంచి గుండాల, ఆళ్లపల్లి సబ్‌స్టేషన్ వరకు 33కేవి లైన్ మరమ్మత్తులు చేయనున్నట్లు పేర్కొన్నారు. శనివారం ఉదయం 7;30 నుంచి మధ్యాహ్నం 12;30 వరకు విద్యుత్తు సరఫరా నిలిపివేయబడుతుందని తెలిపారు. ప్రజలు, వ్యాపారులు ఈ విషయాన్ని గమనించి విద్యుత్తుశాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## హర హర నామ స్మరణలతో మారుమ్రోగిన శివాలయాలు

**శివాలయాల్లో ప్రత్యేక పూజలు చేసిన మంత్రి తుమ్మల, ఎమ్మెల్యే**



సత్తుపల్లి, మార్చి 8, ప్రభాతవార్త: మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామాల్లో కొలువై ఉన్నటువంటి శివాలయాల్లో శుక్రవారం తెల్లవారుజామునుండే భక్తులు పెద్ద ఎత్తున దేవాలయాలకు చేరుకొని హర .. హర నామ స్మరణతో ఆలయాలు మారుమ్రోగాయి. పండుగ పర్వదినాన్ని పురస్కరించుకొని నియోజకవర్గంలోని సత్తుపల్లి, పెనుబల్లి, కల్లూరు, వేంసూరు , తల్లాడ మండలాల్లో వేంచేసి ఉన్న దేవాయలయాల్లో ఆయా కమిటీ ఆధ్వర్యంలో ఆలయాలను సుందరంగా



తీర్చి దిద్ది రంగు రంగుల విద్యుత్ దీపాలతో ముస్తాబుచేశారు. ఈ మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి పట్టణంలోని గుడిపాడు రోడ్డులో వేంచేసి ఉన్న శ్రీ కాశీ విశ్వేశ్వర దేవాలయంలో రాష్ట్ర వ్యవసాయ శాఖ, మరియు చేనే శాఖల మాత్యులు, స్థానిక ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌లు హాజరు కాగా, ఆలయ కమిటీలు వారికి సాధరంగా పూర్ణ కుంభంతో స్వాగతం పలికారు. అనంతరం పెనుబల్లి మండలంలోని అటవీ ప్రాంతంలో వేంచేసి ఉన్న కాకతీయుల కాలంనాటి నీలాద్రీశ్వర స్వామివారి ఆలయాన్ని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఎమ్మెల్యే డా. మట్టా రాఘమయి దయానంద్‌లు దర్శించుకొని ప్రత్యేక పూజలు చేశారు. వీరికి ఆలయ కమిటీ పూర్ణ కుంభంతో ఆలయ ఈవో, అర్చకులు, ఆలయ కమిటీ పాలకవర్గ సభ్యులు సాధరంగా స్వాగతం పలికారు. అనంతరం ఆలయంలో వారు ప్రత్యేక పూజలు చేసి నియోజకవర్గ మరియు రాష్ట్ర ప్రజలపై పరమ శివుడు ఆశీస్సులు ఎల్లవేళలా ఉండాలని మంత్రి తుమ్మల మరియు ఎమ్మెల్యే రాఘమయిలు ప్రార్థించారు. అనంతరం దేవాలయాల్లో మహా అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే డా. రాఘమయి దయానంద్ చేతుల మీదుగా ప్రారంభించారు. రాత్రి శివపార్వతుల కళ్యాణమహోత్సవాన్ని ఆలయ అర్చకులు, పాలకవర్గ కమిటీ ఆధ్వర్యంలో వేద మంత్రోశ్ఛరణల నడుమ అంగరంగ వైభంగా నిర్వహించారు. ఈ కళ్యాణ మహోత్సవాలలో ఆయా ఆలయాల్లో భక్తులు జాగారణలు చేస్తూ శివ నామ స్మరణతో గడిపారు. ఈ కార్యక్రమానికి వేలాదిగా భక్తులు హాజరై అన్న ప్రసాద కార్యక్రమాన్ని స్వీకరించారు.

## సండ్ర ప్రత్యేక పూజలు

కల్లూరు, మార్చి 08, ప్రభాతవార్త: శ్రీకాశ్మీర క్షేత్ర శివాలయంలో మహాశివరాత్రిని పురస్కరించుకుని ఏర్పాటు చేసిన ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో మాజీ ఎమ్మెల్యే సండ్ర వెంకట వీరయ్య పాల్గొని ప్రత్యేక పూజలు, అభిషేకాలు నిర్వహించారు. మేనేజర్ ఎస్విడి ప్రసాద్ స్వామివారి సన్నిధిలో పూజ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటిసి కట్టా అజయ్‌కుమార్, పెద్దబోయిన మల్లేశ్వరరావు, సొసైటి ఛైర్మన్ లక్ష్మణరావు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శివ నామ స్మరణతో మారుమ్రోగిన శివాలయాలు

కల్లూరు, మార్చి 08, ప్రభాతవార్త

మహాశివరాత్రిని పురస్కరించుకుని కల్లూరు మండలంలోని శివాలయాలో భక్తుల కిటకిటలతో, శివ నామ స్మరణతలో మారుమ్రోగాయి. కల్లూరు మండలం, పుల్లయ్య బంజర శ్రీశ్రీ కాశ్మీర మహా పుణ్యక్షేత్రాన్ని సత్తుపల్లి శాసనసభ్యులరాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్ సందర్శించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటి చైర్మన్ మాడిశెట్టి





వెంకటేష్, అర్చకులు, దేవాలయ, ధర్మాదాయ మేనేజర్ ఎస్‌విడి. ప్రసాద్ పూర్ణకుంభంతో ఎమ్మెల్యేను ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమంలో సుమారు పది వేల మంది భక్తులు



పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ పాలకవర్గం పెద్దబోయిన నరసింహారావు, బుర్రి వీరయ్య, మాడిశెట్టి శ్రీనివాసరావు, కిష్టంశెట్టి ఏడుకొండలు, రాచబంటి శ్రీను, బందెల రాధాకృష్ణమూర్తి, పసుమర్తి చందర్‌రావు, బోబోలు లక్ష్మయ్య, జక్కు కృష్ణయ్య, ఏనుగు సత్యంబాబు, అంకిరెడ్డి సత్యనారాయణరెడ్డి,



పాపబత్తిని నగేష్, బి. ప్రభాకర్, ఆలకుంట నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

# శ్రీరామలింగేశ్వరస్వామిని దర్శించుకునేందుకు పోటెత్తిన భక్తులు

తల్లాడ, (వైరారూరల్,) ,ప్రభాతవార్త:

మహాశివరాత్రి పర్వదినం వేడుకలకు దేవాలయాన్ని మహాశివరాత్రి జాతర ఉత్స వాలకు ముస్తాబు చేశారు. శివాలయాన్ని విద్యుత్ దీపాలతో అలంకరణతో ముస్తాబు చేశారు. వైరా



మండలం లక్ష్మీపురం గ్రామంలో శ్రీరామలింగేశ్వరస్వామి దేవాలయంలో స్వామిని దర్శించుకునేందుకు భక్తులు తెల్లవారుజాము నుండి భక్తులు పోటెత్తారు. శుక్రవారం తెల్లవారుజామున మూడు గంటల నుంచి రామలింగేశ్వరస్వామి దేవాలయంలో పాటుగా వైరాలోని శ్రీహరిహరసుత అయ్యప్ప క్షేత్రం



శివాలయం పల్లిపాడు శివాలయం సాయిబాబా మందిరంలో అభిషేకాలు నిర్వహించారు. రామలింగేశ్వ రస్వామి దేవాలయంలో అభిషేకాల కు భక్తులు తండోపతండాలుగా తరలిరావడంతో ఆలయ ప్రాంగణం కిక్కిరిసిపోయింది. పూజలను దర్శించుకునేందుకు పాల్గొనే భక్తులు దర్శనం కోసం భారీ క్యూలైన్ ఏర్పాటు చేశారు. నాలుగు రోజులు పాటు జరిగే జాతరకు దాదాపు లక్షకు పైగా భక్తులు రానుండటంతో అధికారులు అన్ని ఏర్పాట్లను చేశారు. ఆలయ పరిసర ప్రాంతాలన్నీ జనసంద్రంగా మారాయి. ఆంధ్రా పరిసర ప్రాంతాల నుండి కూడా భక్తులు పెద్ద సంఖ్యలో స్వామి వారిని దర్శించుకున్నారు. పర్వదినం నాడు భక్తులు పితృదేవతలకు పిండ ప్రదానాలు గావించి పుణ్యస్నానాలు చేసి స్వామి వారిని దర్శించుకొని తీర్థప్రసాదాలు స్వీకరించారు. శుక్రవారం అర్ధరాత్రి 12గంటలకు జరిగే స్వామి వారి కళ్యాణానికి ముఖ్య అతిధిగా డిప్యూటీ సిఎం మల్లు భట్టీవిక్రమార్క, నందిని దంపతులు కళ్యాణం జరిపిస్తారని ఆలయ అధికారులు



తెలియజేశారు. పంచాయతీరాజ్ అధికారులు, భక్తుల సౌకర్యార్థం స్నానాల లక్ష్మీపురం గ్రామానికి కొత్తగా బిటి రోడ్డు నిర్మాణం చేపట్టారు. జాతరకు వచ్చే భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తకుండా ఎకరం స్థలంలో పార్కింగ్ స్థలాలు ఏర్పాటు చేశారు. ఎలాంటి



అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్‌శాఖ వారు ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు. మధిర డిపో నుండి బస్సులను వైరా బస్టాండ్ నుండి ఆలయ ప్రాంగణం వరకు



ఏర్పాటు చేశారు. మహాలక్షినమ పథకాన్ని వినియోగించుకొని మహిళలు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారని, ఆర్‌టిసి అధికారులు తెలిపారు. జాతరకు విదునయత్‌శాఖ, పంచాయతీరాజ్, రెవిన్యూ, పోలీస్‌శాఖ, వైద్యశాఖ పూర్తి సహకారం అందిస్తున్నారని ఈవో తెలియజేశారు. డయేరియా వంటి వ్యాధులు పకడ్బందీగా ఏర్పాట్లు చేశారు. ఇందుకోసం ప్రత్యేకంగా



పారిశుద్ధ్య సిబ్బందిని నియమించారు. ఆలయ ప్రాంగణంలో వివిధ రకాల స్టాల్స్‌ను ఏర్పాటు చేశారు. వినోదం కోసం సంస్కృతి కార్యక్రమాలు కూడా ఏర్పాట్లు చేస్తున్నారు. భట్టీవిక్రమార్క, నందిని దంపతులు మల్లు సూర్య విక్రమాదిత్య డిసిసి అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ దంపతులు రామలింగేశ్వరస్వామి ఆలయ కమిటీ చైర్మన్ చింతనిప్పు రాంబాబు, నూతి వెంకటేశ్వరరావు, మచ్చా వెంకటేశ్వరరావు, శీలం వెంకటనర్సి రెడినడ, ఏదునూరి సీతారాములు, దొడ్డా పుల్లయ్య దంపతులు శ్రీరామనేని తిరుపతిరావు, వెంకటరత్నం, వెంపటి నాగేశ్వరరావు, మాదినేని దుర్గాప్రసాద్, సునీత దంపతులు, బిజెపి నాయకులు వాసుదేవరావు, వివిధ పార్టీల నాయకులు పాల్గొని అభిషేకాలు ప్రత్యేక పూజలు నిర్వహించారు.

## డ్రైవర్, కండక్టర్‌లను గాయపరిచిన వ్యక్తిపై కేసు

కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:

రోడ్డుపై అడ్డంగా ఉంచిన ఆటోను పక్కకు తీయమని అడిగినందుకు ఆర్టీసీ బస్సు డ్రైవర్, కండక్టర్‌పై రాళ్ళు విసిరి గాయపరిచి గ్రామస్తులను సైతం భయభ్రాంతులకు గురి చేసిన సంఘటన గోవింద్రాల గ్రామంలో చోటు చేసుకుంది. ఎస్ఐ పి.ప్రవీణ్‌కుమార్, గ్రామస్తుల కథనం మేరకు ఇలా ఉన్నాయి.... గ్రామానికి చెందిన అజ్మీర చిరంజీవి (నరేష్) గ్రామంలోని ప్రధాన రోడ్డుపై ఆటోను నిలిపి ఉంచగా గార్ల, పోచారం నుంచి ఖమ్మం వైపు వెలుతున్న ఆర్టీసీ బస్సుకు అడ్డంగా ఉన్నదని డ్రైవర్ బస్సు ఆపి పక్కకు తీయమని అడగగా నా బండినే పక్కకు తీయమని అడుగుతావా అని బూతులు తిట్టి డ్రైవర్ ఇర్పా శ్రీను గల్లా పట్టి కొట్టాడు..వదలమని అడ్డుకున్నందుకు కండాక్టర్ గట్ల సీతారాములును కూడా కొట్టి బస్సు అద్దాలను అన్నింటిని కోపంతో ఊగిపోతూ ధ్వంసం చేశారు.




## శివనామస్మరణతో మారుమ్రోగిన శివాలయాలు



అశ్వారావుపేట రూరల్, మార్చి 08 ప్రభాతవార్త

భక్తిప్రపక్తులతో ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రంలోని కోనేటిబజారులో గల అన్నపూర్ణ సమేత విశ్వేశ్వరస్వామి ఆలయం, కన్యకాపరమేశ్వరి ఆలయంలో గల సదాశివ సోమేశ్వర స్వామి శివాలయం వద్ద, రెడ్డిగూడెంలోని గట్టు పోతురాజు స్వామి ఆలయం, మావిళ్ళవారిగూడెంలోని పురాతన మల్లేశ్వరస్వామి ఆలయంలో, వినాయకపురంలోని శ్రీశ్రీశ్రీ యంత్రరాజసహిత కాళేశ్వర స్వామి ఆలయంలో, గుర్రాలచెర్వులో స్వయంభుగా వెలసిన కనకదుర్గమ్మ ఆలయం, నారంవారిగూడెం కాలనీలో గల కాశీనాధుని ఆలయం వద్ద, వేదాంతపురం ఆలయం వద్ద ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో



పాల్గొని పూజలు, అభిషేకాలు నిర్వహించారు.

నారంవారిగూడెం కాలనీలో: మండల పరిధిలోని నారంవారిగూడెం కాలనీలో వేంచేసి ఉన్న ఒంకార కాశీనాద స్వామి వారి ఆలయంలో శివరాత్రి నేపథ్యంలో గణపతి పూజ, కంకణ ధారణ, నవగ్రహ మండపారాధన, మహాన్యాస రుద్రాభిషేకములు, అభిషేకాలు జరిపారు. మద్యాహ్నం భక్తులకు అన్నసమారాధన కార్యక్రమం నిర్వహించారు. ప్రత్యేక పూజలు, అభిషేకాలతో ఆలయ ప్రాంగణాలు శివనామస్మరణతో మారుమ్రోగాయి.

## వైభవంగా శివపార్వతుల కళ్యాణం

### - ప్రత్యేక పూజలలో పలువురు ప్రముఖులు

చంద్రుగొండ(అన్నపురెడ్డిపల్లి,) మార్చి 08, ప్రభాతవార్త



మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని మండల కేంద్రంలోని శ్రీ భ్రమ రాంబ సమేతశ్రీ మల్లి ఖా ం ్ జు న స్వామి వారి దేవాలయంలో శివపార్వతుల కళ్యాణం వైభవంగా జరిగింది. ప్రాత: కాలం నుండిఆలయానికి పోటెత్తిన భక్తులు స్వామివారికి ప్రత్యేక అభిషేకాలు, పూజలు నిర్వహించారు. జిల్లా ఎస్పీ రోహిత్ రాజ్,ఇల్లందు ఎమ్మెల్యే కోరం కనకయ్య దంపతులు, డిఎస్పీ అబ్దుల్ రెహమాన్ తో పాటు పలువురు ప్రముఖులుఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో ఏర్పాటు చేసిన సాంస్కృతికకార్యక్రమాలు భక్తులను ఆకట్టుకున్నాయి. రాత్రి జరిగిన కళ్యాణంలో స్థానిక శాసన సభ్యులు జారే ఆదినారాయణదంపతులతో పాటు పలువురు దంపతులు పీటలపై కూర్చుని శాస్త్రోక్తంగా కళ్యాణం జరిపించారు. జాతరలో ఆవాంఛనీయసంఘటనలు జరుగకుండా డిఎస్పీ ఆదేశాల మేరకు సిఐ పర్యవేక్షణలో పోలీసు సిబ్బంది బందోబస్తు నిర్వహించారు.




# కోటి లింగాల జాతరకు పోటెత్తిన జనం

**త్రాగునీటికి ఇబ్బందులు పడ్డ ప్రజలు**

**గేటు కారేపల్లి కోటి లింగాల**

**శివాలయాలను సందర్శించిన ఎమ్మెల్యే**

కారేపలి, మార్చి 8, (ప్రభాతవార్త) : మహాశివరాత్రి పర్వదినాన సింగరేణి మండలం కోటి లింగాలలో శుక్రవారం ప్రారంభమైన జాతరకు భక్తులు పెద్ద సంఖ్యలో



తరలివచ్చారు. వైరా శాసనసభ్యులు మాలోత్ రామదాసు నాయక్ కోటిలింగాల ఆలయాన్ని సందర్శించి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. నిర్వహణ కమిటీ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. భక్తులు మొక్కులు తీర్చుకోవడానికి పుణ్యస్నానాలు ఆచరించటానికి కోటిలింగాలకు చేరుకున్నారు. గర్భగుడి, 108 శివలింగాల సమూహం, భక్త కన్నప్ప, నాగదేవత, శివయ్య పాదాల వద్ద భక్తులు పాలాభిషేకాలు, ప్రత్యేక పూజలతో సందడిగా మారింది. ఏరు వద్ద స్వయంభుడిగా వెలిసిన శివుని పాదాలాకృతికి



కాకతీయుల కాలం నుంచి విశేష పూజలు చేస్తుంటారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని ఇల్లందు, కారేపల్లి, కామేపల్లి, టేకులపల్లి, బయ్యారం, గుండాల, గార్ల మండలాల నుంచి వేల సంఖ్యలో భక్తులు తరలివచ్చారు. ఆలయం గర్భగుడి ప్రవేశాలు నిలిపి వేసిన నిర్వాహకులు ప్రధాన ద్వారం వెలుపలి నుంచే స్వామి వారిని దర్శించుకునే ఏర్పాట్లు చేశారు. ట్రాఫిక్ అంతరాయం కలగకుండా పోలీసులు ఆటో, ఇతర వాహనాలను జాతర ప్రాంతానికి దూరంగా



పార్కింగ్ ఏర్పాటు చేశారు. దీంతో భక్తులకు ట్రాఫిక్ ఇబ్బందులు తప్పాయి. దేవుని దర్శనానికి భక్తులకు తప్పని అవస్థలు... మహాశివుని దర్శనానికి భక్తులకు అవస్థలు తప్పలేదు. గత ఏడాది కంటే ఈ ఏడాది భక్తుల సంఖ్య గణనీయంగా పెరగడంతో దానికి అనుగుణంగా ఏర్పాట్లు లేకపోవడంతో భక్తులు మండుటెండలో గంటల కొద్ది క్యూలో నిల్చోవడంతో ఇబ్బంది పడ్డారు. జాతరలో పుణ్యస్నానాలు చేయడానికి వచ్చిన భక్తులు కోటిలింగాల, బుగ్గవాగులో నీరు లేకపోవడం ఇబ్బందికరంగా మారింది. ఆలయ



కమిటీ బావి నుంచి విద్యుత్ మోటార్ల ద్వారా నీటిని సరఫరా చేయడంతో కొంత ఇబ్బంది తొలగించే ఏజెన్సీలో పెద్ద జాతర జరుగుతున్నా... ఈ ప్రాంతంలో విస్తరించి ఉన్న సింగరేణి కాలరీస్ సంస్థ కంఫీ సౌకర్యాలు కల్పించకపోవడంతో భక్తులు విచారం వ్యక్తం చేశారు. ప్రభుత్వ శాఖలు తమకు పట్టనట్లుగా వ్యవహరించాయి. కారేపల్లి రూరల్ సీఐ తిరుపతిరెడ్డి, ఎస్సై రాజారాంల ఆధ్వర్యంలో పోలీసు బందోబస్తు ఏర్పాటు చేశారు.

# కోటి లింగాలలో ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు

కారేపల్లి, మార్చి 8, (ప్రభాతవార్త) : కారేపల్లి మండలంలోని పోలంపల్లి గ్రామంలో కొలువైన కోటిలింగాల శివయ్యని మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా శుక్రవారం వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ దర్శించుకున్నారు. శివునికి ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా ఆలయ చైర్మన్ చీమల కృష్ణయ్యతో కలిసి జాతర ఏర్పాట్లను పరిశీలించారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ..... భక్తులకు ఏలాంటి ఇబ్బందులు కలగకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ఈ సందర్భంగా గేటు కారేపల్లి గ్రామ పంచాయితీ పరిధిలోని శ్రీ ఉమా సమేత రామలింగేశ్వర



స్వామి ఆలయాన్ని సందర్శించి ఆ స్వామికి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ... మేకలతండా గ్రామాన్ని దత్తత తీసుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ మహిళా ఉపాధ్యక్షురాలు పగడాల మంజుల, సొసైటీ డైరెక్టర్ దుగ్గినేని శ్రీనివాసరావు, సీనియర్ నాయకులు బానోత్ రామమూర్తి, గుగులోత్ భీముడు, గుగులోత్ శ్రీనునాయక్, సురేందర్ మనియార్, కడియాల సుధాకర్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు మేదరి వీరప్రతాప్, (టోనీ), మేదరి రాజా, ఎంపీటీసీ ఆలోత్ ఈశ్వరి బాయి నందరాజ్, తోటకూరి శోభారాణి, సొసైటీ డైరెక్టర్ హీరాలాల్, బోడ సెగ్రాం, గుడిపూడి నర్సయ్య, సాయిని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, హైకోర్టు న్యాయవాది పరస అనంత నాగేశ్వరరావు, కారేపల్లి మండల కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు, ఆలయ కమిటీ సభ్యులు అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## సమాజ అభివృద్ధిలో మహిళలదే కీలక పాత్ర



కారేపల్లి,మార్చి 8, (ప్రభాతవార్త) : సమాజాభివృద్ధిలో మహిళలపై కీలక పాత్ర అని మహిళా సంఘం నాయకురాలు గణితి లక్ష్మీప్రసన్న, తుమ్మలపల్లి అనిత శుక్రవారం పేర్కొన్నారు. ప్రపంచ మహిళల దినోత్సవం లో పంచాయితీ కార్యాలయంలో ప్రత్యేక గ్రామసభ నిర్వహించారు. పంచాయితీ కార్యదర్శి వెంకటలక్ష్మి కేక్ కట్ చేశారు. ఇటీవలే పార్లమెంట్లో మహిళా రిజర్వేషన్ బిల్లును ఆమోదించడం సంతోషదాయకమన్నారు. మహిళలు వివిధ రంగాలలో అత్యంత ప్రతిభ కనపరుస్తూ తమ ప్రతిభ పాటవాలను ప్రదర్శిస్తూ పురుషులకు ధీటుగా సమాజ సేవలో భాగస్వాములౌతున్నారన్నారు. ప్రభుత్వాలు మహిళా ఉన్నతిపట్ల తీసుకుంటున్న చర్యలే నేడు రాజకీయపరంగా ఉపాధి అవకాశాల్లో పోటీ పడుతున్నారన్నారు. క్రీడల్లో అత్యుత్తమ ప్రదర్శన నిర్వహిస్తూ దేశ గౌరవ ప్రతిష్టలను ఇనుమడింప చేస్తున్నారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పంచాయితీ సిబ్బంది, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి రూ. 5వేలు వితరణ



కారేపల్లి, మార్చి 8, (ప్రభాతవార్త) : సింగరేణి మండలం గంపెళ్లగూడెం గ్రామానికి చెందిన లావుడ్యా ఇందుల కుమారుడు 15రోజుల క్రితం మృతి చెందగా బాధిత కుటుంబానికి గుంపెళ్లగూడెం గ్రామానికి చెందిన ఎంప్లాయిస్ గ్రూప్ రూ. 5వేఉల ఆర్థిక సహాయాన్ని అందజేశారు. కుటుంబానికి అండగా ఉంటామని ఏలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ఎంప్లాయిస్ యూనియన్ బాధ్యత తీసుకుంటుందని భరోసా కల్పించారు. గ్రామంలో నిరుపేద కుటుంబాలకు తమ వంతు ఆర్థిక సహాయం అందజేయడంతో పాటు పిల్లల చదువుల కోసం సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రూపు అధ్యక్షుడు బానోతు వీరన్నతో పాటు ఉద్యోగులు పాల్గొన్నారు.

## దాతలచే నిర్మించిన సత్రాన్ని ప్రారంబించిన ఎమ్మెల్యే



కారేపల్లి,మార్చి 8, (ప్రభాతవార్త) : సింగరేణి మండలం గేటు కారేపల్లిలోని ఉమా సమేత రామలింగేశ్వరస్వామి ఆలయ ప్రాంగణంలో పరస పట్టాభి రామారావు, విజయలక్ష్మి దంపతులు రూ. లక్ష సహాయ సహకారంతో నిర్మించిన సత్రాన్ని శ/క్రవారం శివరాత్రి పర్వదినాన వైరా ఎమ్మెల్యే మాలోతు రామదాసు నాయక్ చేతుల మీదుగా ప్రారంభోత్సవం చేశారు. ఈ కార్యక్రమంలో గేట్ కారేపల్లికి చెందిన ఆలయ ధర్మకర్త కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు పరస సనత్ కుమార్ హైకోర్టు లాయర్ పరసా అనంత సాగేశ్వరరావు, సాయిని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి నర్సయ్య, జక్కుల కుమార్, నూకల మోహన్‌రావు, కంటగాని కమలాకర్, నాగరం వెంకటేశ్వర్లు, జక్కుల రంజిత్, నవీన్, మైనా, గ్రామ యువత, భక్తులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

## దాతలచే 2కళ్ళు దేవత మూర్తులకు వితరణ



కారేపల్లి, మార్చి 8, (ప్రభాతవార్త) : సింగరేణి మండల పరిధిలోని గేటు కారేపల్లి గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ ఉమా రామలింగేశ్వరస్వామి అమ్మవార్లకు రేగులగూడెం గ్రామ పంచాయితీకి చెందిన భక్తులు నల్లగొర్ల గురవయ్య కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో 4తులాల వెండి కళ్ళును దేవతా మూర్తులకు శ/క్రవారం బహుకరించారు. మహాశివరాత్రి పర్వదిన సందర్భంగా ఆలయ ఈవోకి వేణుగోపాలాచార్యులు ఆలయ ధర్మకర్త పరస పట్టాభి రామారావుకు భక్తులు అందజేశారు. అనంతరం ఆలయ పూజారి సురేష్‌శర్మ ప్రత్యేక పూజలు చేసి ఆ కళ్ళను దేవతామూర్తులకు అలంకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్త పరసా సనత్ కుమార్, హైకోర్టు లాయర్ పరసా అనంత నాగేశ్వరరావు, భక్తులు సాయిని తిరుపతయ్య, చెరుకూరి వెంకటేశ్వర్లు, గుడిపూడి నర్సయ్య, జక్కుల కుమార్, అల్లి నరేందర్‌రెడ్డి, నల్లగొర్ల అచ్చయ్య, శ్రీనివాసరావు, లక్ష్మీనారాయణ, సత్యనారాయణ, రాంబాబు, గ్రామస్తులు, భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## మంచినీటి శిబిరం ఏర్పాటు

కారేపల్లి, మార్చి 8, (ప్రభాతవార్త) : పోలంపల్లి గ్రామ పంచాయితీలోని కోటిలింగాల జాతరలో పోలంపల్లి గ్రామానికి చెందిన ఆదివాసీ నాయకుడు పూనెం శివరాం ఉచిత మంచినీటి శిబిరాన్ని శుక్రవారం ఏర్పాటు చేశారు. మహా శివరాత్రి పర్వదిన సందర్భంగా కోటిలింగాలలో కొలువై ఉన్న శివలింగాన్ని దర్శించుకు నేందుకు తరలివచ్చే భక్తుల సౌకర్యం ఆదివాసీ నాయకుడు పూనెం శివరాం భక్తులకు జాతరలో మంచినీటిని అందిస్తూ తన దాతృత్వ గుణాన్ని చాటుకుంటున్నాడు. శివరాం మాట్లాడుతూ.... ఎండలు తీవ్రంగా ఉండడంతో జాతరకు వచ్చే భక్తులు త్రాగునీటి కోసం ఇబ్బందులు పడకుండా ఉండేందుకు సొంత ఖర్చులతో మంచినీటి శిబిరాన్ని ఏర్పాటు చేసి త్రాగునీరు అందిస్తున్నట్లు పేర్కొన్నారు. జాతర జరిగే 3రోజుల పాటు నిర్విరామంగా భక్తులకు నీటిని అందించడం జరుగుతుందన్నారు.

# అంబేద్కర్ నగర్ కాలనీలో ఉచిత మెడికల్ శిబిరం

## వార్తకు స్పందన

*సత్తుపల్లి, మార్చి8, ప్రభాతవార్త:-*

సింగరేణి బొగ్గు గనుల నుండి వెలికితీసిన బొగ్గును రైలు వ్యాగన్లలో నింపే సమయంలో విపరీతమైన దుమ్ముదూళి కిష్టారం గ్రామంలోని అంబ్కేదర్‌నగర్ కాలనీపై విస్తరించి ఇండ్లలోకి సైతం వెల్లి పిల్లలు, పెద్దలు నానా అవస్థలు పడుతూ ఇంటిఒకరు చొప్పున జ్వరాలు బారీన పడుతున్నారు. జ్వరాలు బారీన పడి కాళ్లునొప్పులు, మెకాళ్ల నొప్పులు నడవలేని పరిస్థితుల్లో ఉన్న వీరిని సింగరేణి సంస్థ యాజమాన్యం పట్టించుకోవడం లేదని కాలనీ వాసులు రోదిస్తున్నారు. అంబేద్కర్ కాలనీ వాసులు దుమ్ముదూళితో వివిధ రకాల వ్యాదులతో జ్వరాన భారీన పడ్డారని సింగరేణి దుమ్ముకి హాడలేత్తుతున్న కిష్టారం ప్రజలు అనే శీర్షికతో శుక్రవారం వార్త దినపత్రికలో ప్రచురించడం జరిగింది. వార్తకు స్పందించిన సింగరేణి యాజమాన్యం కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ శాలంరాజు ఆదేశాల మేరకు కొత్తగూడెం సింగరేణి హెడ్ ఆఫీస్ హాస్పటల్ నుండి ప్రత్యేక వైద్యులు ఎముక, వైద్యుల నిపుణులు కె.జె.సువర్ణ, చెస్ట్ వైద్యురాలు పి.స్రవంతిలు శుక్రవారం హుటాహుటిన కిష్టారం అంబేద్కర్ నగర్‌లో వైద్య శిభిరం ఏర్పాటు చేశారు. కొత్తగూడెం ఎస్‌వోటు జియం కోటిరెడ్డి, కిష్టారం ప్రాజెక్టు అధికారి నర్సింహారావు ఆధ్వర్యంలో సంక్షేమ అధికారులు





సందీప్, దేవదాసులు ఈ శిభిరంకు ప్రత్యేక ఏర్పాట్లు చేశారు. అంబేద్కర్‌నగర్‌కు చెందిన 140మంది ఈ శిభిరంకు వచ్చి పరీక్షలు చేయించుకోగా వీళ్లకు ఎక్కువగా కీళ్లనొప్పులు, మోకాళ్లనొప్పులు మెడల నొప్పులు, రక్తహీనతతో పాటు జ్వరాలు, దగ్గు, గ్యాస్‌ట్రబుల్స్ లాంటివి ఉన్నట్లు తెలిపారు. బిపి షుగర్ లాంటి పరీక్షలు రక్తహీనత, హిమోగ్లోబిన్ శాతం తదితర వాటిపై పరీక్షలు నిర్వహించినట్లు వైద్యులు డాక్టర్ నరసింహారావు తెలిపారు. అంబేద్కర్ నగర్ పాఠశాల ఆవరణలో ఏర్పాటు చేసిన వైద్యశిభిరానికి కొత్తగూడెం సింగరేణి హెడ్‌ఆఫీస్ వైద్యశాల నుండి ఎముకల వైద్య నిపుణులు డా. కె.జె.సువర్ణ, చెస్ట్ వైద్యనిపుణులు డా.పి.స్రవంతి, సత్తుపల్లి సింగరేణి డిస్పెన్సరీ వైద్యులు డాక్టర్ నరసింహారావు, డాక్టర్ శిరీషలతో పాటు గంగారం ప్రాధమిక ఆరోగ్య కేంద్రం వైద్యాదికారి డాక్టర్ ఆర్.అవినాష్ వారి సిబ్బందితో పాటు ఏఎన్ఎమ్‌లు, ఆశావర్కర్లు, అంగన్‌వాడీ సిబ్బంది ఈ వైద్యశిభిరాల్లో పాల్గొనడం జరిగింది. శిభిరంకు వచ్చిన వివిధ రకాల పరీక్షలు చేయించుకున్న వారికి సింగరేణి సంస్థ వారికి అవసరమైన మందులు ఉచితంగా పంపిణీ చేయడం జరిగిందని వారు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి పాలకుర్తి సునీతారాజు, మాజీ సర్పంచ్ రేణుక ఈశ్వర్, ఉపసర్పంచ్ కె.దనుంజయ్, ఏఐటియుసి నాయకులు ధరణి, ఐఎన్‌టియుసి నాయకు లు బాలాజీ కాలనీ వాసులు పాల్గొనా న్నరు.

***- శిభిరాలు రెండురోజులు కొనసాగించండి-***

జ్వరాలు, ఒళ్లునొప్పులు, కీళ్లనొప్పులతో నడవలేని పరిస్థితుల్లోఉన్న అంబేద్కర్ కాలనీ వాసులు పూర్తిగా ఆరోగ్యంగా కోలుకునేంత వరకు మరో రెండు రోజులు వైద్య శిభిరాలు నిర్వహించాలని కొత్తగూడెం సింగరేణి ఏరియా ఐఎన్‌టియుసి జనరల్ సెక్రటరీ నరుకుల్ల అప్పారావు, మాజీ ఉపసర్పంచ్ కె.దనంజయులు సింగరేణి యజమాన్యాన్ని కోరుతున్నారు. దుమ్ము దూళితో గ్రామ ప్రజలు తీవ్రంగా ఆందోళన చెందుతున్నారని ఈ బారి నుండి శాశ్వతంగా విముక్తి కల్పించాలని అప్పారావు, దనంజయ్‌లు కోరుతున్నారు.




## నీలాద్రికి పోటెత్తిన భక్తులు





*పెనుబల్లి, మార్చి 08, ప్రభాతవార్త*

మండల పరిధిలోని ప్రసిద్ధ పురాతన శైవక్షేత్రం నీలాద్రిలో శివరాత్రి పర్వదినం సందర్భంగా భక్తులు పోటెత్తారు. నీలాద్రీశ్వరుడి దర్శనం కోసం స్నానాలు ఆచరించటానికి భక్తులు అర్ధరాత్రి గం. 12.00ల నుండే తరలివచ్చారు. శుక్రవారం తెల్లవారుఝాము నుండే నీలాద్రీశ్వరునికి వేద పండితులు ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. స్వామివారికి అభిషేకాలు నిర్వహించారు. అభిషేకాలు చేసేందుకు గాను భక్తులు భారీగా తరలివచ్చారు. కోనేటిలో స్నానాలాచరించి ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. నీలాద్రీశ్వరుని ఆలయ ప్రాంగణంలో రుద్రాక్షలతో ఏర్పాటు చేసిన శివలింగం భక్తులతో ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ సందర్భంగా సత్తుపల్లి ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రాగమయి స్వామివారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అనంతరం అక్కడ ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించి భక్తులకు అన్న ప్రసాదం అందజేశారు. అలాగే సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య నీలాద్రీశ్వరుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొని స్వామి వారిని దర్శించుకున్నారు. వేద పండితులు సండ్రకు ఆశీర్వచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ చీకటి చిన్న నరసింహారావు, కరీముల్లా, కనగాల వెంకట్రావు, పసుమర్తి వెంకటేశ్వర రావు, చెక్కిలాల లక్ష్మణరావు, కారాయిగూడెం సొసైటీ అధ్యక్షులు చింతనిప్పు సత్యనారాయణ, ముత్తుం పురుషోత్తం పాల్గొన్నారు.

***దుర్గా శివ నాగేశ్వరస్వామిని దర్శించుకున్న సండ్ర....***

మండల పరిధిలోని మర్లకుంటలో ఉన్న దుర్గా శివనాగ క్షేత్రంలోని స్వామివారిని సత్తుపల్లి మాజీ శాసనసభ్యులు సండ్ర వెంకట వీరయ్య శుక్రవారం దర్శించుకున్నారు. శివరాత్రి పర్వదినం సందర్భంగా స్వామి వారిని దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఆలయ కమిటీ వారు, అర్చకులు సండ్రకు స్వాగతం పలికి ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం ఆశీర్వదచనం అందజేశారు. ఈ కార్యక్రమంలో కొప్పుల గోవిందరావు, కనగాల వెంకటరావు, కెవి. సత్యనారాయణ, తన్నీరు కృష్ణ, నరసింహారావు తదితరులు పాల్గొన్నారు.

## మోడి పాలనకు బ్రహ్మారథం పడుతున్న దేశ ప్రజలు



*తల్లాడ, మార్చి 08, ప్రభాతవార్త*

భారత దేశ ప్రధాని మోడి పాలనకు దేశ ప్రజలు బ్రహ్మారథం పడుతున్నారని భారతీయ జనతా పార్టీ రాష్ట్ర నాయకులు తాండ్ర వినోదరావు అన్నారు. లోక్ సభ ఎన్నికల నేపథ్యంలో మండల అధ్యక్షుడు ఆపతి వెంకట రామారావు అధ్యక్షతన అన్నారుగూడెంలో ఏర్పాటు చేసిన బిజేపి మండల స్థాయి సన్నాహక సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఖమ్మంలో కమల వికాసం జరగడం ఖాయం అన్నారు. స్వాతంత్ర్యానంతరం ఏలిన కాంగ్రెస్ నాయకులు దేశానికి చేయనటువంటి ఎన్నో సేవలను ప్రధాని ఈ 10 సంవత్సరాల కాలంలో చేశారన్నారు. రాబోయే రోజుల్లో దేశ వ్యాప్త ఎన్నికలలో నిష్ణాతులనైటువంటి ప్రపంచ అగ్రగామి నేత ప్రధాని నరేంద్ర మోడిని మరొకసారి భారత యవనికపై గెలిపించాలని అందుకోసం మన అందరి సంపూర్ణ మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ కార్యక్రమంలో బాలాజీ నాయక్, గాదె కృష్ణారావు, చౌడ నాగేశ్వరరావు, రాయల రమేష్, ఎల్లంకి సుధాకర్, వాడవల్లి నాగేశ్వరరావు, సుధాకర్, హరీష్, రామారావు తదితరులు పాల్గొన్నారు.

## వెలుగు కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

*తల్లాడ, మార్చి 08, ప్రభాతవార్త*



తల్లాడ మండల శ్రీ లక్ష్మి మండల సమైక్య కార్యాలయంలో శుక్రవారం ఏపిఎం చిన్న వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో లీగల్ సెల్ అథారిటి పారా లీగల్ వాలంటీర్ గొల్లమందల పద్మను ఘనంగా సన్మానించారు. ఆటపాటలతో ఉల్లాసంగా గడిపి, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో సీసీలు, అకౌంటెంట్ స్వాతి, నరసింహారావు, నిర్మల, సుభద్ర, భద్రమ్మ, నాగమణి, అధ్యక్షురాలు తేరేజమ్మ, ఎంఎస్ ఆఫీస్ సిబ్బంది, విఓఏలు, డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

## మోడి పాలనలో మహిళలకు రక్షణ కరువు




*తల్లాడ, మార్చి 08,*

ప్రధాని నరేంద్ర మోడి పాలనలో దేశంలో మహిళలకు రక్షణ కరువైందని ప్రగతిశీల మహిళా సంఘం మండల అధ్యక్షురాలు గుడ్ల పుల్లమ్మ అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని పీఓడబ్ల్యూ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా దినోత్సవ సభలో ఆమె మాట్లాడుతూ సమాజంలో సగ భాగం అయిన మహిళల హక్కుల కోసం, సమానత్వ సాధన కోసం, వివక్షకు వ్యతిరేకంగా పోరాడాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చాపలమడుగు రావేలు, తిరుపతమ్మ, సీతమ్మ, నాగమ్మ, బసవమ్మ, ఎస్‌కె. లాల్‌మియా, వెంకటేశ్వర్లు, జానీ, వీరభద్ర తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

*సత్తుపల్లి, మార్చి 8, ప్రభాతవార్త:*

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని సత్తుపల్లి మండలం, బి గంగారం 15వ గిరిజన బెటాలియన్‌లో శుక్రవారం కమాండెంట్ పి. వెంకట రాములు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా జరిగాయి. ఈ సందర్భంగా ఈ కార్యాలయంలో పని చేస్తున్న జూనియర్ అసిస్టెంట్ సోయం బాలరాజు సతీమణి సోయం విజయ ఇటీవల తెలంగాణ ప్రభుత్వం ప్రకటించిన పబ్లిక్ సర్వీస్ కమిషన్ ఫలితాల్లో నాలుగు ఉద్యోగాలు సాధించినందుకు గాను ఈ సందర్భంగా సోయం విజయను నారీ మణులు కమాండెంట్ పి. రాములు ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానించారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా సోయం విజయ తన ఉద్యోగ నియామక పత్రం అందుకున్న సందర్భంగా ఈ సందర్భంగా ఆమెకు మెమోంటోను అందించి ఘన సత్కారం చేశారు. అదే విధంగా బెటాలియన్ గుట్టపై వేంచేసి ఉన్న శ్రీ బ్రమరాంభికా సమేత మల్లిఖార్జునస్వామివారి ఆలయంలో మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కమాండెంట్ బి. వెంకట రాములు దంపతులు ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం మహా అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా, బేతుపల్లి, గంంగారం గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని అన్న ప్రసాదాలను స్వీకరించారు.




## తుమ్మలకు స్వాగతం పలికిన నాగిరెడ్డి



*తల్లాడ, మార్చి 08, ప్రభాతవార్త*

నీలాద్రి ఆలయానికి విచ్చేసిన మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, శాసనసభ్యురాలు డాక్టర్ మట్టా రాగమయి దయానంద్‌లకు నీలాద్రి ఆలయ కమిటి డైరెక్టర్, తల్లాడ పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు దగ్గుల నాగిరెడ్డి స్వాగతం పలికారు. మహాశివరాత్రిని పురస్కరించుకుని ఆలయానికి విచ్చేసిన తుమ్మలకు స్వాగతం పలికారు.

# ఘనంగా శ్రీవైద్యనాథస్వామి కళ్యాణోత్సవం

*నేలకొండపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:*

మహశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకుని నేలకొండపల్లి గ్రామం నందు గల శ్రీవైద్యనాథస్వామి దేవాలయం నందు మహశివరాత్రి పర్వదినోత్సవ వేడుకలు శుక్రవారం అత్యంత ఘనంగా కన్నుల పండుగగా జరిగాయి. ఈ సందర్భంగా ఆదేవాలయం నందు శ్రీకాంతానాయకేశ్వరీ సమేత శ్రీవైద్యనాథస్వామి కళ్యాణోత్సవం అంగరంగ వైభవంగా జరిగింది.





ఉదయం నుంచి భక్తులు దేవాలయంను సందర్శించి అత్యంత భక్తి, శ్రద్దలతో పూజలు చేసారు. చుట్టు ప్రక్కల గ్రామాల నుంచి ప్రజలు అధిక సంఖ్యలో తరలి వచ్చి పరమేశ్వరుడుని దర్శించుకున్నారు. శ్రీవైద్యనాథస్వామి దేవాలయం ప్రక్కన గల కత్తువవాగులో భక్తులు మైల స్నానాలు పూర్తి చేసుకున్నారు. అలాగే, శ్రీవైద్యనాథస్వామి దేవాలయంను భక్తులు సందర్శించి తమ మొక్కులు తీర్చుకున్నారు. ఓం నమశివాయ, హరహర మహదేవ, శివోహం అంటూ భక్తులు చేసిన శివనామ స్మరణతో దేవాలయ పరిసరాలు మారు మ్రోగాయి. శ్రీస్వామి వారి కళ్యాణోత్సవంను ఆదేవాలయం ధర్మకర్త ఉన్నం వెంకయ్య ఆధ్వర్యంలో అర్చకులు పురాణం దివాకర్, పురోహితులు జక్కేపల్లి

పాపయ్యశాస్త్రీ జరిపించారు. ఈ సందర్భంగా వివిద వాసవి క్లబ్‌ల ఆధ్వర్యంలో భక్తులకు ఏర్పాటు చేసిన పరమాన్నం, పులిహర, పానకంను ఉమ్మడి ఖమ్మం జిల్లా ఆఫీసర్ రేగూరి వాసవి పంపిణీ చేసారు. అలాగే, మండల యువజన కాంగ్రేస్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన పులిహోర, మజ్జిగ, మంచి నీరును యువజన కాంగ్రేస్ జిల్లా ప్రధాన కార్యదర్శి జెర్రిపోతుల అంజనీ భక్తులకు పంపిణీ చేసారు. అంతేకాక, రియల్ ఎస్టేట్ వారి ఆధ్వర్యంలో భక్తులకు చక్కెర పొంగలి, పులిహరను ఆసంఘం అధ్యక్షుడు గుండా బ్రహ్మం పంపిణీ చేసారు. అంతేకాక, పలువురు ప్రముఖులు స్వచ్ఛంద ంగా భక్తులకు మంచినీరు, పులిహోర పంపిణీ చేసారు. ఈ కార్యక్రమంలో వాసవి క్లబ్ అంతర్జాతీయ జాయింట్ సెక్రటరీ, స్దానిక వర్తక సంఘం అధ్యక్షుడు రేగూరి హనుమంతరావు, రీజియన్ చైర్మన్ దోసపాటి చంద్రశేఖర్, నేలకొండపలి ్ల ఎంపిటిసి మెంబర్ దోసపాటి



కల్పన, జోన్ చైర్మన్ ్స షరాబు పవన్, కొత్తా కరుణ, తెల్లాకుల జయశ్రీ, కొత్త భవాని, అత్తులూరి నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. అలాగే, నేలకొండపల్లి లోని శ్రీభీమేశ్వరస్వామి దేవాలయం, శ్రీఉత్తరేశ్వరస్వామి దేవాలయం నందు కూడా మహశివరాత్రి వేడుకలు ఘనంగా జరిగాయి. గ్రామంలోని వివిద శైవ, వైష్ణవ దేవాలయాలు భక్తులతో కిక్కిరిసి పోయాయి. దేవాలయాల ప్రాంగణాలు శివ నామస్మరణతో మారుమ్రోగిపోయాయి.

## షాదిఖాన సమస్యలపై ఎమ్మెల్యేకు వినతి



*కారేపల్లి, మార్చి 8, ప్రభాతవార్త :*

మండల కేంద్రమైన కారేపల్లి గ్రామంలోని జామ మసీద్ వద్ద గల షాదిఖాన సమస్యలను పరిష్కరించాలని కోరుతూ మసీదు కమిటీ అధ్యక్షుడు మునీర్ పటేల్ ఆధ్వర్యంలో ముస్లీంలు వైరా శాసనసభ్యులు మాలోత్ రాందాస్ నాయక్‌కు శుక్రవారం వినతిపత్రం అందజేశారు. ఈ సందర్బంగా మండలంలో పర్యటించిన ఎమ్మెల్యేను ముస్లీం పెద్దలు మసీదుకు సాదరంగా ఆహ్వానించారు. ముందుగా ఎమ్మెల్యేకు తేనేటి విందు అందజేసి సత్కరించారు. షాదిఖానాకు ప్రహరీ నిర్మాణం, విద్యుత్ సౌకర్యం ఏర్పాటు, షాదిఖానా ఎదుట షెడ్డు నిర్మాణం, మూత్రశాలల ఏర్పాటు చేయాలని కోరుతూ వినతిపత్రాన్ని అందజేశారు. దీనిపై స్పందించిన ఎమ్మెల్యే గతంలో కేటాయించిన నిధులు ఏమైనా ఉంటే వాటితో పని చేయిస్తానని లేని పక్షంలో ప్రతిపాధనను పంపించి అంసరమైన నిధులతో పనులు చేయిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు నజీర్, షేక్ షఫీ, షేక్ సర్దార్, మతీన్, ఎండి యాకూబ్ అలీ, ఖైరుద్దీన్, పాషా, శంషుద్దీన్, పేరు, షబ్బీర్, ఖదీర్ తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్నిరంగల్లో రాణించాలి

*దమ్మపేట, ఏజెన్సీ,మార్చి 8,*

మహిళలు అన్ని రంగలలో రాణించని అప్పుడే దేశం అబివృద్ది చెందుతుందని టిఎస్.యుటిఎఫ్ నాయకులన్నారు. శుక్రవారం మండంలోని గండుగులసల్లి రైతు వేదికలో జాతీయ మహిళ దినోత్సవాన్ని టిఎస్.యుటిఎఫ్ అద్వర్యంలో ఘనంగా నిర్వహంచారు. ఈ కార్యక్రమనికి హజరైన ఉపాద్యయులను, అంగన్వాడి, ఆశ, మద్యాహ్నబోజనకర్మికును ఘనంగా సత్కరిచారు. అనంతరం వారు మాట్లాడుతూ గతంలో మహిళ ను సాంప్రదాయ ముసుగులో వంటింటికే పరిమితం చేశారని, నేటి సమాజంలో మహళ అన్ని రంగలలో రాణిస్తూందన్నారు. మహిళపైజరుగుతున్న హింసను అరికట్టలన్నారు. నేడు ఆడ, మగ పిల్లలను సమన దృష్టతో పెంచి సమాన విద్యను అందించాలన్నారు. ఈకార్యక్రమంలో జడ్‌పిటిసి పైడి వెంకటేశ్వరరావు, వైస్ ఎంపిపి దారా మల్లిఖార్జునరావు తదితరులు పాల్గోన్నారు.

## కామేపల్లిలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు



*కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:*

కామేపల్లిలో అవధూతేంద్ర భక్తమండలి కన్వీనర్ గొట్టుపర్తి శివాజీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలను శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా 40మంది మహిళలను శాలువాలతో సత్కరించారు. అనంతరం శివాజీ మాట్లాడుతూ మహిళా దినోత్సవ విశిష్టతను వివరించారు. మహిళా మణుల గొప్పతనాన్ని చాటి చెప్పారు. మహిళలను ప్రతి ఒక్కరు గౌరవించాలని కోరారు. ఈ కార్యక్రమంలో భక్తమండలి సభ్యులు అంగోత్ రమేష్, గొట్టుపర్తి హనుమంత్ సాయి, కృష్ణ, రామకృష్టాపురం సర్పంచ్ జర్పల రామారావు, బైరోజు శ్రీనివాస్‌చారి, పెరుగు మల్లయ్య, తంగిళ్ళపల్లి తిరుపతిరావు, గంట సాంబా, పూజల శివకృష్ణ తదితరులు పాల్గొన్నారు.






## పిఎం నరేంద్రమోడి చిత్రపటంకు పాలాభిషేకం



*నేలకొండపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:*

అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని శుక్రవారం నేలకొండపల్లి నందు మండల బిజేపి మహిళా మోర్చా ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవం వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్రమోడి చిత్రపటంకు నేలకొండపల్లి మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు కందరబోయిన వెంకటరమణ పాలాభిషేకం చేసారు. అనంతరం జరిగిన సమావేశంలో కందరబోయిన వెంకటరమణ మాట్లాడుతూ మహిళల అభివృద్ధి, సంక్షేమం కోసం విశేషంగా కృషి చేస్తున్న ప్రధానమంత్రి నరేంద్రమోడి సేవలను ఆమె ఘనంగా కొనియాడారు. ఈ కార్యక్రమంలో మండల బిజేపి మహిళా మోర్చా నాయకులు దుర్గ, భూలక్ష్మీ, పల్లపు ఉమ, కందరబోయిన రమాదేవి, బోడ సుజాత, ఉమ, అలివేలు, నేలకొండపల్లి మండల బిజేపి ప్రధాన కార్యదర్శి పాగర్తి సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు నేలకొండపల్లిలో విద్యుత్ సరఫరా బంద్


*నేలకొండపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:*

ఈ నెల 9వ తేదీ ఉదయం 8గంటల నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు కొత్తకొత్తూరు విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలోని నేలకొండపల్లి, కొత్తకొత్తూరు, పాతకొత్తూరు, తిరుమలాపురం, పైనంపల్లి, బోదులబండ, అనంతనగర్, కొరట్లగూడెం గ్రామాలలో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు నేలకొండపల్లి విద్యుత్ ఏఈ కే.రామారావు శుక్రవారం నేలకొండపల్లిలో స్దానిక విలేకరులకు తెలిపారు. విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో విద్యుత్ మరమ్మత్తులు, చెట్ల కొమ్మల తొలగింపు కారణంగా కరెంట్ సరఫరా నిపివేయనున్నట్లు ఆయన చెప్పారు. కావున, విద్యుత్ వినియోగదారులు విద్యుద్‌శాఖ అధికారులకు, సిబ్బందికి సహకరించాలని ఆయన కోరారు.

## అదుపు తప్పి మోటార్ సైకిల్ ఫల్టీ ఒకరికి తీవ్ర గాయాలు

*కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:*

మోటార్ సైకిల్ అదుపుతప్పి ఫల్టీ కొట్టడంతో ఒకరు తీవ్రంగా గాయపడిన సంఘటన కామేపల్లి మండలంలో శుక్రవారం చోటు చేసుకుంది. అం



దుకు సంబంధించిన వివరాలు స్ధానికుల కథనం మేరకు ఇలా ఉన్నాయి. మహేబూబ్‌నగర్ జిల్లా వేముల గ్రామం గొర్రెల కాపరి శేఖర్ అడవి మద్దులపల్లి గ్రామ శివారులో ద్విచక్ర వాహనం అదుపు తప్పి కిందపడ్డాడు. దీంతో శేఖర్‌కు తీవ్ర గాయాలు అయ్యాయి. కామేపల్లి 108 సిబ్బంది ఈఎంటీ బి.లింగమూర్తి, పైలెట్ చిరంజీవిలు ప్రథమ చికిత్స నిర్వహించి మెరుగైన వైద్యం కోసం అతనిని ఖమ్మం ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

*కామేపల్లి, మార్చి 8 ప్రభాతవార్త:*

కామేపల్లి మండలం ముచ్చర్ల సబ్ స్టేషన్ పరిధిలోని ముచ్చెర్ల టౌన్ ఫీడర్, సాతానిగూడెం ఫీడర్, బాసిత్ నగర్ బంజర ఫీడర్, మద్దులపల్లి ఫీడర్‌లకు, ముచ్చెర్ల సబ్ స్టేషన్ పరిధిలోని గ్రామాలకు, వ్యవసాయ మోటార్లకు, ఇండ్లకు శనివారం కరెంట్ నిలుపుదల చేస్తున్నట్లు కొత్తలింగాల ట్రాన్స్‌కో ఏఈ ఎన్.శ్రీనివాసులుశుక్రవారం తెలిపారు. ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు 33కెవీ ఎస్‌ఎస్ ముచ్చర్ల లైన్ లో రిపేరు పనులు ఉన్నందున ఉదయం 7గంటల నుండి 11గంటల వరకు కరెంటు సరఫరా ఉండదని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు, ప్రజలు ఈ విషయాన్ని గమనించి విద్యుత్ శాఖకు సహకరించాలని ఆయన కోరారు.

# సీఎం పర్యటనకు అన్ని ఏర్పాట్లు చేయాలి

**- ఎక్కడా ఎలాంటి లోపాలకు తావు లేకుండా చూడాలి**

**- ఈ నెల 11న జిల్లాలో సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన ఖరారు**

**- టెలీ కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ ప్రియాంక అల**



**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 8– ప్రభాతవార్త:**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్‌రెడ్డి ఈ నెల 11వ తేదీన జిల్లాలో పర్యటించనున్నారని, ఈ మేరకు ఆయన పర్యటన ఖరారైందని, అందుకు తగిన ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక ఆల అన్నారు. శుక్రవారం కలెక్టరేట్ నుంచి ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్, జిల్లా ఎస్పీ రోహిత్‌రాజు, ఇతర జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించారు. సోమవారం ఉదయం సీఎం రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, రెవెన్యూ, సమాచారశాఖా మంత్రి పొంగులేటి శ్రీనివాసరావు, వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు, ఇతర క్యాబినేట్ మంత్రులు కలిసి భద్రాచలంలో పర్యటించనున్నారని అన్నారు. ఉదయం ముందుగా సీతారామచంద్రస్వామిని దర్శించుకొని మిథిలా స్టేడియంలో ఏర్పాటు చేసిన జిల్లా అధికారుల సమీక్షా సమావేశంలో పాల్గొంటారని, తదుపరి అక్కడే ఏర్పాటు చేసిన సభలో మూడు వేల మంది ప్రజల సమక్షంలో ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రారంభిస్తారని అన్నారు. తర్వాత భోజన అనంతరం మణుగూరులో ఏర్పాటు చేసిన భారీ బహిరంగ సభలోపాల్గొంటారని చెప్పారు. ఈ సందర్భంగా ఎస్పీతో మాట్లాడుతూ... హెలిప్యాడ్ ఏర్పాట్లు, భద్రత ఏర్పాట్లు, క్షుణ్ణంగా తనిఖీ చేయాలన్నారు. హెలిప్యాడ్ వద్ద అంబులెన్స్, డాక్టర్లు, ఫైర్ ఇంజన్ తదితర అత్యవసర ఏర్పాట్లు చేయాలన్నారు. అదే విధంగా ఐటీడీఏ పీవో ప్రతీక్‌జైన్‌తో మాట్లాడుతూ... కల్యాణం మంటపం వద్ద ఎలక్ట్రికల్, జనరేటర్, ఏసీల ఏర్పాటు , వాహనాల పార్కింగ్ కోసం వసతి ఏర్పాట్లు పర్యవేక్షించాలన్నారు. సీఎం దైవదర్శనం, సమీక్షా సమావేశం, ఇందిరమ్మ ఇళ్ల పథకం ప్రారంభోత్సవానికి వచ్చే ప్రజలకు సిట్టింగ్ అలాట్‌మెంట్, మంచినీటి వసతి, పారిశుధ్య శాఖాహార భోజన ఏర్పాట్లు చేయాలని ఆర్డీవోను ఆదేశించారు. సీతమ్మసాగర్ ప్రాజెక్టుపై జరిగిన, జరగాల్సిన పనులు పూర్తి నివేదిక సిద్ధం చేసుకోవాలని ఇరిగేషన్ ఈఈ శ్రీనివాసరెడ్డిని ఆదేశించారు. బారికేడింగ్ ఏర్పాట్లు, హెలిప్యాడ్ ఏరాపట్లు కుర్చీలు ఏర్పాట్లు, మణుగూరులో జరిగే బహిరంగ సభ ఏర్పాట్లను క్షుణ్ణంగా పరిశీలించి తగు చర్యలు తీసుకోవాల్సిందిగా ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేశ్వర్లును ఆదేశించారు. భద్రాచలం దేవస్థానం అబివృద్ధి పనులపై పెవర్ పాయింట్ ప్రెజెంటేషన్ సిద్ధం చేయాలని దేవస్థానం ఎగ్జిక్యూటీవ్ ఆఫీసర్ రమాదేవిని ఆదేశించారు. భద్రాద్రి కొత్తగూడెం డీఆర్వో రవీంద్రనాథ్‌ను అన్ని ఏర్పాట్లపై పర్యవేక్షించాల్సిందిగా కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలీకాన్ఫరెన్స్‌లో ఎస్పీ, పీవోలతో పాటు డీఆర్‌డీవో విద్యాచందన్, డీఆర్వో రవీంద్రనాథ్, జిల్లా పరిపాలనాధికారి గన్యా, డీఎంహెచ్‌వో శిరీష, డీఎస్‌వో రుక్మిణి, భద్రాచలం ఆర్డీవో దామోదర్‌రావు, కొత్తగూడెం ఆర్డీవో మధు, ఆర్అండ్‌బీ ఈఈ వెంకటేశ్వర్లు, పంచాయతీరాజ్ ఈఈ శ్రీనివాసరావు, ఎక్సైజ్ సూపరింటెండెంట్ జానయ్య, ఇరిగేషన్ ఈఈ అర్జున్, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# స్వయం సేవక సంఘాల మహిళా సదస్సుకు పెద్ద ఎత్తున తరలాలి

**-జిల్లా కలెక్టర్ ప్రియాంక ఆల**

**కొత్తగూడెం కలెక్టరేట్, మార్చి 8 – ప్రభాతవార్త:**

రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నెల 12వతేదీన తెలంగాణ రాష్ట్ర మహిళల కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టనున్న రాష్ట్రస్థాయి స్వయం సేవక సంఘాల మహిళా సదస్సుకు జిల్లా నుంచి పెద్ద ఎత్తున మహిళలను సమీకరించి సికింద్రాబాద్‌పరేడ్ గ్రౌండ్‌కు పంపాలని కలెక్టర్ ప్రియాంక ఆల తెలిపారు. శుక్రవారం సాయంత్రం జిల్లా అధికారులతో టెలీకాన్ఫరెన్స్ నిర్వహించారు. ప్రతీ మండలం నుంచి, నాలుగు మున్సిపాలిటీల నుంచి 50 మంది మహిళలకు అవగాహన కల్పించి రాష్ట్ర ప్రభుత్వం చేపడుతున్న బృహత్తర కార్యక్రమాన్ని విజయవంతం చేసేందుకు అన్ని విధాల కృషి చేయాలని ఆదేశించారు. మహిళా సంక్షేమ కార్యక్రమానికి పాల్గొనే మహిళలకు ఐడీ కార్డులు, ఉదయం బ్రేక్ పాస్ట్, ప్రత్యేకంగా రెండు లీటర్ల మంచినీటి బాటిళ్లు, మద్యాహ్నం భోజనం ఏర్పాట్లు, రాత్రి భోజనం ఏర్పాట్లు, ప్రతీ బస్సులో ఒక లైజనింగ్ ఆఫీసర్, ఒక పోలీస్ కానిస్టేబుల్ ఉండాలని అన్నారు. హైదరాబాద్ వెళ్లే బస్సులకు బ్యానర్లు రాయించాలని, ఉదయం 6 గంటలకు భద్రాచలం, కొత్తగూడెం నుంచి బస్సులు బయల్దేరే విధంగా ఏర్పాటు చేయాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని డీఆర్‌డీవో విద్యాచందన, జెడ్పీ సీఈవో ప్రసన్నరాణి ప్రణాళికా బద్ధంగా పనిచేసి విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిపాలన అధికారి గన్యా, మున్సిపల్ కమీషనర్ శేషు, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.



# క్లరికల్ ఉద్యోగం బాధ్యతాయుతమైది

**-మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్**

**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 8 ః**

ఎంతో బాధ్యతాయుతమైనది క్లరికల్ ఉద్యోగమని మణుగూరు ఏరియా డీజీఎం(పర్సనల్) ఎస్.రమేష్ అన్నారు. ఆయన శుక్రవారం మణుగూరు ఏరియా పైలెట్ కాలనీ ఎంవీటీసీ కార్యాలయంలో ఇండక్షన్ ట్రైనింగ్ ముగింపు కార్యక్రమంలో మాట్లాడారు. సింగరేణిలో అంతర్గత ఉద్యోగులు నూతంగా జూనియర్ అసిస్టెంట్లుగా నియామకమైనందుకు అందరికి ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు. ఎంతో నిబద్ధతతో పని చేసి సంస్థ అభివృద్ధి, ఉద్యోగుల సంక్షేమానికి తోడ్పాటు అందించాలని అన్నారు. మంచి క్రమశిక్షణ అలవర్చుకుని తమకు కేటాయించిన పనుల్లో సకాలంలో పూర్తి చేసేందుకు కృషి చేయాలన్నారు. ఇందుకోసం ప్రతి ఒక్కరు కంప్యూటర్‌పై పూర్తి అవగాహన కలిగి ఉండాలన్నారు. తొలుత ట్రైనింగ్ పూర్తి చేసుకున్న అభ్యర్థులకు సర్టిఫికేట్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో అధికారులు ఎస్.వెంకటేశ్వరరావు, జి.నాగేశ్వరరావు, జి.లక్ష్మన్, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి జాతీయ స్థాయిలో అత్యల్ప నీటి వినియోగం అవార్డు

**- అభినందనలు తెలిపిన సంస్థ చైర్మన్ అండ్ ఎండీ బలరాం, డైరెక్టర్ సత్యనారాయణరావు**



**కొత్తగూడెం, మార్చి 8 – ప్రభాతవార్త:**

మంచిర్యాల జిల్లా జైపూర్ వద్ద ఉన్న సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం జాతీయ స్థాయిలో నీటి వినియోగ సామర్థ్యంలో అత్యుత్తమ యూనిట్‌గా అరుదైన అవార్డును అందుకుంది. ప్రతిష్టాత్మక కౌన్సిల్ ఆఫ్ ఎన్విరో ఎక్సలెన్స్ ఆధ్వర్యంలో గురువారం రాత్రి న్యూఢిల్లీలో జరిగిన ద్వితీయ జాతీయస్థాయి అత్యుత్తమ థర్మల్ ప్లాంట్ల బహుమతి ప్రధానోత్సవ వేడుకల్లో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రానికి బెస్టు నేషనల్ వాటర్ ఎఫిషియంట్ యూనిట్ అవార్డును అతిథులు అందజేశారు. జాతీయస్థాయిలో 500 మెగావాట్లపై బడిన సామర్థ్యం గల సుమారు 150 ప్రభుత్వ, ప్రైవేట్ రంగ విద్యుత్ కేంద్రాల్లో సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం ఈ అవార్డును సాధించడం పట్ల సీఎండీ బలరాం, డైరెక్టర్ సత్యనారాయణరావులు హర్షం వ్యక్తం చేశారు. సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఒక గంటలో ఒక మెగా వాట్ విద్యుత్ ఉత్పాదనకు గరిష్టంగా మూడు ఘనపు మీటర్ల నీటిని వినియోగించడాన్ని ఒక ప్రామాణికంగా సెంట్రల్ ఎలక్ట్రిసిటీ అథారిటీ వారు సూచిస్తుంటారు. సాధారణంగా థర్మల్ విద్యుత్ కేంద్రాలలో ఈ ప్రమాణాన్ని దాటే నీటి వినియోగం ఉంటూ ఉంటుంది. అయితే సింగరేణి థర్మల్ విద్యుత్ కేంద్రం తాను తీసుకున్న ప్రత్యేక చర్యలు, వినియోగిస్తున్న నిర్దేశించిన ప్రమాణాల కన్నా తక్కువగా అనగా 2.8 ఘనపు మీటర్ల నీటిని మాత్రమే వినియోగిస్తోంది. దీంతో ఈ అవార్డునరు జాతీయ స్థాయిలో దక్కించుకుంది. గతంలో కూడా ఈ తరహా అవార్డులను ఇదే ప్లాంటు పలుమార్లు అందుకుంది. ఇదిలా ఉంటే ఎస్‌టీపీపీ నూరుశాతం పర్యావరణ హిత ప్లాంట్‌గా రూపుదిద్దడం కోసం సుమారు రూ.696 కోట్ల వ్యయంతో ఫ్లూ గ్యాస్ డిసల్ఫరైజేషన్ అనే వ్యవస్థను కూడా సింగరేణి సంస్థ ఏర్పాటు చేస్తోంది. త్వరలో నిర్మాణం పూర్తి కావస్తోంది. ఇటువంటి భారీ నిర్మాణాన్ని చేపట్టిన తొలి ప్రభుత్వ సంస్థగా సింగరేణి సంస్థ రాష్ట్రస్థాయిలో గుర్తింపు పొందనుంది.

# 11 నుండి 14 వరకు శ్రీవారి బ్రహోత్సవాలు

**-మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్**



**మణుగూరు, ప్రభాతవార్త, మార్చి 8 ః**

సింగరేణి సంస్థ మణుగూరు ఏరియా పీవీ కాలనీలో కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరస్వామి వారి బ్రహోత్సవాలు అంగరంగ వైభవంగా నిర్వహించాలని మణుగూరు ఏరియా జీఎం దుర్గం రామచందర్ అన్నారు. ఆయన శుక్రవారం ఏరియా అధికారులు, కార్మిక సంఘాల నాయకులతో జీఎం కార్యాలయంలోని కాన్ఫిరెన్స్ హాల్ నందు ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ నెల 11 తేదీ నుండి 14 వరకు శ్రీవారి 9వ వార్షికోత్సవ బ్రహోత్సవాలు కన్నుల పండువగా జరపాలని ఇందుకు అవసరమైన ఏర్పాట్లు చేయాలని అన్నారు. ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా ఏరియా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు సమన్వయంతో స్వామి వారి బ్రహోత్సవాలు ఘనంగా నిర్వహించాలని తరలి వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా ఏర్పాట్లు చేయాలన్నారు. శ్రీవారి బ్రహోత్సవాలపై ఏరియాతోపాటు పరిసర ప్రాంతాల్లో విస్తృతంగా ప్రచారం నిర్వహించాలని అన్నారు. పెద్ద సంఖ్యలో భక్తులు తరలివచ్చి స్వామి వారికి బ్రహోత్సవాలు విజయవంతం చేయాలని ఆయన కోరారు. ఈ సమావేశంలో ఏరియా అధికారులు, కార్మిక సంఘాల నాయకులు వి.కృష్ణయ్య, లక్ష్మీపతిగౌడ్, ఎస్.రమేష్, డి.వెంకటేశ్వర్లు, శ్రీనివాసచారి, వీరభద్రరావు, బి.వెంకటేవ్వర్లు, నాగేశ్వరరావు, రవీందర్, శ్రీనివాసమూర్తి, మధుబాబు, రామేశ్వర్, శ్రీనివాస్, మధు, మదార్‌సాహెబ్, డాక్టర్ శేషగిరిరావు, సీతారాంరెడ్డి, కృష్ణమూర్తి, వై.రాంగోపాల్, వి.కృష్ణంరాజు, కె.శ్రీలత, నాసర్‌పాషా, పుల్లారావు తదితరులు పాల్గొన్నారు.

# హరహర మహాదేవ శంభోశంకరా...!!

**ఈశ్వరా... పరమేశ్వరా**

**శివాలయాల్లో పోటేత్తిన భక్తజనం**

**శివలింగాలకు పాలాభిషేకాలు**

**గ్రామాల్లో మొక్కులు చెల్లించిన భక్తులు**



**రఘునాధపాలెం, మార్చి8, ప్రభాతవార్త**

మహాశివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని శుక్రవారం కొలువై తీరిన శివపార్వతులను సందర్శించి గ్రామాల్లో పెద్ద ఎత్తున తరలివచ్చిన భక్తులు ఆయా దేవాలయాల్లో మొక్కులు చెల్లించుకున్నారు. హరహరమహాదేవ్ శంబోశంకర పిలుపుతో ప్రజలందరిని చల్లగా చూడాలని ఈశ్వరా పరమేశ్వరా అంటూ ప్రత్యేక పూజలు నిర్వహించారు. శివాలయాల్లో శివలింగాలకు పాలాభిషేకాలు చేసిన అనంతరం కుంకుమపూజలతో వివిధ ప్రాంతాల్లో జరిగిన జాతరలో పుణ్యస్నానాలు ఆచరించి భక్తులు స్వామివారిని దర్శించుకున్నారు. వేదపండితుల ఆశ్వీరాచనం అందుకుని ఆలయాల్లో పూజారులు కుటుంబసమేతంగా దర్శించుకున్నవారందరిని దీవంచి ప్రత్యేకంగా పూజలు జరిపించారు. జాతర సందర్భంగా శివాలయ ప్రాంగణంలో పరిసర ప్రాంతాల్లో మండుటెండల్లో సైతం భక్తులు తరలివచ్చిన వారికి ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా త్రాగునీరు మజ్జిగ సదుపాయాలు సైతం కల్పించారు. మండల వ్యాప్తంగా ఉన్నటువంటి దేవాలయాల్లో చల్లగా చూడవయ్యా శంకరయ్య మళ్లీరావయ్య శంకరయ్య శైవ క్షేత్రాలు శివనామస్మారణతో మారుమ్రోగాయి. వేకువజాము నుంచి భక్తులు సమీప ఆలయాల్లో చేరుకొని ఓంనమ:శివాయ శుభశంకర నామ స్మరణలతో ఆలయాల చుట్టూ ప్రదిక్షణ చేశారు. ఆ ముక్కంటి కరుణా కటాక్షం పొందేందుకు భక్తి శ్రద్దలతో పూజలు చేశారు. పాండురంగాపురం సమీపంలోని రామలింగేశ్వర స్వామి ఆలయంలో పాత కాలం నుండి భక్తులు అధిక సంఖ్యలో చేరుకున్న వారికి మీ దివేనలు మాకు అందించు తండ్రి మమ్నల్ని చల్లంగా చూడవయ్యా అంటూ బోళశంకర్‌ని వేడుకున్నారు. తాను కోరుకున్న వేడుకల్లో పాల్గొన్న భక్తులు తాము కోరిన కొర్కెలు తీర్చాలని వారిని పూజించారు. వి.వెంకటాయ పాలెంలో వేంచిసిఉన్న అన్నపూర్ణసమేత విశ్వేశ్వర స్వామి దేవాలయంలో కైకొండాయిగూడెం దేవాలయంలో విశాలాక్షి సమేత కాశీ విశ్వేశ్వర దేవాలయం, దంసలాపురం దేవాలయంలోని శ్రీశంభులింగేశ్వరస్వామి దేవాలయంలో భక్తులు కిక్కిరిశారు. ఇది ఇలా ఉండగా వేకువజాము నుంచి సాయంత్రం వరకు శివున్ని కొలచిన భక్తులు అనేక మంది మహిళలు మంచినీళ్ల కూడా ముట్టకుండా జాగారాలు చేశారు. రాత్రి ఆయా ఆలయాల్లో జరిగిన శివపార్వతుల కళ్యాణానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై కనులారా కనులవిందుగా కమనీయంగా అత్యంత భక్తి శ్రద్దలతో కళ్యాణాన్ని తిలకించారు. జిల్లా పోలీస్ కమీషనర్ సునీల్‌దత్ ఆదేశాల మేరకు ముందస్తుగా శివాలయాల్లో జాతర పరిసర ప్రాంతాల్లో ముందస్తుగా పటిష్ట బందోబస్తు ఏర్పాటు చేశారు. ఎక్కడ ఎలాంటి సంఘటనలు జరగకుండా తొలిరోజు జాతర ఘట్టం ముగిసింది. ఈ జాతర శని ఆదివారాల్లో కూడా జరగనుంది. మొత్తం మీద వేసవికాలం తలపించిన శివరాత్రి పండుగ రోజున శివున్ని దర్శించుకోవడానికి మండుటెండల్లో సైతం మహిళలు, పిల్లపాపలతో దర్శించుకొని తిరుగుముఖం పట్టారు.




## త్రివేణిలో మహిళా దినోత్సవం వేడుకలు

**వేడుకలకు హాజరైన ఏఎస్పి మౌనిక**

**విద్యావిభాగం, మార్చి8, ప్రభాతవార్త:-**

మహిళా దినోత్సవ సందర్భంగా త్రివేణి పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ఖమ్మం నగరంలో ఏఎస్పీగా పోస్టింగ్ ట్రైన్ ఐపిఎస్‌గా ఉన్న పి.మౌనిక పాల్గొన్నారు. ఈ సందర భ్ంగా ఆమె మాట్లాడుతూ ముఖ్యంగా విద్యార్థినులు సినిమాలకు టీవిలకు సోషల్ మిడియాలో వచ్చే అనేక రకాల అంశాలకు ఆకర్షితులవుతున్నారని అలాంటి ఆకర్షణ వల్ల జీవితంలో చాలా నష్టపోవడం జరుగుతుందని అలాంటి వాటికి దూరంగా ఉండాలని సూచించారు. తన తండ్రికి ఇచ్చిన మాట కోసం ఐపిఎస్ సెలక్ట్ అవ్వడం కోసం శ్రమించిన విధానాన్ని తెలియజేస్తూ శ్రమ ఎప్పుడూ విజయాన్ని అందిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ విద్యార్థులు ఎల్లప్పుడూ సమాజంలో ఉండే అన్ని అంశాల పట్ల జాగరుకులై ఉండి మంచిని మాత్రమే తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్రచౌదరి, కృష్ణవేణి, త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు, సిఆర్ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ, వైస్ ప్రిన్సిపల్ స్వప్న, ముస్తఫా, ఆశోక్, క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్, సందీప్ ఉపాద్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



## మహిళా చైతన్యంతో అన్ని రంగాలు అభివృద్ధి

**-జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు తోట దేవిప్రసన్న**

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

మహిళలు వంటింటికే పరిమితం కాకుండా చైతన్యంతో ముందుకెళ్తే అన్ని రంగాలు అభివృద్ధి చెందుతాయని జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు తోట దేవీప్రసన్న అన్నారు. పినపాక బీ.బ్లాక్ మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు బర్ల నాగమణి ఆధ్వర్యంలో శుక్రవారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. అనంతరం మహిళా కాంగ్రెస్ పార్టీ తరుపున దేవీప్రసన్నకు శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ .. మహిళలంతా రాజకీయంగా ముందుకు రావాలని, గతంలో మహిళల్లో చదువుకు ఆదరణకు దూరంగా ఉండే వారని, కాలం మారిన కొద్ది పురుషులతో సమానంగా పోటీ పడి ప్రతి రంగంలో ముందుంటున్నారన్నారు. మహిళలకు కాంగ్రెస్ పార్టీ మంచి గుర్తింపు ఇచ్చిందన్నారు. గ్రామ స్థాయి నుండి దేశ స్థాయి వరకు మహిళలకు మరిన్ని పదవులు ఇచ్చి గౌరవాన్ని తెచ్చి పెట్టిన పార్టీ కాంగ్రెస్ పార్టీ అని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి భూక్య సుగుణ, మణుగూరు మండల అధ్యక్షురాలు కూరపాటి సౌజన్య, జిల్లా ప్రధాన కార్యదర్శి బోద దివ్య, బంధాల సరిత, సంధ్యా, పద్మ, అవని, మాజీ మండల అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్‌రెడ్డి, ప్రవీన్, టౌన్ అధ్యక్షుడు మంద నాగరాజు, భద్రాచలం మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రాజేశ్వరి కుమారి, జయ, హాసిమా, కళ్యాణి, ఎన్.నరేష్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలంలో మహాశివరాత్రి వేడుకలు

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త:**

మహా శివరాత్రి సందర్భంగా భద్రాచలంలో శ్రీ సీతారామచంద్ర స్వామి దేవస్థానానికి అనుబంధ ఆలయమైన అన్నపూర్ణ సమేత రామలింగేశ్వరస్వామి వారికి విశేష పూజలు నిర్వహించారు. ప్రాతఃకాలమున 4 గంటలకే స్వామివారికి అభిషేకం నిర్వహించారు. ఉదయం నుండే భక్తులతో ఆలయ పరిసరం అంతా కిటకిటలాడింది. శివరాత్రి అందున శివరాత్రి నుండి 3 రోజులు సెలవులు కావడంతో ఆలయ ప్రాంగణాలు భక్తులతో కిక్కిరిసిపోయాయి. భద్రాచలంలో వివిధ శైవాక్షేత్రాలు(అంబాసాత్రం, బస్ స్టాండ్ ఇన్ గేట్ సమీపంలో ఉన్న మల్లికార్జన స్వామి, అన్నదాన సత్రం ముందున్న సాదువుల మండపం, వెంకటేశ్వర కాలనీ, ఐటీడీఏ రోడ్డు నందుల గల) శివాలయాల్లో భక్తులు వివిధ రకాల పాలు, పండ్ల రసాలు, పంచామృతాలతో అభిషేకం చేయించుకున్నారు. భద్రాచలంలో శ్రీ ఉమాసమేత రామలింగేశ్వరస్వామి వారి ఆలయంలో ఉదయం 4:30 నిమిషాల నుండి 11 గంటల వరకు స్వామివారికి రుద్రాభిషేకం నిర్వహించారు. సాయంత్రం 6 గంటల నుండి స్వామివారు విశేష అలంకరణలో దర్శనమిచ్చారు. 7 గంటల నుండి స్వామివారికి అష్టోత్తర పూజ, నవవిధ హారతులు ఇచ్చి స్వామివారికి నైవేద్యం సమర్పించారు. భక్తజన సందోహం నడుమ స్వామివారికి రకరకాల పూలతో, పండ్లతో అభిషేకాలు నిర్వహించారు. వివిధ ప్రత్యేక రకాల అలంకరణలతో శివయ్య భక్తులకు దర్శనమిచ్చారు. శివరాత్రి సందర్భంగా భక్తజనమంతా భక్తిశ్రద్ధలతో ఉపవాసం, జాగరణలతో తరించారు. రాత్రి 10 గంటల నుండి మహ్యాసపూర్వక ఏకాదశ రుద్రాభిషేకం, 12 గంటలకు లింగోద్భవము కాగా తెల్లవారు జామున 3 గంటలకు శివపార్వతులకు శాంతి కళ్యాణం మహోత్సవాము అత్యంత వైభవంగా వేద శాస్త్ర పండితులు నిర్వహించారు. ఇందులో అనేక మంది భక్తులు పాల్గొని తరించారు.

## అంగరంగ వైభవంగా శ్రీవీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణ మహోత్సవం

**బూర్గంపహాడ్, ప్రభాతవార్త :**

బూర్గంపహాడ్ మండల కేంద్రంలో శ్రీశ్రీశ్రీ గోవిందామాంబ సమేత వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆలయంలో స్థానిక మండల విశ్వబ్రాహ్మణ సంఘం వారి ఆధ్వర్యంలో శుక్రవారం శ్రీశ్రీశ్రీ గోవిందమాంబ సమేత పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి వారి కళ్యాణం ప్రతి ఏటా మాదిరిగా ఈ సంవత్సరం కూడా అంగరంగ వైభవంగా, కన్నులపండువగా నిర్వహించారు. కళ్యాణం అనంతరం భక్తి శ్రద్ధలతో అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. వచ్చిన భక్తులు అన్నప్రసాదం స్వీకరించి శ్రీశ్రీ వీరబ్రహ్మేంద్రస్వామివారిని దర్శించుకున్నారు. సాయంత్రం పట్టణ పురవీధులలో మేళతాళాలతో మంగళ వాయిద్యాలతో స్వామి వారి ఊరేగింపు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ వారు మాట్లాడుతూ .. (భూత, భవిష్యత్తు, వర్తమాన) కాలజ్ఞానాన్ని రచించిన కలియుగ దైవం వీరబ్రహ్మేంద్రస్వామి వారి ఆశీస్సులు, కృపాకటాక్షాలు అందరిపై ఉండాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కోటేశ్వరాచారి, విశ్వబ్రాహ్మణ సంఘం వీరభద్రాచారి, కందుకూరి శ్రీనివాసాచారి, డా.లక్కోజు విష్ణువర్ధన్, యాలబాల వినోద్, గోకవరపు లక్ష్మీనారాయణ, కనసాని మాధవాచార్యులు, కొడపాక సత్యనారాయణ, మహిసాక్షి వీరబ్రహ్మచారి, గ్రామవిశ్వబ్రాహ్మణులు, భక్తులు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి

**-భద్రాచలం ఎమ్మెల్యే డా.తెల్లం వెంకట్రావు**

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త:**

మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని భద్రాచలం శాసనసభ్యుడు డా.తెల్లం వెంకట్రావు ఉద్ఘాటించారు. పట్టణంలోని గిరిజన సంక్షేమ సమావేశ మందిరం నందు అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ఏర్పాటు సమావేశంలో ఎమ్మెల్యే ముఖ్య అతిధిగా పాల్గొని మహిళలను శాలువాలతో సత్కరించారు. అనంతరం మహిళలందరికి అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఎమ్మెల్యే వెంట బీఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## అబ్దుల్‌కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో సన్మానం

**భద్రాచలంటౌన్, ప్రభాతవార్త :**

ప్రపంచ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని అబ్దుల్‌కలాం ఫౌండేషన్ ఆధ్వర్యంలో భద్రాచలంలోని రామాలయం కార్యనిర్వహణాధికారి ఎల్.రమాదేవి, పట్టణంలోని వైద్యురాలు డా.సరోజినిను శుక్రవారం ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా అధ్యక్షుడు మస్తాన్ మాట్లాడుతూ .. నేడు మారుతున్న సమాజంలో మహిళలు కూడా ప్రముఖ పాత్ర పోషిస్తున్నారని అన్నారు. అలాగే అన్ని రంగాల్లో కూడా మహిళలు ముందజ వేస్తున్నారని కొనియాడారు. అన్ని దేశంలో కంటే భారతదేశంలోని స్త్రీలను అత్యధికంగా గౌరవిస్తారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అబ్దుల్‌కలాం ఫౌండేషన్ అధ్యక్షుడు మస్తాన్, ఉస్మాన్, ఖలీల్, బాబాజీ, అమీర్, బూర్గంపహాడ్ టీఆర్ఎస్ మైనార్టీ అధ్యక్షుడు సాధిక్‌పాషా, సురేష్, వెంకట్, పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

**దుమ్ముగూడెం, ప్రభాతవార్త :**

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని దుమ్ముగూడెం మండలం ములకపాడు వద్ద పలువురు మహిళా అధికారులను ప్రజాప్రతినిధులను సన్మానించారు. శుక్రవారం జరిగిన ఒక కార్యక్రమంలో వాగే రాజేశ్వరి, మిడియం జయ అధ్యక్షతన జరిగిన మహిళా దినోత్సవ వేడుకల్లో దుమ్ముగూడెం ఎంపీపీ రేసులక్ష్మి, జడ్పీటీసీ తెల్లం సీతమ్మ, ఐసీడీఎస్ సీడీపీవో నవ్య, పలువురు సర్పంచ్‌లను ప్రజాప్రతినిధులను సన్మానించారు. ఈ సందర్భంగా పలువురు వక్తలు మాట్లాడుతూ .. సమాజంలో స్త్రీలు ధైర్యంగా ఉండాలని ఎన్నో ఉన్నత శిఖరాలు అధిరోహించాలని, అన్ని రంగాల్లో రాణించాలని, సమాజంలో ఉన్న అనేక సమస్యలను ధైర్యంగా ఎదుర్కోవాలని తెలిపారు. పురుషులతో పాటు మహిళలకు సమాన హక్కులు కల్పించే విధంగా పోరాడాలని పిలుపునిచ్చారు.